ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం 16.04.2025 | సంపుటి : 11 సంచిక : 267 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI TV
JANAMSAKSHI

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



## మంత్రివర్గవిస్తరణపై అధిష్టానానిదే
# తుదినిర్ణయం

### గీతదాటొద్దు : సీఎం రేవంత్

- సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- హైదరాబాద్ వీడి గ్రామాలకు తరలివెళ్లాల్సిందే
- సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండండి
- విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి
- పార్టీ ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ సూచన

హైదరాబాద్,ఏప్రిల్15(జనంసాక్షి): రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేస్తున్న వ్యాఖ్యలు దుమారం రేపుతున్న వేళ...ఎమ్మెల్యేలకు సిఎం రేవంత్ రెడ్డి సున్నితంగా హెచ్చరిక చేశారు. ఎవ్వరు కూడా పా÷-టీ లైన్ దాటి మాట్లాడవద్దని అన్నారు. మంత్రివర్గ విస్తరణ అన్నది అదిష్టానం నిర్ణయమని కూడా స్పష్టం చేశారు. శంషాబాద్ నోవాటెల్ హోటల్‌లో జరిగిన కాంగ్రెస్ శాసనభాపక్ష సమావేశంలో సిఎం రేవంత్ మాట్లాడారు. తనకు మంత్రి పదవి రాకుండా జానా రెడ్డి అడ్డుకుంటున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రచ్చ చేస్తే.. పదేళ్ల పార్టీని కాపాడుకున్న మమ్మల్ని కాదని.. వేరే పార్టీలు తిరిగొచ్చిన వారికి పదవులు ఇస్తారా అని ప్రేమ్‌సాగర్ రావు పరోక్షంగా ప్రభుత్వానికే వార్నింగ్ ఇచ్చారు. ఇలా ఒక్కొక్కరుగా కాంగ్రెస్ ఎమ్మెల్యే బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తుండటంపై సీఎం రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు హెచ్చరికలు చేశారు. మంత్రి పదవులను అధిష్ఠానం చూసుకుంటుందని తెలిపారు. పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యేలను హెచ్చరించారు. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ అని చెప్పారు. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానందే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. మంత్రివర్గ విస్తరణపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని అన్నారు. మీరు మాట్లాడేదంతా రికార్డవుతుందని హెచ్చరించారు.అలాగే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

మిగతా 2లో..

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి
## తృటిలో తప్పిన ప్రమాదం

- ఓవర్‌లోడ్‌తో నోవాటెల్ హోటల్ లిఫ్ట్‌లో టెక్నికల్ సమస్య
- అదే లిఫ్ట్‌లో సీఎం సహా తదితరులు
- పెనుప్రమాదం తప్పడంతో ఊపిరి పీల్చుకున్న సిబ్బంది

### ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు
# నిధులు విడుదల

**వారి బ్యాంకు ఖాతాలలో నేరుగా రూ. 20.19 కోట్లు మంజూరు జమ**

**లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ మరింత వేగవంతం చేయడం కోసం ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారి**

**లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన సీఎం రేవంత్, మంత్రి పొంగులేటి**




హైదరాబాద్ (జనంసాక్షి): బేస్‌మెంట్ పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు రూ. 20.19 కోట్ల రూపాయిలను నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమచేయడం జరిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మొదటి విడతలో పైలట్ ప్రాజెక్ట్ కింద మంజూరు చేసిన 70,122 ఇండ్లలో బేస్ మెంట్ పూర్తి చేసుకున్న 2019 మందికి లక్ష రూపాయిల చొప్పున రూ. 20.19 కోట్ల రూపాయిలను విడుదల చేశామని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి తెలిపారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా కూడా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆటంకం ఏర్పడకుండా నిధులు విడుదల చేస్తామన్నారు. ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని , గ్రౌండింగ్ అయిన ఇండ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతం చేస్తున్నామని ఇప్పటికి 13,500 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 12 మంది లబ్దిదారులకు మంగళవారం లాంఛనంగా లక్ష రూపాయిల చొప్పున చెక్కులను అందజేశారని తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయానికి తావులేకుండా నాలుగు విడతల్లో లబ్దిదారులకు నేరుగా వారి ఖాతాలోనే జమచేసామని తెలిపారు. నిర్మాణం పూర్తైన వెంటనే బేస్ మెంట్ పూర్తైన తర్వాత లక్ష రూపాయిలు, గోడలు

మిగతా 2లో..

## నేటినుంచి జపాన్ పర్యటనకు సీఎం రేవంత్

ఆయన వెంట మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర అధికారుల ప్రతినిధి బృందం

2లో

## సీఎం పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

పిటిషన్‌ను వేరే బెంచ్‌కు బదిలీ చేయాలని రిజిస్ట్రీని ఆదేశించిన ధర్మాసనం



## నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ చార్జిషీట్

సోనియా,రాహుల్ పేర్లు పొందిపరిచిన సంస్థ

మనీలాండరింగ్ కేసులో ఈడీ విచారణకు రాబర్ట్ వాద్రా హాజరు

2లో

## మే 15 నుంచి సరస్వతీ పుష్కరాలు

- మే 26 వరకు.. నిర్వహణ
- అందుబాటులోకి ప్రత్యేక యాప్
- మంత్రి సురేఖ



హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలోని భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో మే 15 నుంచి 26 వరకు సరస్వతీ నది పుష్కరాలు జరగనున్నాయి. పుష్కరాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్ బాబు తెలిపారు. ఇందుకు సంబంధించిన వెబ్‌సైట్,

మిగతా 2లో..



### కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలపై
## మండిపడ్డ కాంగ్రెస్

- కేసీఆర్ ఆదేశాలతోనే అమలుపరుస్తున్నాడు
- ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలో బీఆర్ఎస్ నేతలు
- ప్రభుత్వం చేసే మంచి పనులు జీర్ణించుకోలేని గులాబీనేతలు: మంత్రి పొంగులేటి
- ప్రభుత్వాన్ని కూలుస్తామంటే ఊరుకోం
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్

హైదరాబాద్,ఏప్రిల్15(జనంసాక్షి):కాంగ్రెస్ పార్టీకి, ఇందిరమ్మ ప్రభుత్వానికి ప్రజలు మద్దతిచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వాన్ని పడగొట్టాలని పలువురు కోరుతున్నారంటూ భారాస ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఏర్పడిన వారం నుంచే అధికార దాహంతో కూల్చే ప్రయత్నం

మిగతా 2లో..

### వడ్డీలేని రుణాలతో మహిళలకు
# స్వయం ఉపాధి

స్త్రీ సమ్మిట్ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి



హైదరాబాద్,ఏప్రిల్15(జనంసాక్షి)వడ్డీలేని రుణాలతో మహిళలకు స్వయం ఉపాధి అవకాశం లభించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం నడుస్తోందని, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు ఫ్రీ రుణాలు ఇస్తున్నామని చెప్పారు. స్వయం సహాయక గ్రూపులకు రూ.20 వేల కోట్లకు పైగా లోన్లు ఇస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ తాజ్ డక్కన్ హోటల్ లో నిర్వహించిన స్త్రీ సమ్మిట్ 2.0 కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు భట్టీ-. హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ- కౌన్సిల్ ఆ ధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాన్ని ప్రారంభించి డిప్యూటీ సీఎం.. మహిళా సాధికారత కోసమే స్త్రీ సమ్మిట్ నిర్వహిస్తున్నామని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఈ సందర్భంగా డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఒకవైపు స్త్రీలను దేవతలుగా చూస్తేనే మరోవైపు కంట్రోల్ చేయాలనే ప్రయత్నం తరతరాలుగా జరుగు తూనే ఉందని అన్నారు. హిందూ కోడ్ బిల్లుతోనే మహిళా సాధికారత ప్రారంభం అయ్యిందని, అంబేద్కర్ వల్లే మహిళలకు హక్కులు లభించాయని గుర్తు చేశారు. మహి ళలకు వారతసత్వ హక్కులు లభించాయని తెలిపారు. తెలంగాణలో మహిళలకు ఫ్రీ బస్ స్కీం

మిగతా 2లో..

### ట్రిలియన్ డాలర్ల ఎకానమీ దిశగా
# తెలంగాణ

- ప్రభుత్వ ప్రైవేటు- భాగస్వామ్యంతో ఆర్థిక వ్యవస్థ పురోగతి
- ఇతర నగరాలకన్నా హైదరాబాద్‌లో 56శాతం వృద్ధిరేటు
- సిటిజన్‌గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ప్రారంభోత్సవంలో శ్రీధర్ బాబు



హైదరాబాద్,ఏప్రిల్15(జనంసాక్షి) గ్లోబల్ బిజినెస్ హబ్‌గా హైదరాబాద్ మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇక్కడ కమర్షియల్ స్పేస్‌కు డిమాండ్ బాగా పెరిగిందని చెప్పారు. అమెరికాకు చెందిన సిటిజన్స్ ఫైనాన్షియల్ గ్రూప్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో సిటిజన్స్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సెంటర్‌ను మంత్రి ప్రారంభించిన సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడారు. దిల్లీ, చెన్నైలాంటి మెట్రో నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లో 56 శాతం వృద్ధి రేటు ఉంది. ఈ క్రమంలో తెలంగాణ దేశంలో

మిగతా 2లో..

### భూముల అమ్మకంలో
## బీఆర్ఎస్‌తో కాంగ్రెస్ పోటీ

- పార్టీ జాతీయ అధ్యక్షుడి రేసులో లేను
- తెలంగాణలోనూ ఎన్డీయే కూటమి ఏర్పాటు
- మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో భూములు, మద్యం విక్రయాలు, అప్పులతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. భూముల అమ్మకంలో భారాసతో కాంగ్రెస్ పోటీ-పడుతోందన్నారు. హెచ్‌సీయూ అంశంలో తనపై కేసు పెడితే ఎదుర్కొనేందుకు సిద్ధమని తెలిపారు. అర్ధరాత్రి ఫ్లడ్ లైట్లు పెట్టి చెట్లను నరికిన ప్రభుత్వాలను చూశామా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో మీడియాతో కిషన్‌రెడ్డి

మిగతా 2లో..

### ఫోన్ ట్యాపింగ్ కేసు..
## ప్రభాకర్‌రావు పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

- ముందస్తు బెయిల్ ఇస్తే వారం రోజుల్లో విచారణకు హాజరవుతారు
- ధర్మాసనానికి తెలిపిన న్యాయవాది
- విచారణ ఏప్రిల్ 25కి వాయిదా

వార్త 2లో

## టోల్‌గేట్ వద్ద పడిగాపులు ఉండవిక




2లో

- కలెక్షన్ విధానంలో సంచలన మార్పు
- 15 రోజుల్లో దేశవ్యాప్తంగా అమలు!
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటన

## ఈ సారి ముందే నైరుతి



### భారత వాతావరణ కేంద్రం శుభవార్త

విశాఖపట్నం(జనంసాక్షి):అన్నదాతకు భారత వాతావరణ శాఖ శుభవార్త చెప్పింది. ఈ ఏడాది ముందుగానే నైరుతి రూతుపవనాలు రానున్నాయని..

మిగతా 2లో..



### చైనా ఎగుమతుల నిలిపివేతతో
# ఆందోళనలో అగ్రరాజ్యం

**టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ పరికరాలకు ముడిసరుకు సరఫరాకు పెద్దదెబ్బ**

**ఈ అంశాన్ని నిశితంగా పరిశీలిస్తున్నాం**

**వీటిపై డ్రాగన్‌తో చర్చలు జరిపే అవకాశం ఉందన్న అమెరికా**

వాషింగ్టన్(జనంసాక్షి):అమెరికా- చైనాల మధ్య సుంకాల యుద్ధం కొనసాగుతోంది. ఈ క్రమంలో చైనా కూడా ట్రంప్ తీరుకు ఘాటుగా సమాధానం ఇస్తోంది. ఈక్రమంలో అమెరికాకు అవసరమైన పలు వస్తువులపై నిషేధం విధించి, ఎగుమతలను నిలిపివేసింది. చైనా ఉత్పత్తులపై టారిఫ్‌లను యూఎస్ 145 శాతానికి పెంచినట్లు ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. అందుకు ప్రతిగా చైనా కూడా అమెరికా ఉత్పత్తులపై సుంకాలను 125 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించింది. అంతటితో ఆగకుండా తమ దేశంలో లభ్యమయ్యే అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాలు, అయస్కాంతాలను యూఎస్‌కు ఎగుమతి చేయడాన్ని ఆపేస్తున్నట్లు బీజింగ్ పేర్కొంది. ఈ ప్రకటనపై అమెరికా స్పందించింది. ఖనిజాల ఎగుమతి విషయంలో చైనా తీసుకున్న నిర్ణయం ఆందోళనకరంగా ఉందని ట్రంప్ ముఖ్య ఆర్థిక సలహాదారుల్లో ఒకరైన కెవిన్ హసెట్ పేర్కొన్నారు. టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ పరికరాల తయారీ రంగంలో ఈ ఖనిజాల అవసరం ఎక్కువగా ఉందన్నారు. డ్రాగన్ నిర్ణయం వల్ల పశ్చిమదేశాల్లో ఆయుధాలు, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, ఏరోస్పేస్ తయారీ, సెమీకండక్టర్ల కంపెనీలకు సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. ఈ అంశాన్ని నిశితంగా పరిశీలిస్తున్నామని.. వీటిపై డ్రాగన్‌తో చర్చలు జరిపే అవకాశం ఉందని తెలిపారు. అయితే ట్రంప్ విధించిన టారిఫ్‌ల వల్ల 100 శాతం మాంద్యం వస్తుందని తామేమీ అనుకోవట్లేదని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న అరుదైన ఖనిజాల్లో దాదాపు 90శాతం చైనా నుంచే వెళుతున్నాయి. తాజాగా బీజింగ్ చేపట్టిన చర్యల ప్రభావం కేవలం

మిగతా 2లో..

## బోయింగ్ విమానాలు కొనకండి

స్వదేశీ విమానయాన సంస్థలకు చైనా ఆదేశాలు

వార్త 2లో

### ఫార్మా,చిప్స్‌పై ఆంక్షలకు
## సన్నాహాలు

ట్రంప్ యంత్రాంగం రంగం సిద్ధం..!



న్యూయార్క్(జనంసాక్షి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఔషధాలు, చిప్స్‌పై దృష్టిపెట్టారు. వీటిని దిగుమతి చేసుకోవడం వల్ల జాతీయ భద్రతపై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడుతుందనే అంశంపై దర్యాప్తును మొదలుపెట్టింది. ఔషధాలపై టారిఫ్‌లు విధించేందుకు ముందస్తుగా తీసుకొన్న చర్యగా దీనిని నిపుణులు చూస్తు న్నారు. ఈ రెండు రంగాలు

మిగతా 2లో..

### అమెరికా వీసా రద్దు నిర్ణయం..
## న్యాయస్థానాన్ని ఆశ్రయించిన విదేశీ విద్యార్థులు

వార్త 2లో

### ఇరాన్ అణ్వాయుధాలకు
# స్వస్తిపలకాల్సిందే

### మరోసారి ట్రంప్ హెచ్చరికలు



వాషింగ్టన్(జనంసాక్షి):అణు ఒప్పందంపై ఇరాన్‌తో అమెరికా ఒకవైపు చర్చలు జరుపుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టెహ్రాన్‌కు మరోసారి హెచ్చరికలు చేశారు. ఇరాన్ అణ్వాయుధాలను మర్చిపోవాలని, లేకపోతే ఆ దేశంలోని అణు స్థావరాలపై సైనిక చర్యకు దిగుతామని పేర్కొన్నారు. విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు ఇరాన్ అణ్వాయుధాలను పూర్తిగా మరిచిపోవాలి. లేదంటే ఆ దేశంలోని అణు స్థావరాలపై సైనిక చర్యకు దిగుతా. న్యూక్లియర్ ఒప్పందానికి మేము వారితో చాలా దగ్గరగా ఉన్నాం. అయితే, ఆ దేశం కావాలనే ఈ ఒప్పందంపై తాత్సారం చేస్తోంది' అని ట్రంప్ పేర్కొన్నారు. ఈసందర్భంగా ఇరాన్ తమను మోసం చేస్తున్నట్లు కన్పిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. ఇక, న్యూక్లియర్ డీల్‌పై

మిగతా 2లో..

## తొలివిడత చర్చలు సానుకూలంగానే..

తొలిసారి స్పందించిన ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ

వార్త 9లో

## నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ చార్జిషీట్

ఢిల్లీ: నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ఈడీ భారీ షాకిచ్చింది. వీరిద్దరి పేర్లను ఈడీ తన చార్జిషీట్‌లో పేర్కొంది.ఇప్పటికే నేషనల్ హెరాల్డ్ ఆస్తుల జప్తునకు నోటీసులిచ్చిన ఈడీ.. తాజాగా సోనియా, రాహుల్ పేర్లను చార్జిషీట్‌లో పొందుపరిచింది. నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ నమోదు చేసిన ఛార్జిషీట్‌పై ఈనెల 25వ తేదీన రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరుగనుంది.కాగా, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్) కేసులో రూ. 661 కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు ఈడీ ఇటీవల నోటీసులు జారీ చేసింది. ఏజెఎల్, యంగ్ ఇండియన్‌పై మనీ లాండరింగ్ కేసులో ఈడీ ఈ చర్యలకు ఉపక్రమించింది. ఏజెఎల్.. నేషనల్ హెరాల్డ్ న్యూస్ ప్లాట్‌ఫారం (వార్తాపత్రిక, వెబ్ పోర్టల్)నకు ప్రచురణకర్తగా యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు వ్యవహరిస్తోంది.కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ యంగ్ ఇండియన్‌లో 38 శాతం వాటాలతో అధిక వాటాదారులుగా ఉన్నారు. ఈడీ తన దర్యాప్తులో.. యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ఉద్దేశపూర్వకంగా ప్రయోజనం చేకూర్చేదిగా పనిచేసిందని ఆరోపించింది.సంస్థ విలువను గణనీయంగా తక్కువగా అంచనా వేసి , రూ. 2,000 కోట్ల విలువైన ఆస్తులను ఏజెఎల్ సేకరించిందని ఈడీ గుర్తించింది. రూ. 18 కోట్ల వరకు బోగస్ దానాలు, రూ. 38 కోట్ల వరకు బోగస్ అడ్వాన్స్ అద్దె, రూ. 29 కోట్ల వరకు బోగస్ ప్రకటనల రూపంలో అక్రమంగా రాబడిని సంపాదించుకునేందుకు యంగ్ ఇండియన్ ప్రయత్నించిందని ఈడీ చెబుతోంది. ఈ క్రమంలోనే రూ. 661 కోట్ల ఏజెఎల్ ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు ఈడీ నోటీసులిచ్చింది.

**మనీలాండరింగ్ కేసులో ఈడీ విచారణకు రాబర్ట్ వాద్రా హాజరు**

కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకా గాంధీ వాద్రా భర్త రాబర్ట్ వాద్రా ఈడీ విచారణకు హాజరయ్యారు. హరియాణాలోని ఓ భూ ఒప్పందానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈడీ ఆయనకు సమన్లు జారీ చేసింది. ఈసందర్భంగా ఆయన తన ఇంటినుంచి నడుచుకుంటూ ఈడీ కార్యాలయానికి వెళ్లారు.ఈ కేసుకు సంబంధించి ఈనెల 8న తొలిసారి ఈడీ సమన్లు పంపించింది. అయితే వాటిని రాబర్ట్ పట్టించుకోలేదు. ఈక్రమంలోనే మంగళవారం మరోసారి నోటీసులు జారీ చేస్తూ.. తమ ముందు హాజరుకావాలని ఆదేశించింది. నోటీసులు అందిన అనంతరం వాద్రా తన నివాసం ఈడీ కార్యాలయానికి నడుచుకుంటూ వెళ్లారు. ఈక్రమంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇది భాజపా రాజకీయ ప్రతీకార చర్యగా అభివర్ణించారు. 'రాహుల్ గాంధీని పార్లమెంటులో మాట్లాడనివ్వకుండా అడ్డుకున్నారు. నేను ప్రజల పక్షాన గొంతు వినిపించిన ప్రతీసారి.. వాళ్లు నన్ను అణచివేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ కేసులో ఏమీ లేదు. అధికారులు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇస్తాను. ఇదంతా రాజకీయ ప్రతీకార చర్య. ప్రజలు నేను రాజకీయాల్లోకి రావాలని కోరుకుంటున్నారు. ఈనేపథ్యంలో పాత సమస్యలను తెరపైకి తెస్తున్నారు. గత 20 ఏళ్లుగా నాకు 15 సమన్లు అందాయి' అని రాబర్ట్ పేర్కొన్నారు.ఈడీ ప్రకారం.. వాద్రా కంపెనీ 2008 ఫిబ్రవరిలో గుర్గావ్‌లోని షికోపూర్‌లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుగోలు చేసింది. దీని విలువ రూ.7.5 కోట్లు. ఆ తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ కంపెనీ అయిన డీఎల్ఎఫ్‌కు రూ.58 కోట్లకు విక్రయించింది. డీఎల్ఎఫ్‌కు రూ.58 కోట్ల భారీ లాభంతో విక్రయించడంతో మనీలాండరింగ్ ఆరోపణలు వచ్చాయి. ఈనేపథ్యంలో ఈడీ విచారణ జరుపుతోంది.

## భూముల అమ్మకంలో బీఆర్ఎస్‌తో కాంగ్రెస్ పోటీ

మాట్లాడుతూ.. భాజపా రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు తొందరేమీ లేదని కిషన్‌రెడ్డి అన్నారు. ఎన్నికకు మరో వారం రోజుల సమయం పట్టే అవకాశముందని తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడి ప్రతిపాదనల్లో తన పేరు లేదని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. తమిళనాడులో ఎన్డీఏను పునరుద్ధరించామని.. తెలంగాణలోనూ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నామన్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్ తమ పార్టీ నేత అని.. ఆయన అంశంపై అంతర్గతంగా చర్చించుకుంటామని తెలిపారు. మీడియాతో జరిగిన చిట్‌చాట్ సందర్భంగా పలు కీలక అంశాలపై స్పందించారు. తనను జాతీయ అధ్యక్షుడిగా నియమించనున్నట్టు వస్తున్న ప్రచారాలను ఖండిస్తూ.. ఇప్పటి వరకు దక్షిణాదిలో కేవలం రెండు రాష్ట్రాలకే అధ్యక్షుల నియామకం జరిగిందని, నన్ను జాతీయ అధ్యక్షుడిగా చేయాలన్న ప్రతిపాదన ఎక్కడా లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన అంశం ప్రస్తుతం పార్టీలో కానీ, కేంద్ర ప్రభుత్వంలో కానీ చర్చలో లేదని తెలిపారు. ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలను అనుసరించి భవిష్యత్తులో బీజేపీ తగిన నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో భూముల అమ్మకం ద్వారా ప్రభుత్వాన్ని నడపాలనే పద్ధతికి తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేశారు. భూములు అమ్మడం, అప్పులు చేయడం, మద్యం అమ్మకాలు... ఇవే ఆదాయం సమకూర్చే మార్గాలుగా ఈ ప్రభుత్వం భావిస్తోంది అంటూ ఆరోపించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే పని చేసింది.. ఇప్పుడు కాంగ్రెస్ అదే మార్గాన్ని అనుసరిస్తోందని విమర్శించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని చెట్ల కొట్టడంపై ప్రభుత్వాన్ని నిలదీశారు. ఒక్క చెట్టును కొట్టాలన్నా అనుమతి అవసరం. కానీ, ప్రభుత్వం చట్టాలను ఉల్లంఘిస్తూ హెచ్‌సీయు భూముల్లో చెట్లను కూల్చుతోందని విమర్శించారు. అటవీ ప్రాంతంలో జంతువులు ఉన్నాయని, తాను ట్విట్టర్‌లో పెట్టిన పోస్ట్‌కు కట్టు-బడి ఉన్నానని స్పష్టం చేశారు. అక్కడ జంతువులు ఉంది అవాస్తవమా అంటూ ప్రశ్నించారు. అలాగే, ఈ భూముల వెనుక మా ఎంపీ ఉంటే ఆ పేరును బయటపెట్టండని, ఎవరు అయినా తప్పు చేస్తే శిక్ష పడాల్సిందే అంటూ ఘాటుగా వ్యాఖ్యా నించారు. యూనివర్సిటీ-అధికారులు కూడా ఈ భూములు హెచ్‌సీయువే అని స్పష్టంగా చెబుతున్నారని గుర్తు చేశారు. అలాగే హైదారాబాద్ లో ఉన్న పలు బిల్డింగ్‌ల్లో ఎ÷-లాట్ లు ఖాళీగా ఉన్నాయి.. వాటిని కొనేందుకు ఎవరు రావడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మేము పోరాడడం లేదు.. అక్కడ గ్రీనరీ అలానే ఉండాలని మా పోరాటమని అన్నారు. ఐఈ÷ఖ లో జంతువులు ఉన్న మాట వాస్తవం.. నా మీద కేసు పెట్టిన ఎదుర్కోవడానికి నేను సిద్ధం, ఎప్పుడు ఎన్నికలు జరిగిన కాంగ్రెస్ ఘోరంగా ఓడిపోతుందని అన్నారు. వేరే రాష్ట్రం వ్యాపారస్తులు ఇక్కడ ప్రభుత్వాన్ని కూల్చుతారు వారికేమి పని.. వక్ఫ్ చట్టం పై ఆందోళన చేయడం అంటే భూ బకాసురులకు వత్తాసు పలికినట్టే అని వ్యాఖ్యానించారు. ఎంఐఎం కబ్జా దారులను పోగేసి ఆందోళన చేస్తుందని, కాకపోతే పేద ముస్లిములకు మాత్రమే ఆందోళన చేసే హక్కు వాళ్లకు ఉందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టం వల్ల ఏమీ నష్టమో చెప్పాలని.. ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం జరగదని, వక్ఫ్ చట్టం పైన మేము మా మేనిఫెస్టోలో పెట్టే చేశామని తెలిపారు. ఇక్కడ కూడా మైనారిటీ- వర్గాల్లోకి వెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నామని, ఈ నెల 17న సన్నాహక సమావేశం ఉందని తెలిపారు. ముస్లిం ప్రార్థన మందిరాలకు వక్ఫ్ బోర్డు కు సంబంధం లేదని, మజీదుల ద్వారా వచ్చే ఆదాయంతో వక్ఫ్ బోర్డు నడవదన్నారు. ఎన్నికలన్నప్పుడు ఓటర్లందరిను కలుస్తాం.. బిఆర్ఎస్, కాంగ్రెస్, ఈ పార్టీ.. ఆ పార్టీ.. అని కాకుండా అందరినీ ఓట్లు- అడుగుతామని అన్నారు. ఏ పార్టీ అధికారం లోకి వచ్చిన ఆ పార్టీ పక్కన చేరి ఎంఐఎం ప్రాభల్యం పెంచుకుంటు-ందని అన్నారు.

# మంత్రివర్గవిస్తరణపై అధిష్ఠానానిదే తుదినిర్ణయం



ఎవరూ సోషల్‌మీడియా వాడటం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వంపై నెగిటివ్ ప్రచారం చేస్తుంటే.. ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పలువురు ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కే పరిమితమవుతున్నారని అన్నారు. వీకెండ్ రాజకీయాలు చేయొద్దని సూచించారు. రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ శాసనసభా పక్షం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. పలువురు ఎమ్మెల్యేలను హెచ్చరించినట్లు తెలుస్తోంది. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్. దీనిపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని సీఎం తేల్చి చెప్పారు. మంత్రి పదవులపై ఒకరికి మించి మరొకరు లీకులు ఇస్తున్నారని అసహనం వ్యక్తం చేసిన సీఎం.. ఇష్టం వచ్చినట్లు-మాట్లాడితే మంత్రి పదవులు రావన్నారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు జాగ్రత్తగా పని చేసుకోవాలని సూచించారు. కాగా, మంత్రి వర్గ విస్తరణపై కొందరు ఆశావహులు బహిరంగంగానే తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇవ్వకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఏకంగా హుకుం జారీ చేశారు. మరోవైపు.. మంత్రి పదవి విషయంలో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఇలా మంత్రి వర్గ విస్తరణపై ఆశవహులు బహిరంగంగ మాట్లాతుండటంతోనే తాజాగా జరిగిన సీఎల్పీ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చినట్లు తెలిసింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు దిశా నిర్దేశర చేశారు. ఎమ్మెల్యేలు ప్రతి గ్రామంలో పర్యటించేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. రేపటి నుంచి జూన్ 2 వరకు ఎమ్మెల్యేలు గ్రామాల్లో పర్యటించాలి. నేను కూడా మే 1 నుంచి జూన్ 2 వరకు ప్రజలతో మమేకమవుతా. ప్రతిపక్షాల ప్రచారాన్ని నమ్మి.. బుల్డోజర్లు పంపిస్తున్నారని ప్రధాని మాట్లాడుతున్నారు. భాజపా, భారాస కలిసి ప్రజా ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయి. పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ఠ పెరిగితేనే భవిష్యత్ ఉంటుంది. మళ్లీ గెలవాలంటే ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లాలి. తెలంగాణ పథకాలతో ప్రధాని మోదీ ఉక్కిరిబిక్కిరవుతున్నారు. తెలంగాణ మోడల్‌పై దేశంలో చర్చ జరుగుతోంది. కాంగ్రెస్‌ను ఇబ్బంది పెట్టాలనే భాజపా, భారాస ఒక్కటయ్యాయి. సన్నబియ్యం మన పథకం.. మన పేటెంట్, మన బ్రాండ్. భాజపా పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యం ఎందుకు ఇవ్వట్లేదో చెప్పాలని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మంత్రులు భట్టి విక్రమార్క,పొంగులేటి, శ్రీధర్ బాబు, పొన్నం, పిసిస చీఫ్ మహేశ్కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తృటిలో తప్పిన ప్రమాదం

హైదరాబాద్,:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తృటిలో ప్రమాదం తప్పింది. హైదరాబాద్ నోవాటెల్ హోటల్‌లో రేవంత్ రెడ్డి ఎక్కిన లిఫ్ట్ ఓవర్‌లోడ్ కారణంగా సాంకేతకి సమస్య ఏర్పడింది. ఓవర్ వెయిట్‌తో ఉండాల్సిన ఎత్తు కంటే లిఫ్ట్ లోపలికి దిగిపోయింది. సీఎం ఎక్కిన లిఫ్ట్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. 8 మంది ఎక్కాల్సిన లిఫ్ట్‌లో 13 మంది ఎక్కడంతో లిఫ్ట్ మొరాయించింది. ఓవర్ వెయిట్ కారణంగా ఉండాల్సిన ఎత్తు కంటే లోపలికి దిగిపోయింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు, సెక్యూరిటీ- సిబ్బంది లిఫ్ట్‌ను ఓపెన్ చేసి వేరే లిఫ్ట్‌లో సీఎంను కిందకు పంపించారు.దీంతో సీఎం రేవంత్ రెడ్డి సహా అధికారులు, సిబ్బంది ఆందోళన చెందారు. ఏం జరుగుతుందో అర్థంకాక కాసేపు అయోమయానికి గురయ్యారు. అనంతరం పెద్ద ప్రమాదం ఏమీ లేదని తెలుసుకుని లిఫ్ట్ నుంచి బయటకు వచ్చేశారు. అనంతరం మరో లిఫ్ట్‌లో ముఖ్యమంత్రిని అధికారులు తరలించారు.

### సీఎం రేవంత్‌రెడ్డి పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

హైదరాబాద్: గతంలో గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. గోపన్‌పల్లిలోని భూ వివాదంలో ఓ వ్యక్తి ఫిర్యాదుతో.. 2016లో రేవంత్‌రెడ్డిపై కేసు నమోదైంది. ప్రస్తుతం ఆ కేసు రంగారెడ్డి జిల్లా కోర్టులో విచారణలో ఉంది. కేసును కొట్టివేయాలంటూ 2020లో రేవంత్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా దీనిపై విచారణ చేపట్టిన న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్.. పిటిషన్‌ను వేరే బెంచ్‌కు బదిలీ చేయాలని రిజిస్ట్రీని ఆదేశించారు.

### నేటినుంచి జపాన్ పర్యటనకు సీఎం రేవంత్

హైదరాబాద్:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటన కు బయల్దేర నున్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర అధికారుల ప్రతినిధి బృందం సీఎం వెంట వెళ్లనున్నారు. ఏప్రిల్ 16 నుంచి 22 వరకు తెలంగాణ ప్రతినిధుల బృందం జపాన్ లో పర్యటించనుంది. టోక్యో, మౌంట్ ఫుజి, ఓసాకా, హీరోషిమా లో ముఖ్యమంత్రి బృందం పర్యటించనుంది. ఓసాకా వరల్డ్ ఎక్స్పో 2025లో తెలంగాణ పెవిలియన్ ను ప్రారంభిస్తారు. ఈ పర్యటనలో భాగంగా ఆ దేశానికి చెందిన ప్రముఖ కంపెనీలు, పారిశ్రామిక వేత్తలు, పలువురు ప్రతినిధులతో ముఖ్యమంత్రి బృందం సమావేశమవుతుంది. రాష్ట్రంలో పెట్టు-బడులు, పారిశ్రామిక సాంకేతిక సహకారంపై ప్రధానంగా చర్చలు జరుపనున్నారు.

### వడ్డీలేని రుణాలతో మహిళలకు స్వయం ఉపాధి

సక్సెస్ ఫుల్ గా నడుస్తోందని అన్నారు డిప్యూటీ- సీఎం. సోలార్ నిర్వహణ మహిళా సంఘాలకు అప్పగించామని, దీంతో సోలర్ లాంట్ నిర్వహణలో మహిళలకు భాగస్వామ్యం లభించిందని అన్నారు. ఇలాంటి స్త్రీ సమ్మిట్ లతో మహిళా సాధికారత సాధించవచ్చని పిలుపునిచ్చారు.

## ట్రిలియన్ డాలర్ల ఎకానమీ దిశగా తెలంగాణ

హైదరాబాద్ కంపెనీతో చేతులు కలిపిన అమెరికన్ సంస్థ: వెయ్యికి పైగా జాబ్స్.. 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదిగేందుంకు చేస్తున్న ప్రయత్నానికి దోహదపడుతుందని మంత్రి అన్నారు. ప్రస్తుతం బలమైన ప్రభుత్వ ప్రైవేటు-భాగస్వామ్యంతో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ వేగంగా ముందుకు సాగుతోందని ఆయన వెల్లడించారు. గతేడాది రిటైల్ రంగంలో 1.8 మిలియన్ చదరపు అడుగుల స్పేస్‌ను సంస్థలు లీజుకు తీసుకున్నాయి. ఆమ్జెన్, గ్లోబల్ లాజిక్, ఎలీ లిల్లీ, మారియట్, సిగ్నాలాంటి అంతర్జాతీయ సంస్థలు నగరానికి వచ్చాయి. ఏడాది వ్యవధిలో 70కి పైగా గ్లోబల్ కేపబులిటీ సెంటర్‌లు ఏర్పాటయ్యాయి. 2030 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటా ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటు-ంది. పెట్టు-బడులు తీసుకొచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయి. ప్రభుత్వంపై నమ్మకంతో పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని శ్రీధర్‌బాబు అన్నారు. అమెరికాకు చెందిన ఫైనాన్షియల్ సేవల దిగ్గజం సిటిజన్ ఫైనాన్షియల్ గ్రూప్ తాజాగా హైదరాబాదులో టెక్ కంపెనీ కాగ్నిజెంట్ తో జతకట్టి తన గ్లోబల్ కెపాసిటీ సెంటర్ ఏర్పాటు చేసింది. ఇది హైదరాబాదులోని కాగ్నిజెంట్ క్యాంపస్ లోపలే ఉంటుందని కంపెనీ పేర్కొంది. వాస్తవానికి ఇదొక ఇన్నోవేషన్ హబ్ మాదిరిగా వర్క్ చేస్తుందని కంపెనీ వెల్లడించింది. ఈ జీసీసీ ఏర్పాటు- ద్వారా మార్చి 2026 నాటికి కొత్తగా 1000 హై వ్యాల్యూ కలిగిన ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని వెల్లడించాయి. ఈ సెంటర్ బ్యాంకింగ్ సంస్థలకు రానున్న కాలంలో థర్డ్ పార్టీ సంస్థలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని జీసీసీ పేర్కొంది. హైదరాబాద్‌లో దాదాపు 57,000 మంది సిబ్బందిని కలిగి ఉన్న కాగ్నిజెంట్, దాని ప్లాట్‌ఫారమ్‌లైన న్యూరో, లోసోర్స్‌లను ఉపయోగించి సిటిజన్స్ జీసీసీకి అదనపు శక్తిని ఇవ్వనుంది. ప్రస్తుతం హైదరాబాద్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ రంగంలో ఆవిష్కరణలకు ప్రపంచ ప్రధాన కార్యాలయంగా మారిందన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు నిధులు విడుదల

పూర్తైన తర్వాత 1.25 లక్షల రూపాయిలు, శ్లాబ్ పూర్తిచేసుకున్న తర్వాత 1.75 లక్షల రూపాయిలు, ఇల్లు పూర్తైన తర్వాత మిగిలిన లక్ష రూపాయిలు విడుదల చేస్తామని వివరించారు. బేస్‌మెంట్ గాని గోడలు గాని శ్లాబ్‌గాని నిర్మాణం పూర్తిచేసుకుంటే అధికారుల కోసం ఎదురుచూడకుండా లబ్దిదారులే ఫోటో తీసి మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేసినా కూడా డబ్బులు లబ్దిదారుల ఖాతాలో జమచేస్తామని తెలిపారు.కనీసం 400 ఎస్ ఎఫ్ టి కి తగ్గకుండా 600 ఎస్ ఎఫ్‌టీకి మించకుండా లబ్దిదారులు ఇంటిని నిర్మించుకోవాలని సూచించారు.అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ మరింత వేగవంతం చేయడం, అధికారులకు , ప్రజాప్రతినిధులకు సమన్వయం ఉండేలా ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తున్నామని తెలిపారు.

## ఈ సారి ముందే నైరుతి

దేశమంతా విస్తారంగా వానలు కురిసే అవకాశముందని వెల్లడించింది.కొన్ని రీజన్లలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయ్యే సూచనలు ఉన్నాయని తెలిపింది. ఈ ఏడాది 105 శాతం వర్ష శాతానికి ఛాన్స్ ఉందని ఐఎండీ పేర్కొంది.జూన్ నుంచి సెప్టెంబరు వరకు దేశంలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని.. దీర్ఘకాలిక సగటు 87 సెంటీ మీటర్లుగా ఉండగా.. ఈసారి 105 శాతం అధిక వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ వెల్లడించింది. ఈ సారి ఎల్‌నినో లాంటి పరిస్థితి ఏర్పడే అవకాశం లేదని భావిస్తున్నట్లు తెలిపింది.కాగా, రానున్న మూడు గంటల్లో ఏపీలోని ఉత్తరాంధ్ర, ప్రకాశం, నంద్యాల, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో పిడుగులు పడే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఉరుములతో కూడిన వర్షం కురిసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. చెట్ల కింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది.

## టోల్‌గేట్ వద్ద పడిగాపులు ఉండవిక

టోల్ గేట్స్ వద్ద వాహనదారులు వేచి ఉండాల్సిన సమయాన్ని తగ్గించడానికి.. 2019లో ఫాస్ట్‌ట్యాగ్ అనే ఒక ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ సిస్టమ్ తీసుకొచ్చారు. ఇప్పుడు శాటిలైట్ బేస్డ్ టోల్ కలెక్షన్ సిస్టమ్ 'గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్' తీసుకురానున్నట్లు కేంద్ర రవాణా మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు.జీఎన్ఎస్ఎస్ విధానాన్ని ప్రవేశపెట్టడానికి సన్నాహాలు జరుగుతున్నాయని.. ఇప్పటికే నితిన్ గడ్కరీ పలు సందర్భాల్లో పేర్కొన్నారు. ఈ విధానాన్ని కర్ణాటకలోని బెంగళూరు-మైసూర్ నేషనల్ హైవే275, హర్యానాలోని పానిపట్-హిసార్ నేషనల్ హైవే709 మధ్యలో అమలు చేశారు. దీనికి సంబంధించిన ట్రైల్ కూడా విజయవంతంగా పూర్తయింది. కాగా రాబోయే 15 రోజుల్లో దేశవ్యాప్తంగా కొత్త శాటిలైట్ బేస్డ్ టోల్ కలెక్షన్ విధానాన్ని ప్రవేశపెడతామని గడ్కరీ ప్రకటించారు.గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ అమలులోకి వచ్చిన తరువాత.. వాహనాలు టోల్ ప్లాజాల దగ్గర ఆగాల్సిన అవసరం లేదు. ఈ విధానం టోల్ వసూళ్ల ప్రక్రియలలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుందని గడ్కరీ ఆశాభావం వ్యక్తం చేశారు..

## సరస్వతీ పుష్కరాలు..

మొబైల్ యాప్, పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. పుష్కరాల వేళ భక్తులు ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పుష్కరాలకు నిత్యం 50 వేల నుంచి లక్ష మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. కాళేశ్వరంలో 17 అడుగుల ఏకశిల రాతి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తుల కోసం ఆలయ పరిసరాల్లో టెంట్ సిటీ నిర్మించనున్నట్లు చెప్పారు. పుష్కరాల నిర్వహణ కోసం ప్రభుత్వం రూ. 35 కోట్లు కేటాయించిందని మంత్రులు పేర్కొన్నారు. తెలంగాణ సహా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి కూడా భక్తులు వస్తారని తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శి శైలజ రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభాకర్‌రావు పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

హైదరాబాద్: తెలంగాణలో తీవ్ర చర్చనీయాంశమైన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఐజీ ప్రభాకర్‌రావు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ముందస్తు బెయిల్ ఇవ్వాలని ప్రభాకర్‌రావు తరఫు న్యాయవాదులు కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ముందస్తు బెయిల్ ఇస్తే.. విదేశాల్లో ఉన్న ప్రభాకర్‌రావు వారంలోపు విచారణకు వస్తారని తెలిపారు. పాస్‌పోర్ట్ రద్దయితే ఎలా తిరిగొస్తారని పోలీసుల తరఫు న్యాయ వాది ప్రశ్నించారు. ఇరువైపు వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను ఏప్రిల్ 25కి వాయిదా వేసింది.

# కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డ కాంగ్రెస్

చేస్తున్నారన్నారు. హైదరాబాద్‌లో మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీలు, మతాలు, కులాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని పొంగులేటి తెలిపారు. అర్హులైన అందరికీ సన్న బియ్యం అందిస్తున్నామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై ఇప్పటికే జీవోను విడుదల చేశామన్నారు. 'భూభారతి' వచ్చాక కొత్త ప్రభాకర్‌రెడ్డి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. గతంలో అక్రమంగా భూములు కొల్లగొట్టారు. వాటిని భూభారతి ద్వారా ప్రభుత్వం తిరిగి తీసుకుంటుంది. అందుకే ఆయన భయాందోళనకు గురవుతున్నారు. కేసీఆర్ సూచన మేరకే ప్రభాకర్‌రెడ్డి ఆ వ్యాఖ్యలు చేశారు. 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కి తీసుకోవడాన్ని భారాస నేతలు జీర్ణించుకోలేకపోతు న్నారు. భూభారతితో పేదల ఆస్తులను తిరిగి పేదలకు పంచుతాం. ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూలుస్తామని పగటి కలలు కంటున్నారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి కేసీఆర్ ఆత్మ. ఈ ప్రభుత్వంపై మొదటి నుంచి కుట్రలు జరుగుతున్నాయి. వెంటనే సీఎం అయిపోవాలని తండ్రి, కుమారుడు చూస్తున్నారని పొంగులేటి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చుతామంటే చూస్తూ ఊరుకోం అని.. ఇక్కడ ఎవరూ చేతులు కట్టుకుని కూర్చోలేదంటూ కాంగ్రెస్ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు హెచ్చరించారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంత అవినీతి చేసిందో.. ఎంత దోచుకుందో.. కాంట్రాక్టర్ల పేరుతో తెలంగాణ జనం సొమ్మును ఏ విధంగా లూటీ చేసిందో అనటానికి.. కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలే నిదర్శనం అంటూ దుమ్మెత్తిపోశారు. దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తోపాటు-మంత్రులు, ఎమ్మెల్యే స్పందించారు.కాంగ్రెస్ పాలనతో విసుగు చెందిన బిల్డర్లు, పారిశ్రామిక వేత్తలు ప్రభుత్వాన్ని పడగొట్టాలంటున్నారని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ మంత్రులు, నేతలు కౌంటర్ ఇచ్చారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ స్పందిస్తూ.. చోటామోటా కాంట్రాక్టర్లు కూల్చితే కూలే ప్రభుత్వం కాదని, ఎమ్మెల్యేల సంపూర్ణ మద్దతు తనకు ఉందని చెప్పారు. చోటామోటా బ్యాచ్‌కి భయపడమని, బీఆర్ఎస్ పదేండ్లు యథేచ్ఛగా దోచుకుందని ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్ కు అమ్ముడు, కొనుగోలుపై అనుభవం ఉందని, ఎమ్మెల్యేలు సంతలో పశువులు కాదని పీసీసీ చీఫ్ కౌంటర్ ఇచ్చారు. ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ నేతలకు కనీస గౌరవం లేదని, డబ్బులకు అమ్ముడు పోయే ఎమ్మెల్యేలని బీఆర్ఎస్ అంటోందని, ప్రభుత్వ పెద్దలతో చర్చించి కొత్త ప్రభాకర్ వ్యాఖ్యలపై తగిన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

# చైనా ఎగుమతుల నిలిపివేతతో ఆందోళనలో అగ్రరాజ్యం

అమెరికా వరకే పరిమితం కాదు.. అన్ని దేశాలపైనా ఉండనుంది. తొలుత చైనా ఉత్పత్తులపై టారిఫ్‌లను ట్రంప్ 54శాతం పెంచడంతో కీలక విడిభాగాల ఎగుమతులను చైనా ఆపేసింది. మరోసారి అగ్రరాజ్యం సుంకాలను 145 శాతానికి పెంచడంతో అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాలు, అయస్కాంతాలు, ఇతర ఉత్పత్తులను ఎగుమతి చేయడం బీజింగ్ నిలిపివేసింది. దీంతోపాటు- ఎక్స్‌పోర్ట్ లైసెన్స్‌లను పరిమితం చేసే అవకాశాలు కూడా ఉన్నాయి. అమెరికాలోని లాక్‌హీడ్‌మార్టిన్, -టె-స్లా, యాపిల్ వంటి సంస్థలు చాలా ముడిపదార్థాల కోసం బీజింగ్‌పైనే ఆధారపడుతున్నాయి. అమెరికా ప్రభుత్వం వద్ద రేర్‌ఎర్త్ మినరల్స్ నిల్వలు ఇప్పటికే ఉన్నాయి. కానీ, తమ డిఫెన్స్ కాంట్రాక్టర్లకు సరఫరా చేయడానికి మాత్రం ఇవి సరిపోవు. దీంతో అమెరికా ప్రభుత్వం చైనా చర్యలపై ఆందోళన వ్యక్తంచేస్తోంది.

### ఫార్మా, చిప్స్‌పై ఆంక్షలకు ట్రంప్ యంత్రాంగం రంగం సిద్ధం..!

గణనీయంగా విదేశీ దిగుమతులపై ఆధారపడటం జాతీయ భద్రకు ముప్పు అనే కారణంతోనే పన్నులు విధించే అవకాశాలున్నాయి. ఈ విషయాన్ని సోమవారం ఫెడరల్ రిజిస్ట్రీ ఫైలింగ్‌లోను పేర్కొన్నారు.ప్రజల నుంచి అభిప్రాయాలు ఆహ్వానిస్తూ బుధవారం దీనిని పబ్లిష్ చేయనున్నారు. నాటినుంచి 21 రోజులపాటు సూచనలు, సలహాలు స్వీకరిస్తారు. ఈ ట్రంప్ వ్యాపార విస్తరణ చట్టం 1962లోని 232 సెక్షన్‌ను తన టారిఫ్‌లను సమర్థిచుకొనేందుకు ఉపయోగించుకొనే అవకాశం ఉంది. ఈ చట్టం కింద వచ్చిన అధికారాల ఆధారంగానే రెండు రంగాలపై పన్నులు విధించాలని ట్రంప్ భావిస్తున్నారు. ఈ సెక్షన్ ప్రకారం ప్రారంభించే ఏ దర్యాప్తు అయినా 270 రోజుల్లో పూర్తికావాల్సి ఉంటుంది. తాజా ఫైలింగ్ ప్రకారం ఏప్రిల్ 1వ తేదీనే దర్యాప్తు మొదలైనట్లు తెలుస్తోంది. ఈ దర్యాప్తు ఔషధాలతోపాటు.. వాటిల్లో వినియోగించే ముడిపదార్థాలపై కూడా ఉంటుందని తాజా ఫైలింగ్‌లో పేర్కొన్నారు.ట్రంప్ టారిఫ్‌ల కారణంగా అమెరికాలో దిగుమతి సుంకాల సగటు కొన్ని నెలల్లోనే 2.5శాతం నుంచి 25శాతానికి పెరిగింది. ఇప్పటికే అమెరికా ఏప్రిల్ 5వ తేదీ నుంచి 10శాతం బేస్‌లైన్ టారిఫ్‌ను కూడా వసూలుచేయడం మొదలుపెట్టింది. ఇప్పటివరకు ఔషధాలు, సెమీకండక్టర్లను పన్నుల నుంచి మినహాయించారు. కానీ, ఆదివారం మాట్లాడుతూ వాటిపై ప్రత్యేక సుంకాలు ఉంటాయని ట్రంప్ ఇటీవల తేల్చిచెప్పారు.మరోవైపు ఫెడ్ సిబ్బంది ట్రంప్ నిర్ణయాలపై ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. వాటి ప్రభావం అమెరికాపై కొన్ని దశాబ్ధాలపాటు ఉండొచ్చని అభిప్రాయపడుతున్నారు.

### బోయింగ్ విమానాలు కొనకండి

అమెరికా -చైనా వాణిజ్య యుద్ధం రోజురోజుకు తీవ్రమవుతోంది. ఇప్పటికే బీజింగ్ అరుదైన ఖనిజాలు, మాగ్నెట్‌ల ఎగుమతులను నిలిపివేసి వాషింగ్టన్‌ను దెబ్బకొట్టగా.. తాజాగా మరో షాక్ ఇచ్చింది. అమెరికా వైమానిక రంగ దిగ్గజమైన బోయింగ్ నుంచి ఎటువంటి డెలివరీలు స్వీకరించవద్దని స్వదేశీ విమానయాన సంస్థలను ఆదేశించింది. ఈ విషయాన్ని బ్లూమ్‌బెర్గ్ కథనంలో వెల్లడించింది. అదే సమయంలో వైమానిక రంగంలో వినియోగించే విడిభాగాలను అమెరికా నుంచి కొనుగోళ్లు చేయవద్దని సూచించింది. అమెరికా వస్తువులపై 125 సుంకాలను విధిస్తూ ఇటీవల ఓ ప్రకటన చేసింది. ఈ నేపథ్యంలో ఆ దేశం నుంచి విమానాల విడిభాగాలను దిగుమతి చేసుకోవద్దని పలు సంస్థలకు సూచించింది. ఈ నిర్ణయంతో బోయింగ్ విమానాల నిర్వహణ కూడా చైనా సంస్థలకు భారంగా మారనుంది. అదే సమయంలో ఇప్పటికే బోయింగ్ నుంచి విమానాలను లీజుకు తీసుకొని నిర్వహిస్తున్న సంస్థలను ఆదుకొనే దిశగా చైనా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. చైనా-అమెరికా వాణిజ్య యుద్ధం దెబ్బకు బోయింగ్ పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఇప్పటికే ఆ సంస్థ గత కొన్నేళ్లుగా తీవ్ర నష్టాల్లో కొనసాగుతోంది.

### అమెరికా వీసా రద్దు నిర్ణయం..

వాషింగ్టన్(జనంసాక్షి):క్యాంపస్ ఆందోళనల్లో క్రియాశీలంగా వ్యవహరించిన అమెరికాలోని విదేశీ విద్యార్థులకు అక్కడి విదేశాంగశాఖ హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే.కేవలం ఆందోళనల్లో పాల్గొన్నవారినే కాకుండా అక్కడి దృశ్యాలను, జాతి వ్యతిరేక సందేశాలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసిన వారిని స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లిపోవాలంటూ తొలుత అధికారులు వారికి ఈమెయిల్స్ పంపారు. తాజాగా ట్రంప్ యంత్రాంగం పలు యూనివర్సిటీలలోని విద్యార్థుల వీసాలను రద్దు చేసింది. దీంతో అక్కడి స్కాలర్లకు బహిష్కరణ ముప్పు పొంచి ఉంది. విదేశాంగ శాఖ తీసుకున్న ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ విదేశీ విద్యార్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

### ఇరాన్ అణ్వాయుధాలకు స్వస్తిపలకాల్సిందే

ఇటీవల ఒమన్‌లో తొలివిడత చర్చలు జరిగిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన చర్చలు ఈ శనివారం రోమ్‌లో జరగనున్నాయి. ఒమన్‌లో జరిగిన తొలివిడత చర్చలు సజావుగా సాగాయని ఇరాన్‌కు చెందిన మీడియా సంస్థ పేర్కొంది. ఒమన్ విదేశాంగ మంత్రి సమక్షంలో అమెరికా ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీలు పాల్గొన్నారు. సమావేశానంతరం అరాగ్చీ ఇరాన్ ప్రభుత్వ టీవీతో మాట్లాడుతూ ఈ విషయంపై మరోసారి సమావేశమవుతామన్నారు. ఈ పరోక్ష సమావేశంలో చర్చలు కొనసాగించాలని ఇరుదేశాలు నిర్ణయించుకున్నాయి. అందులోభాగంగానే ఈ శనివారం మరోసారి సమావేశం కానున్నాయి. కాగా.. ట్రంప్ మొదటిసారి అధికారంలో ఉన్నప్పుడు ఇరాన్‌తో సంబంధాలు అంతంతమాత్రంగానే సాగాయి. ఆయన అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే 2018లో అణుఒప్పందం నుంచి అగ్రరాజ్యం వైదొలిగింది. టెహ్రాన్‌పై ఆంక్షలు విధించింది. అప్పటినుంచి ఎన్నోఏళ్లుగా పరోక్ష చర్చలు విఫలమయ్యాయి. ఈక్రమంలోనే మరోసారి అణుఒప్పందం కుదుర్చుకునేందుకు ట్రంప్ ఇటీవల సంసిద్ధత వ్యక్తంచేశారు. పరోక్ష చర్చలకు ఇరాన్ సైతం అంగీకరించింది. అయితే, అణు ఒప్పందానికి టెహ్రాన్ అంగీకరించకపోతే మాత్రం తీవ్ర పరిణామాలు తప్పవంటూ ట్రంప్ హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

## తొలివిడత చర్చలు సానుకూలంగానే..

టెహ్రాన్(జనంసాక్షి):అమెరికాతో జరుగుతోన్న అణు చర్చలపై ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ తొలిసారి స్పందించారు. తొలివిడత చర్చలు సానుకూలంగానే సాగినట్లు వెల్లడించారు. "మరీ అంత ఆశావాదంగానూ మరీ అంత నిరాశావాదంగానూ లేము" అని ఖమేనీ పేర్కొన్నారు. సానుకూలం అనే పదం వాడుతూనే.. అమెరికాపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. దేశవ్యవహారాలను చర్చలతో ముడిపెట్టవద్దని అధికారులకు సూచించారు ఇరాన్ అణు కార్యక్రమంపై అమెరికాతో చర్చల్లో తొలి అడుగు పడిన సంగతి తెలిసిందే. గత శనివారం ఒమన్ రాజధాని మస్కట్‌లో జరిగిన పరోక్ష సమావేశంలో చర్చలను కొనసాగించాలని రెండు దేశాలు నిర్ణయించాయి. ఈ వారం వారు మళ్లీ సమావేశం కానున్నారు. దీంతో దశాబ్దాలుగా రెండు దేశాల మధ్య కొనసాగుతున్న వివా దానికి పరిష్కార దిశగా తొలి అడుగు పడినట్లయింది. పశ్చిమాసియాలో అమెరికా రాయబారి విట్‌కాఫ్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీలు మస్కట్ శివార్లలో ఒమన్ ఏర్పాటు చేశారు

# పింక్‌బుక్‌లో బెదిరింపు నేతల పేర్లు

- ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని వదిలిపెట్టం
- రజతోత్సవ సభకు రాకుండా బెదిరింపులు
- వేధించే నాయకులు, అధికారులను వదలబోం
- సన్నాహక సమావేశంలో ఎమ్మెల్సీ కవిత ఘాటు వ్యాఖ్యలు



**కామారెడ్డి, ఏప్రిల్15 (జనంసాక్షి) :** ఎవరెవరు బెదిరిస్తున్నారో వాళ్ల పేర్లను బరాబర్ పింక్ బుక్కులో రాసుకుంటాం.. బెదిరింపులకు పాల్పడేవారిని ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టేదే లేదని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్‌ఎస్ కార్యకర్తలను వేధిస్తున్న కాంగ్రెస్ నాయకులపై ఎమ్మెల్సీ కవిత ఫైర్ అయ్యారు. బాన్సువాడలో బీఆర్‌ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో కవిత పాల్గొని ప్రసంగించారు. బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు వెళ్లవద్దని కొంత మంది ఫోన్లు చేసి బెదిరిస్తున్నట్లు- తెలిసింది. కేసులు పెట్టించే పోలీస్ స్టేషన్లకు ఈడ్చిన వాళ్లను క్షమించే ప్రసక్తే లేదు. బీఆర్‌ఎస్ కార్యకర్తలను వేధించే కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఎవరైనా ఊరుకునేదే లేదు. కాంగ్రెస్ నాయకుల తాటాకు చప్పుళ్లకు భయపడేదే లేదు. వాళ్ల తాతలు, ముత్తాతలు, జేజమ్మలు ఎవరు దిగొచ్చినా కూడా భయపడేవాళ్లెవరూ లేరు ఇక్కడ అని ఎమ్మెల్సీ కవిత తేల్చిచెప్పారు. మాట తప్పడం... మడమ తిప్పడమే కాంగ్రెస్ నైజం. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సంతకాలు పెట్టిన గ్యారెంటీ కార్డులను కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి పంచి ఓట్లేయించుకున్నారు. ఇప్పుడు గ్యారెంటీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నది. గతంలో తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి పదేళ్ల పాటు- అరిగోస పెట్టింది కాంగ్రెస్ పార్టీ. వందలాది మంది తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలకు కారణం కాంగ్రెస్ పార్టీ. ఏడాదిన్నర పాలనలోనే ఇంత వ్యతిరేకత మూటగట్టు-కున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నోబుల్ ప్రైజ్ ఇవ్వాలని కవిత విమర్శించారు. ప్రతీ ఇంటి నుంచి ఒకరు రజతోత్సవ సభకు రావాలి. తెలంగాణ గడ్డ మీద అగ్గిపెట్టించి రాష్ట్రాన్ని సాధించిన చరిత్ర బీఆర్‌ఎస్ పార్టీది. నలిగిపోయిన ఆత్మగౌరవాన్ని రెపరెపలాడించింది బీఆర్‌ఎస్ పార్టీ. స్వతంత్ర దేశంలో లక్ష్యాన్ని చేరిన ఏకైక పోరాటం కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ఉద్యమం మాత్రం. వీరులు మాత్రమే లక్ష్యం చేరే వరకు పోరాటం చేస్తారు... అది కేసీఆర్‌తో మాత్రమే సాధ్యమైంది. ప్రజాస్వామ్య పంథాను నమ్ముకొని హింసాయుతంగా పోరాటం చేసి తెలంగాణ సాధించాము. త్యాగాలతో తెలంగాణ కోసం కేసీఆర్ మొదటి అడుగు వేశారు. కేంద్ర మంత్రి పదవిని సైతం గడ్డిపోచలా వదిలేసిన ఘనత కేసీఆర్‌ది. ఎవరో భిక్షపెడితేనో, ఎవరో దయదలచి ఇస్తే తెలంగాణ రాలేదు. కేసీఆర్ త్యాగం, కృషి, పోరాటపటిమ వల్ల తెలంగాణ సాధ్యమైంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణలో కటిక చీకటి వస్తుంది, నక్సలైట్ల రాజ్యం వస్తుందని అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత వెలుగు జిలుగుల తెలంగాణను తయారు చేసుకున్నాం. కోటి ఎకరాల మాగాణను తయారు చేసుకున్నాం. సాగు నీళ్ల పన్ను మాఫీ చేసిన వ్యక్తి కేసీఆర్. రైతు బంధు, రైతు బీమా వంటి అనేక కార్యక్రమాలను కేసీఆర్ చేపట్టారని వివరించారు. చివరి గింజ వరకు వడ్లు కొని కేసీఆర్ చరిత్ర సృష్టించారని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. గతంలో తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి పదేళ్ల పాటు- అరిగోస పెట్టింది కాంగ్రెస్ పార్టీ. వందలాది మంది తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలకు కారణం అదే పార్టీ అని కవిత విమర్శించారు. ఏడాదిన్నర పాలనలోనే ఇంత వ్యతిరేకత మూటగట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నోబుల్ ప్రైజ్ ఇవ్వాలని ఎద్దేవా చేశారు.

## ప్రభుత్వాన్ని కూలుస్తామని ఎక్కడా అనలేదు

- ప్రభుత్వంపై వ్యతిరేకత వస్తోందని చెప్పాం
- తామంతా కెసిఆర్ ఆత్మలే : కొత్త ప్రభాకర్ రెడ్డి



**సిద్దిపేట, ఏప్రిల్15 (జనంసాక్షి) :** రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూలుస్తామంటూ తాను ఎక్కడా చెప్పలేదని దుబ్బాక ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ నేత కొత్త ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆయా వర్గాల వారు తమ దృష్టికి తెచ్చిన అంశాలను తమ కార్యకర్తల సమావేశం లో మాట్లాడుకున్నామని ఆయన వివరించారు. మంగళవారం సిద్దిపేటలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి..మీడియాతో మాట్లాడుతూ.. ఏడాదిన్నరగా అన్ని రంగాల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని.. దాని ఫలితమే ప్రభుత్వంపై ఈ అసంతృప్తి అని ఆయన అభివర్ణించారు. అయితే తాను బీఆర్‌ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆత్మనే.. తానే కాదు పార్టీలోని శ్రేణులంతా కేసీఆర్ ఆత్మేనని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. తమ బాస్ కాంగ్రెస్ పార్టీ నేతలను ఐదేళ్లు పాలించాలని కోరుకుంటే తాము మాత్రం కూలుస్తామని ఎందుకంటామని ఆయన ఎదురు ప్రశ్నించారు. గజ్వేల్ ఇంచార్జ్‌గా తాను ఏడేళ్లు ఉన్నాను.. దీంతో ఆ సమయంలో సీఎం కేసీఆర్ సహకారంతో ఎన్నో అభివృద్ధి పనులు చేసుకున్నామని వివరించారు. రాష్ట్రంలో భూ అక్రమాలపై ఎలాంటి చర్యలకైనా తాను సిద్ధమని ఈ సందర్భంగా రేవంత్ ప్రభుత్వానికి ఆయన సవాల్ విసిరారు. ప్రభుత్వం మీది.. రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలు, మంత్రి పొంగులేటి సహా, అందరు మంత్రుల అవినీతిని వెలికితీయాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మంచి చేస్తే అభినందిస్తాం.. కృతజ్ఞతలు చెబుతాం.. మాకు నిధులు ఇవ్వకుంటే మాత్రం నిలదీస్తామని ప్రభాకర్ రెడ్డి కుండ బద్దలు కొట్టారు. మల్లన్నసాగర్ నిర్మాణానికి త్యాగం చేసింది తమ దుబ్బాక నియోజకవర్గ ప్రజలని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 14 గ్రామాలు నిండా మునిగాయని.. తమకు నెత్తిమీద నీళ్ళ కుండా ఉన్నా తాగు, సాగు నీళ్ళు మాత్రం రావడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి నుంచి కాలువలు తవ్వుకుని వేరే ప్రాంతాలకు, జిల్లాలకు నీరు తీసుకుంటుంటే తాము మాత్రం చేతులు ముడుచుకొని కూర్చుంటామా ? అని ప్రశ్నించారు. అభివృద్ధి నిధులు బడ్జెట్ సమయంలోనే ప్రతి నియోజకవర్గానికి కేటాయించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఇదే అంశాన్ని అసెంబ్లీలో తమ లాంటి ఎమ్మెల్యేలమంతా నిలదీస్తామని స్పష్టం చేశారు.

# పేదల గుడిసెలు తొలగిస్తే ప్రజా ప్రతిఘటన తప్పదు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ




**హైదరాబాద్, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** మహబూబాబాదు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ స్థలంలో గత మూడేళ్ళుగా వేలాది మంది ఇండ్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుని నివాసముంటున్నారని, వారి గుడిసెలు తొలగిస్తే ప్రజాప్రతిఘటన తప్పదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ హెచ్చరించారు. హైదరాబాద్‌లో విడుదల చేసిన ఒక ప్రకటనలో పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు మంగళవారం జేసీబీలతో గుడిసెలను కూల్చివేసే ప్రయత్నం చేసారని పేర్కొన్నారు. గుడిసెలు తొలగిస్తే ఇక్కడే పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంటామన్న పరిస్థితి ఏర్పడిందిదని, ఈ భూమిలో పేదల గుడిసెలు తొలగించి, పెద్దలకు కట్టబెట్టే కుట్ర జరుగుతున్నదని, ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకుని అక్కడ నివాసముంటున్న పేదలందరికీ పట్టాలిచ్చి, ఇంటి నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 'కురవి గేటు దగ్గర సర్వేనంబర్ 255/1లో 200 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఎక్కువ భాగం ఇప్పటికే అనేకమంది పెత్తందారులు ఆక్రమించి, అమ్ముకునే ప్రయత్నాలు చేసారు. అందులో కేవలం 20 ఎకరాల్లో మాత్రమే పేదలు గుడిసెలు వేసుకుని గత మూడేళ్ళుగా అక్కడే నివాసముంటున్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం 19సార్లు ఈ గుడిసెలు కూల్చివేసే ప్రయత్నం చేసింది. 200 మందిపై అక్రమ కేసులు పెట్టి, జైళ్లకు పంపింది. ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రతిఘటిస్తూ అక్కడే జీవిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రెండు సార్లు వీటిని కూల్చే ప్రయత్నం చేసారు. గుడిసెలను తొలగించి కొంత మంది అనుయాయులకు కట్టబెట్టే కుట్రకు ప్రభుత్వం పూనుకోవడం తగదు. ఈ పేదలకు పట్టాలిచ్చి, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని స్థానిక ఎంఎల్‌ఏ, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా, పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చేటట్లు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీనికి విరుద్ధంగా పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ యంత్రాంగం గుడిసెల తొలగింపుకు పూనుకోవడం చూస్తే, ముఖ్యమంత్రి హామీని కూడా అధికారులు ఖాతరు చేయడంలేనది అర్థమవుతున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ గుడిసెలు తొలగించే ప్రయత్నం చేస్తే తీవ్ర ప్రజాప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని, అలాంటి చర్యలకు పూనుకోవద్దు' అని హెచ్చరించారు.

# కర్ణాటక రాష్ట్ర మంత్రితో రైతు కమిషన్ భేటీ

- కర్ణాటక రాష్టానికి రావాలని ఆహ్వానించిన మంత్రి బోసు రాజు



**హైదరాబాద్, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** హైదరాబాద్ కు వచ్చిన కర్ణాటక రాష్ట్ర మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రి బోసు రాజుతో బేగంపేట టూరిజం ప్లాజాలో రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు భవానీ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఇరు రాష్ట్రాలకు చెందిన మైనర్, మేజర్ ఇరిగేషన్ లపై చర్చించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం మైనర్ ఇరిగేషన్ ను మేజర్ ఇరిగేషన్ తో కలపడం వల్ల.. చెరువులు మరమత్తులు జరగక, కబ్జాలకు గురై భూ గర్భ జలాలు అడుగంటుకు పోయాయని, కమిషన్ ఇప్పటికే మైనర్ ఇరిగేషన్ ను విడదీసి స్థానిక రైతులను నీటి సంఘాలుగా ఏర్పాటు చేసి భూ గర్భ జలాలు పెంపొందింపజేయడానికి తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి ఒక నివేదిక ఇచ్చినట్లు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి మంత్రి బోసు రాజుకు వివరించారు. అదేవిదంగా కర్ణాటక ఇరిగేషన్ మంత్రి బోసు రాజుతో కోదండరెడ్డి భవానీ రెడ్డిలు కలిసి కర్ణాటక రాష్ట్రంలో అమలవుతున్న మైనర్ ఇరిగేషన్ పాలసీపై చర్చించారు. కర్ణాటక మంత్రి బోసు రాజు సమాధానం ఇస్తూ.. తాను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి చర్చిస్తానని, తమ రాష్ట్రానికి వచ్చి మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఒకసారి సందర్శించాలని కోరారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

- రైతులకు ఎమ్మెల్యే వివేక్ సూచన



**మంచిర్యాల, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే వడ్లను అమ్ముకొని మద్దతు ధర పొందాలని కాంగ్రెస్ సీనియర్ నేత, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ సూచించారు. మంగళవారం చెన్నూర్ మండలంలోని ముత్తరావు పల్లె గ్రామంలో పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు- చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే వివేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన ముచ్చటించారు. రైతుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకనే రాష్ట్రంలో రైతులు ఆర్థికంగా బలపడుతున్నారని ఈ సందర్భంగా రైతులు ఎమ్మెలకు వివరించారు. రైతులు అందరికీ 500 బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చొరవతోనే.. మూడు సార్లు సీసీఐ పత్తి కొనుగోళ్ళు నిలిపివేసిన మళ్ళీ ప్రారంభించి రైతుల కష్టాలను దూరం చేశారని కృతజ్ఞతలు తెలిపారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలి

- దళారులను నమ్మి మోసపోవద్దు

**నిజామాబాద్, ఏప్రిల్15 (జనంసాక్షి) :** రైతులు దళారులను నమ్మి మోస పోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద వరి ధాన్యం విక్రయించి పూర్తి మద్దతు ధర పొందాలని మార్కెటింగ్ అధికారులు సూచించారు. తూకాల్లో మోసం జరుగకుండా డిజిటల్ మీటర్లు ఏర్పాటు చేశాం. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యం విక్రయించాలన్నారు. ప్రభుత్వం వరి పంటకు మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకుంటోంది. ధాన్యం డబ్బును బ్యాంకు ఖాతాలో వేయడంతో పాటు తూకాల్లో ఎలాంటి మోసాలు జరుగకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దీనిని అన్నదాతలు అర్థం చేసుకుని ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి. ప్రతీ మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల పంటను తరలించేందుకు అయ్యే ఖర్చును తగ్గిచ్చేందుకు కృషి చేస్తోంది. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా అధికారులు పకడ్బందీ చర్యలు చేపడుతున్నారు. డిజిటల్ తూకం మిషన్, మద్దతు ధరతో పాటు సకాలంలో రైతులకు డబ్బులు అందిస్తున్నారు.ధాన్యం కొనుగోలు చేసేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ధాన్యం కొనుగోలు అమ్మకునేందుకు దళారులను ఆశ్రయించడంతో పాటు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. దీనిని గమనించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు వరి ధాన్యాన్ని పెద్ద ఎత్తున ఐకేపీ కొనుగోలు కేంద్రాలకు చేరుస్తున్నారు. రైతుల వద్ద నుంచి పట్టాదారు పాస్ పుస్తకం, బ్యాంకు పాస్ బుక్, ఆధార్ నంబర్లను సేకరించి తేమ 17 శాతం వరకు ఉంటేనే మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నారు. రైతుల అకౌంట్లలో

# ఎసిబి వలలో అర్బన్ బయోడైవర్సిటీ అధికారి



**హైదరాబాద్, ఏప్రిల్15 (జనంసాక్షి) :** ఎసిబికి మరో తిమింగలంచిక్కింది. లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. శేరిలింగంపల్లి జోనల్ మున్సిపల్ కార్యాలయంలో అర్బన్ బయోడైవర్సిటీ- డిప్యూటీ- డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న శ్రీనివాస్ ఏసీబీ వలకు చిక్కారు. రూ.70 వేలు లంచం తీసుకుంటూ పట్టు-బడ్డారు. శ్రీనివాస్.. చార్మినార్ జోన్ ఇన్‌ఛార్జిగా అదనపు బాధ్యతలు కూడా నిర్వర్తిస్తున్నారు. ఈ క్రమంలో చాంద్రాయణగుట్ట సర్కిల్‌లో అర్బన్ బయో డైవర్సిటీ- వింగ్‌లో రూ. 45 లక్షల మొక్కల కాంట్రాక్ట్‌కు సంబంధించిన బిల్లులను క్లియర్ చేయడానికి కాంట్రాక్టర్ దగ్గర నుంచి శ్రీనివాస్ రూ.2,20,000 లంచం డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా రూ.70,000 లంచం తీసుకుంటు-ండగా ఆయన్ని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టు-కున్నారు.

# ఉపాధి కూలీలకు రక్షణ

- పని క్షేత్రాల్లో మంచినీటి సౌకర్యం



**వరంగల్, ఏప్రిల్15 (జనంసాక్షి) :** జిల్లాలో వేసవిలో తగు జాగ్రత్తలతో ఉపాధిహామీ పనులను చేపడుతున్నారు. పనిప్రదేశాల్లో రక్షణచర్యలు చేస్తున్నారు. పూర్తి రక్షణ చర్యలతో పనులకు హాజరయ్యేలా డీఆర్‌డీవో అధికారులు ప్రణాళికలు తయారు చేశారు. మరోవైపు ఎండల ప్రభావం అధికంగా ఉండడంతో కూలీలు పనిచేసే ప్రాంతాల్లో వసతులు కల్పిస్తున్నారు. నీడతో పాటు మంచినీటి సదుపాయం కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గుర్తించిన పనులను చేపడుతూ స్థానికులకు ఉపాధి కల్పిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా యాసంగి పంటలు ముగియడంతో నెల రోజులుగా గ్రామాల్లో ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఉపాధిహామీ పథకంలో భాగంగా నీటిగుంటలు, ఇంకుడు గుంతలు, మొక్కల పెంపకం, కందకాలు, చెక్‌డ్యాం కాలువల్లో పూడికతీత పనులు ఊటకుంటలు, టేకు నర్సరీలు, కిచెన్ షెడ్‌లు, గడ్డి పెంపకం, పశువుల నీటి తొట్టెలు, పండ్లతోటల పెంపకం, డంపిగ్‌యార్డులు, మరుగుదొడ్ల నిర్మాణం, నీటి నిల్వలకు సంబంధించిన పనులు, ప్రభుత్వ పాఠశాలలో వంటశాలల నిర్మాణాలను చేపడుతారు. కూలీల సంఖ్యను మరింత పెంచేందుకు ఎంపీడీవోలు, ఉపాధిహామీ ఏపీవోలు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పనుల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. జూన్ ముగిసే నాటికి కూలీలకు పని కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందుకోసం అధికారులు ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు గ్రామాల్లో పర్యటిస్తూ పనులను పర్యవేక్షిస్తాయి. జూన్‌నాటికి నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేస్తామని అధికారులు అంటున్నారు. పేదలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంలో కేంద్రం ప్రవేశపెట్టిన జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలకు ఎంతగానో ఉపయోగపడుతోంది.

## రైతులకు గుదిబండగా అప్పులు

- తీర్చలేక నానాయాతన పడుతున్న అన్నదాత



**జగిత్యాల, ఏప్రిల్15 (జనంసాక్షి) :** వ్యవసాయం కోసం రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. ప్రధానంగా పంటపెట్టుబడుల కోసం నేటికీ వడ్డీ వ్యాపారస్థుల దగ్గర అప్పు తీసుకుని అవస్థలు పడుతున్నారు. తీసుకున్న అప్పులకు వడ్డీలు తడిసి మోపెడవుతుంది. ఈ సమస్యలను అధిగమించి రైతుకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు రుణామాఫీ ప్రకటించి మొక్కుబడి తీర్చుకుంటున్నారు. దీంతో సమస్య తాత్కాలిక ఉపశమనం కలిగిస్తోంది తప్ప సమస్యను శాశ్వతంగా దూరం చేయడం లేదు. ఇదే సమయంలో అప్పుల ఊబినుంచి బయటపడడానికి ఆత్మహత్యలను వీరు ఆశ్రయిస్తున్నారు. దీంతో ఆయా రైతుల కుటుంబాలు మరింతగా ఊబిలో చిక్కుకుని పోతున్నాయి. తెలంగాణలో పరిస్థితిని మార్చేలా తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నారు. రైతులకు పెట్టబడతో పాటు రాయితీ విత్తనాలు,ఎరువులు అందుతున్నాయి. అలాగే బీమా సౌకర్యం రాబోతున్నది. ఇకపోతే 24 గంటల ఉచిత కరెంట్ అందుతోంది. సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహకాలు పెంచాలి. అంతేగాకుండా బలవంతంగా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. ఇవన్నీ జాతీయస్థాయిలో జరగాలి. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలుకూడా తెలంగాణ తరహాలో చొరవ తీసుకోవాలి. అప్పుడే మార్పు కనిపిస్తుంది. రైతులకు భరోఎసా దక్కి వ్యవసాయం ముందుకు సాగుతుంది.

తెలంగాణలో రైతుబంధు సాయం అందడంతో ఇప్పుడు వీరిలో కొంత భరోసా పెరిగింది. రైతు ఏ కారణంతో చనిపోయినా ఆ కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడకుండా బీమా పరిహారంలో రూ.5 లక్షలు అందజేస్తారు. గ్రామాల్లోని రైతు సమన్వయ సమితుల సభ్యులు అధికారులకు సహకారం అందిస్తున్నారు. గ్రామాల్లోని రైతులు అధికారులకు పట్టాదారు పాసుపుస్తకాల్లోని వివరాలు, ఆధార్‌కార్డు, నామినీ, ఇతర విషయాలను చెబుతున్నారు.

# అడవిపందుల దాడితో పంటలకు నష్టం



**ఆదిలాబాద్, ఏప్రిల్15 (జనంసాక్షి) :** ఆదిలాబాద్ జిల్లాలో అడవి పందుల బెడద రైతులను కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. చేతికొచ్చే పంటలను పందుల మంద ధ్వంసం చేస్తోంది. ప్రధానంగా మక్కపంటకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. పంటల రక్షణతో పాటు ప్రమాదాలను నివారించడానికి అటవీశాఖ అధికారులు పంటలపై దాడి చేస్తున్న అడవి పందులను కాల్చివేతకు చర్యలు చేపట్టారు. పందుల బారి నుంచి పంటలను కాపాడు కునేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా యాసంగిలో రైతులు వేరుశనగ, శనగ, జొన్న పంటలను సాగు చేస్తున్నారు. చేతికి వచ్చిన పంటలపై అడవి పందులు దాడి చేసి నాశనం చేస్తున్నాయి. ఫలితంగా రైతులు పంటలను నష్టపోతున్నారు. దీంతో రైతులు పంటలకు విద్యుత్తీగలను అమర్చుకుంటుండగా ప్రమాదాలు జరుగుతున్నాయి.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
16 ఏప్రిల్ 2025

# విస్తరణ లొల్లి.. వినిపిస్తోందా ఢిల్లీ

అధిష్టానం ఢిల్లీలో.. మంత్రి పదవులకు పోటీ తెలంగాణలో.. హైకమాండ్ భాష వీరికి సమజైతది కానీ, వీరి ఆక్రోశ భాష్యం హస్తిన పెద్దలకు ఉన్నది ఉన్నట్లు బోధపడేది మాత్రం డౌటే! ఇదిగో తమ త్యాగాల చిట్టా అంటూ మినిస్టర్ పోస్టు నాకంటే నాకేనని డిమాండ్ చేస్తున్నారు. మొదటిసారి అదీ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి మంత్రి మండలిలో మైనారిటీకి చోటు లేని వైనంపై మాత్రం ఎవరూ గొంతెత్తరు, గళం విప్పరు! బీదల వ్యక్తీకరణలో ఎన్టోడిగా పేరొందిన ఎన్టీఆర్, తర్వాత చంద్రబాబు బషీరుద్దీన్ బాబూ ఖాన్ కు, వైయస్సార్ షబ్బీర్ అలీకి, కేసీఆర్ మహమూద్ అలీకి స్పేస్ ఇవ్వడం ద్వారా ముస్లింలకు గుర్తింపు ఇచ్చిన సంగతి కాంగ్రెస్ అధిష్ఠానానికి కానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కానీ తెలియదనుకోలేము.



లీకులు, హింట్ల ప్రకారం ఉగాది సహా ఎన్నో ముహూర్తాలూ కాలగర్భంలో కలిసిపోయాయి. వ్యూహాలు, మర్మాలు ఏవైనా ఏదో ధైర్యం చాలడం లేదనే భావన దీంతో ఎస్టాబ్లిష్ అయింది. కాస్త మరుగున పడిందని అనుకుంటుండగానే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మైకందుకున్నారు. పైకి కార్యకర్తలు, ప్రజలనుద్దేశించిన ఉపన్యాసమే అనిపించినా.. ఆ మెసేజ్ ఎవరికి పోవాలో వారికి పంపించడమే ప్రచ్ఛన్న ఎత్తుగడ! ఆపై ప్రేమ్ సాగర్ రావు (పీఎస్సార్). తదుపరి వివేక్. ఆర్టీడీ మల్ రెడ్డి సూచనతో కూడిన సవాలు! ఇప్పటికే బ్లెస్సింగ్స్ కోరిన వాకిటి. ఇట్లా ఆరు ఖాళీలకు కనీసం ఇరువై మంది ఆశావహులు. వారిలో ఐదారుగురు తగ్గేదేలే బాపతులు.

**మంత్రి పదవంటే బాధ్యత**

మంత్రి పదవి ఎంతటి బాధ్యతగలదంటే రాష్ట్ర ప్రజల జీవితాలతో ముడిపడినంత. ఆ పోస్టును రానురాను ఒక హోదా, దర్పం, అధికారంతో ముడిపెట్టి అంతవరకే పరిమితమన్నట్లుగా చూస్తున్నారు. కులాలు, మతాలు, వర్గాలు, సమతుల్యత కోణానికి ప్రాధాన్యం ఇస్తూ, ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ప్రాంతీయ పార్టీల్లో ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు ఒకరే ఉండడం రివాజైంది. జాతీయ పార్టీల్లో ముఖ్యమంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వేర్వేరు. ఆపై హైకమాండ్ ఒకటి! జాతీయ పార్టీల్లో హైకమాండ్, ప్రాంతీయ పార్టీల్లో ముఖ్యమంత్రి కమ్ పార్టీ అధ్యక్షులదే కంప్లీట్ విచక్షణాధికారం. ఖాళీల కొనసాగింపు, భర్తీ, చేర్పులు, మార్పులు, ఎంపిక కూర్పు వగైరా నేషనల్ పార్టీల్లో అధిష్టానానిదే. ఉంటే ఉండనీ మనకేం కుళ్ళు లేదు. కానీ ఆ అధికారం పేరిట ఇష్టం, చిత్తం మేరకు ఢిల్లీ మెదులుతున్న తీరును తెలంగాణ సమాజం వేయి కళ్ళతో చూస్తోంది. తెలంగాణ రాష్ట్రం అయ్యాక తొలిసారి రూలింగ్ లోకి వచ్చిన జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ కేబినెట్ అంశంలో విచక్షణాధికారాన్ని విపరీతంగా పాటిస్తోంది. ఏకంగా 16 మాసాలు దాటిపోయినా...రాష్ట్ర ప్రయోజనాలకంటే పార్టీ ప్రయోజనాలే పరమావధిగా మంత్రివర్గ విస్తరణ/ పునర్వ్యవస్థీకరణకు పూనుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తోంది. మాటిమాటికీ హస్తినకు పిలిపించుకొని కాలయాపన చేస్తోంది. ఈ వారం ఆ వారం, ఇదిగో ఈ పండుగ, అదిగో ఆ ఎలక్షన్, అసెంబ్లీ సెషన్స్ తర్వాత అంటూ లీకులతో ఊరిస్తోంది. ఇదేదో పూర్తిగా కాంగ్రెస్ పార్టీ ఇంటి మేటరుగా భావిస్తోంది.

**సమర్థించుకుంటే.. చేయాలి డజనుకే డిజైన్**

మన రాష్ట్రంలో అసెంబ్లీ సీట్లు 119 ప్రకారం సీఎంతోపాటు 17 మంది మినిస్టర్లు ఉండొచ్చు. అంటే మొత్తం కేబినెట్ కెపాసిటీ 18. ఇప్పుడు చేపడతారంటున్న విస్తరణ, పునర్వ్యవస్థీకరణలోనూ 6 ఖాళీలకుగాను నాలుగైదింటితోనే సరిపెడితే గనుక అది రాజకీయ వ్యూహమో, భయం లేదా పిరికితనమో లేదా అవేవీ కాకుండా భవిష్యత్తు అవసరాల జాగ్రత్తో ఏదైతేనేం ఖాళీలు సజీవం అన్నమాట. గతానికి భిన్నంగా మైనారిటీల్లో ఒక్కరినైనా ఎంపిక చేయకుండానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్లస్ 11 మంది మంత్రులు 2023 డిసెంబర్ 7న ప్రమాణస్వీకారం చేశారు. ఆ తర్వాత మంత్రి మండలి జోలికి పోలేదు. మొత్తం 54 శాఖలు/విభాగాలకుగాను సీఎం కేటాయించుకున్నవి 5, ఎవరికీ కేటాయించనివి 13 తన వద్దే ఉన్నాయి. భట్టి 3, ఉత్తమ్ 3, పొన్నం 2, కోమటిరెడ్డి 2, సురేఖ 3, సీతక్క 3, దుద్దిళ్ళ 4, పొంగులేటి 3, తుమ్మల 4 (ఒవస్త్రాలు) రాజనర్సింహ 4, జూపల్లి 4 డిపార్టుమెంట్లు చూస్తున్నారు. 4 కోట్ల జనాభా పాలనకు సగటున ఒక్కో అమాత్యులకు (ముఖ్యమంత్రి సహా) 3 శాఖలుంటే మొత్తం 54 శాఖలు బ్యాలెన్స్ అవుతాయి. కానీ సీఎం వద్దే డజన్నర, ఒక మినిస్టర్ వద్ద 5 ఇలా శాఖలు ఓవర్ లోడులా ఉండిపోతున్నాయి. వాటి ఆలనా, పాలనా, సంభాళించడం సజావుగా జరుగుతుందా, ప్రాక్టికల్ గా కుదురుతుందా? ఆ మేరకు పర్యవేక్షణ లోపిస్తే గడిచిన కాలానికి, గడిచే దానికి ఈ ఖాళీల పరంగా బాధ్యత, జవాబు ఎవరిది? లేదూ, అంతా సవ్యంగానే, సమర్థవంతంగానే జరుగుతోంది అని సమర్థించుకుంటే మరి ఆ అరడజను ఖాళీల భర్తీ అనవసరమే అవుతుంది కదా? అలాంటప్పుడు కేబినెట్ కెపాసిటీనే డజనుగా డిసైడ్ చేయాలి! ఆ మేరకు ప్రజాధనమూ దుబారా అవదు. పెద్దల సభ నుంచి ప్రాతినిధ్యం ఉంటుందా

ప్రస్తుతం మంత్రి మండలిలో ఓసీ 7, బీసీ 2, ఎస్సీ 2, ఎస్టీ ఒకరున్నారు. (బీసీంఎస్టీ ఇద్దరు మహిళలు కలిపి) చేపట్టబోయే విస్తరణలో ఎవరు, ఏ వర్గం వారు ఉంటారనేది ప్రమాణస్వీకారానికి కాస్త ముందు తేలిపోయేదే. కాకపోతే, ఇపుడున్న మినిస్టర్లు అందరూ బేసిగ్గా శాసనసభ్యులే. పెద్దల సభ (శాసనమండలి) నుంచి ఒక్కరంటే ఒక్క ప్రాతినిధ్యమూ లేదు. ఒకరిద్దరు ఎమ్మెల్సీలకు మంత్రి పదవులు రావొచ్చని ఊహ. ఆ జాబితాలో ముస్లిం ఉంటారనే నమ్మకం. చూడబోయే విస్తరణ "సంచలన విస్తరణ" అవుతుందా? లేదా అనుకున్న పేర్లతోనే సాదాసీదాగా ఉంటుందా? ఆ వడ్డన ఎపుడోకానీ తినబోతూ రుచులెందుకులే! సీఎం అయ్యాక కొన్నాళ్ళకే ఓ ఇంటర్వ్యూలో రేవంత్ రెడ్డి కోరుకున్నట్టు అపుడే తక్కినవి భర్తీ చేస్తే వ్యవహారం ఇంత జఠిలం అయ్యేది కాదేమో. అన్నట్టూ, ఏ చట్ట సభలోనూ ప్రస్తుతం సభ్యులు అవని ఒకరిని కూడా మంత్రి వర్గంలోకి తీసుకుంటారనే పాయింటు చర్చిస్తున్నప్పుడు కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇన్చార్జి కొండం కరుణ మహేందర్ రెడ్డి (కేకే మహేందర్ రెడ్డి) పేరూ వినిపిస్తుండడం కొసమెరుపు.



ఇల్లెందుల దుర్గాప్రసాద్
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్టు
హైదరాబాద్, 9440850384

# ముద్ర యోజన ప్రయోజనమెంత..?

ముద్ర యోజనతో ప్రయోజనం జరిగింది ఎంత? ఇన్ని పరిశ్రమలు వచ్చాయి! ఎంత మందికి ఉపాధి కలిగింది ఒక్కసారి పరిశీలించినట్లయితే కనీసం ప్రభుత్వం ఆయన్ని అందించిన వారికి సంబంధించిన వివరాలు కనీసం కంపెనీ పేర్లు కూడా లేకుండా ప్రకటనలను జారీ చేయడం జరిగింది. దేశంలోని 12 కంపెనీల ఎసెట్ దాదాపు 30 లక్షల కోట్లు ఉంటుంది. పెద్ద కంపెనీలు ఐదు లక్షల 70 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేర్కొంటారు. చిన్న కంపెనీలే దేశంలో ఒక కోటి 25 లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్లు ఆయన పేర్కొంటారు. మొత్తం ఐదు లక్షల 70 వేల చిన్న కంపెనీలు 12 కోట్ల ఉద్యోగాలు ఇచ్చే అవకాశం ఉందని ఆయన చెప్పారు. ముద్ర యోజన కింద రిజిస్టర్ అయిన వారికి 33 లక్షల కోట్లు రుణమిచ్చినట్లు లెక్కలు చెబుతున్నాయి.




**52 కోట్ల ముద్ర ఖాతాలు**

మొత్తం దేశంలో ముద్ర ఖాతాలు 52 కోట్లు ఉన్నాయి. ఇందులో ఉన్నవారికి ముద్ర యోజన కింద 33 లక్షల కోట్లు పంచారు. నిజానికి ముద్ర యోజన కింద ఎంతమందికి ప్రయోజనం జరిగింది. ఎన్ని ఉద్యోగాలు వచ్చాయి ఎన్ని కంపెనీలు ఓపెన్ చేశారు! అనేదానికి లెక్కపత్రం లేదు! ప్రతి ఏడాది రెండు లక్షల కోట్ల 50 వేల కోట్లు ప్రభుత్వ రంగం నుంచి కేంద్ర ప్రభుత్వానికి లాభం వస్తున్నది. ఒక దిక్కు దేశంలోని 80 కోట్ల మంది పేదలకు 2 లక్షల పదివేల కోట్లు ఖర్చుపెట్టి ఐదు కేజీల ఉచితరేషన్ ఇవ్వడం జరుగుతున్నది.నిజానికి ముద్ర యోజన కింద పంచిన 33 లక్షల కోట్ల ద్వారా పెద్ద కంపెనీలు ప్రభుత్వ రంగంలో వచ్చేవి. వాటి వల్ల ఉద్యోగాల సంఖ్య పెరిగేది పర్మినెంట్ ఉద్యోగాలు లభించేవి. కానీ కేంద్ర ప్రభుత్వం గత 11 ఏళ్ల నుంచి ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసే పనిలో నిమగ్నం అయిపోయింది .ప్రభుత్వ రంగాన్ని అమ్మి , లీజుకు ఇచ్చి 2025 చివరి వరకు ఆరు లక్షల కోట్లు ఆదాయం సాధించాలని పనిలో పడింది.

**ప్రభుత్వ రంగంపై పీఎంకు అక్కసు**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రధాని అయిన నాటి నుంచి ప్రారంభంలో ఒకసారి ప్రభుత్వ రంగం పుట్టిందే చావడానికి అని పేర్కొనడం జరిగింది. ఆయన ఇలా చెప్పారో లేదో అలా బొగ్గు రంగాన్ని , రైల్వేను ఎయిర్వేస్ను ఇలా మొత్తం ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలను బేరానికి పెట్టడం జరిగింది. రైతు లకు ఋణ మాఫీ, ఎమ్మెస్పీ లేదు.

**ఒక్క హామీని అమలు చేయలేదు**

ఏది ఏమైనా కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఒక్క ఇచ్చిన హామీని అమలుపరచలేదు! సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీని మరిచిపోయారు. ధరలు ఆకాశాన్ని అంటి జనం విలవిల లాడుతున్నారు!అసమానతలు దేశంలో దారుణంగా పెరిగిపోయాయి.

**అదానీ , అంబానీ కోసమే పనిచేస్తున్నారు**

ఆదానీ అంబానీ ఇలాంటి పెట్టబడిదారుల కోసం ప్రభుత్వం పని చేస్తున్నది. అనడానికి వందలాది ఉదాహరణలు లేకపోలేదు. ఆదివాసీ ప్రాంతంలోని ఖనిజాలన్నింటిని కూడా ఆదానికి దారాదత్తం చేస్తున్నారు మరోవైపు అడవిని కూడా తెలంగాణ నరికి వేస్తున్నారు పెద్ద ఎత్తున పర్యావరణ విధ్యంసానికి పాల్పడుతున్నారు. దేశం మొత్తం పర్యావరణ విధ్వాంసానికి పెద్ద ఎత్తున పాల్పడుతూనే ఇక్కడ తెలంగాణ మీద పర్యావరణం విధ్వంసం చేస్తున్నారని, బుల్డోజర్ నడుపుతున్నారని, తెలంగాణ సర్కారు మీద ఆరోపణలు చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బుల్డోజర్ నీతిని దేశమంతా అమలు చేస్తున్నారు.

**ముద్ర యోజనపై కాగ్ చూడాలి**

ముద్ర యోజన మీద అందుకు సంబంధించిన వివరాల మీద అసలు ప్రయోజనం ఎవరికి జరిగింది? ఎంత జరిగింది ఎన్ని కంపెనీలు రిజిస్టర్ అయ్యాయి! ఎంత మందికి ఉపాధి కల్పించారు. అనే లెక్కలు కేంద్ర ప్రభుత్వం చెప్పాల్సిన బాధ్యత లేదా ? దీనిపై కాగ్ విచారణ జరపాలి! లెక్కలు బయటికి తీయాలి! ముద్ర యోజన కింద 33 లక్షల కోట్లు పంచినప్పుడు వాటి లెక్కలు కూడా తేల్చాల్సిన బాధ్యత ప్రభుత్వానికి అందుకోసం కాలర్ పట్టి అడగాల్సిన బాధ్యత విపక్ష పార్టీలకు లేదా?



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

## ప్రకృతిని కాపాడుకుందాం

చేయి చేయి కలిపి చెట్లను పెంచాలే
అడవుల్ని పెంచాలే
జంతువులనుంచాలే

నీళ్లన్నీ ఇంకాలే
బావులను పెంచాలే

చెరువులను చెరపవద్దు
చేపలను పెంచాలే
నదులలోకి చెడులొద్దు
పిట్టలూ ఎగరాలే
చెట్ల పైనుండాలే

ప్రకృతిని కాపాడాలే

పక్షులకు ప్రాణం పోయాలే
చప్పుళ్లు తగ్గాలే
శాంతింత పెరగాలే
పొగలన్నీ పోవాలే
సెగలన్నీ తగ్గాలే

మంచి గాలి రావాలే
రోగాలన్నీ పోవాలే
జీవులన్నీ ఉండాలే
జగమంతా మెరువాలే

ఆనందం పొంగాలే
సంతోషం నిండాలే



దేవులపల్లి రమేశ్
నంగునూర్, సిద్దిపేటజిల్లా
9963701294

# తెలంగాణ ప్రజలారా తస్మాత్ జాగ్రత్త!

తెలంగాణలో పార్టీని తిరిగి విస్తరించాలని ఏపీ సీఎం చంద్రబాబు విభజన అనంతరం నుంచే ప్రయత్నిస్తున్నారు. అయితే కేసీఆర్ అధికారంలో ఉన్నంత కాలం అది సాధ్యం కాలేదు. ఓటుకు నోటు వ్యవహారం తర్వాత చంద్రబాబు ఏపీకి తన మకాం మార్చారు. అయితే రాష్ట్రంలో అధికారం మారిన తర్వాత మళ్లీ టీడీపీ తన కార్యక్రమాలను ఇక్కడ మొదలు పెట్టింది. ముందుగా చంద్రబాబు అరెస్టు సందర్భంగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని చూసింది. అది కూడా బెడిసి కొట్టింది. దీంతో అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమే ధ్యేయంగా టీడీపీ పనిచేసింది. అందులో కొంతవరకు సఫలమైంది. ముఖ్యంగా పాత ఉమ్మడి జిల్లాలు ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్గొండ లాంటి చోట్ల కాంగ్రెస్ పార్టీ ఊహించిన దానికంటే ఎక్కువ సీట్లు రావడానికి కారణం అదే.



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చంద్రబాబు సహచరులే. వారిద్దరి మధ్య రాజకీయ విభేదాలు కూడా ఏమీ లేవు. అందుకే రేవంత్ సీఎం కాగానే విభజన సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ వేదికగా ఇద్దరు నేతలు భేటీ అయ్యారు. ఆ సందర్భంగా హైదరాబాద్ నగరమంతా చంద్రబాబు ఫ్లెక్సీలు వెలిశాయి. ఆయన పుట్టిన రోజు సందర్భంగా కూడా నగరంలో టీడీపీ పెద్ద ఎత్తున కార్యక్రమాలను చేసింది. ఇటీవల ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కూడా తెలుగు తమ్ముళ్లు చాలాచోట్ల ఫ్లెక్సీలు కట్టారు. చంద్రబాబు కూడా పదే పదే నాడు నేడు సైబరాబాద్ నిర్మించడం వల్లనే హైదరాబాద్ ఐటీ హబ్‌గా మారిందని, నేను అభివృద్ధి చేయడం వల్లనే తెలంగాణకు హైదరాబాద్ నుంచి గణనీయంగా ఆదాయం వస్తుందన్ని సెల్ఫ డబ్బా ఎక్కడికి పోయినా కొడుతుంటారు. సైబరాబాద్‌ను నిర్మించిన చంద్రబాబు ఐదేళ్ల కాలంలో అమరావతిలో ఏపీకి సెక్రటేరియట్ ఎందుకు నిర్మించలేదు? విశాఖ, విజయవాడ వంటి నగరాలను హైదరాబాద్ వలె ఎందుకు తీర్చిదిద్దలేకపోయారు? అంటే సమాధానం ఉండదు.

చంద్రబాబు ఏపీ సీఎంగా ఉన్నప్పటికీ ఆయన మనసంతా హైదరాబాద్ చుట్టే తిరుగుతుంది. ఎందుకంటే ఆయన రాజకీయ ప్రయోజనాలన్నీ నగరంతోనే ముడిపడి ఉన్నాయి. అలాగే ఆయన సామాజికవర్గం ఆర్థికంగా బలోపేతం కావడానికి చంద్రబాబు ఏం చేశారో ఎవరిని అడిగినా చెబుతారు. అందుకే ఆయన హైదరాబాద్‌ను అంత ఈజీగా వదులుకోలేపోతున్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినట్లే భవిష్యత్తులోనూ అదే జట్టుతో ఇక్కడ అధికారంలోకి రావాలని బీజేపీ కంటే ఎక్కువగా బాబే తలుస్తున్నారు. అదే జరిగితే తెలంగాణ రాష్ట్ర పవర్ తన చేతిలో ఉంటుందనేది ఆయన ఆలోచన. ముఖ్యంగా చంద్రబాబు ఏపీ సీఎం కావడం, కేంద్రంలో మోడీ 3.0 ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా మారడం వంటివి ఆయనకు కలిసి వచ్చాయి. మోడీ దగ్గర ఆయన మాటకు కొంత బలం పెరిగింది. అందుకే కేఆర్‌ఎంబీ ఇప్పుడు బాబు కనుసన్నల్లో పనిచేస్తున్నది. కృష్ణా నదిలో ఏపీ కేటాయింపులకు మించి నీళ్లను వాడుకుంటున్నా ఏమీ చేయలేని స్థితిలో బోర్డు ఉన్నది. తెలంగాణ ప్రభుత్వం నుంచి తగిన స్పందన కూడా లేకుండాపోయింది.

కేసీఆర్ హయాంలో తెలంగాణ వ్యతిరేకులు ఎలా ప్రయోజనం పొందారు అన్నది వేరే విషయం. కానీ రేవంత్ సీఎం అయ్యాక దానికి కొనసాగింపుగానే జరుగుతున్నది. అయితే కేసీఆర్ హయాంలో తెలంగాణలో టీడీపీ రాజకీయాలు చేయలేకపోయింది. నీటి వాటాల విషయంలో పేచీ పెట్టే ప్రయత్నం చేసినా కేసీఆర్ దాన్ని ధీటుగా తిప్పికొట్టగలిగారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి అంత సీన్ లేదు. అటు ఏపీ సీఎం , ఇటు ప్రధాని మోడీల దగ్గర విజ్ఞప్తులే తప్ప నిరసనలు పెద్దగా లేవు. అందుకే బనకచర్ల కట్టుకుంటే తప్పేమీ, సముద్రంలో నీళ్లు వృథా పోతుంటే వాడుకుంటున్నామని బాబు బుకాయిస్తున్నారు. అంతేకాదు కాళేశ్వరం ద్వారా తెలంగాణ ఎంతో మేలు జరగిందంటున్నారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం ఆ ప్రాజెక్టు కూలిపోయినట్టు ప్రచారం చేసి, అందులో నీటిని నిల్వ చేయకుండా చోద్యం చూస్తున్నది. అధికార మార్పు జరిగితే ఎన్ని అపరిష్కృత సమస్యలు పరిష్కారమవుతాయో తెలియదు. కానీ ఎన్ని అనర్థాలు జరుగుతాయో ఈ పదహారు నెలల కాలంలో చూస్తున్నాం. అది ప్రభుత్వ వైఫల్యాల్లోనే కాదు, చంద్రబాబు, బీజేపీల కుట్రల వల్ల తెలంగాణ భవిష్యత్తులో జరగబోయే ప్రమాదాలు కనిపిస్తున్నాయి. కాబట్టి తెలంగాణ ప్రజలారా తస్మాత్ జాగ్రత్త!



ఆసరి రాజు
ఇండిపెండెంట్ జర్నలిస్ట్

# సుప్రీం కోర్టు తీర్పు చారిత్రాత్మకం

**రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులను కొందరు గవర్నర్లు కావాలి అని ఏళ్ళ తరబడి వాటిని ఆమోదించకుండా పెండింగ్‌లో పెడుతూ కాలయాపన చేస్తుండడం ఇటీవలి కాలంలో హెచ్చు మీరుతూనే ఉంది. ముఖ్యంగా 'తమిళనాడు రాష్ట్ర శాసనసభ ఆమోదించి పంపించిన బిల్లులపై గవర్నర్ ఆర్.ఎన్.రవి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఏవిధమైన నిర్ణయాలు తీసుకోకుండా తొక్కిపెడుతున్నాడు' అని తమిళనాడు ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది.**

తన విశేషాధికారాలను ఉపయోగించి ఆ పది బిల్లులు ఆమోదం పొందినట్లుగా ఈ ఏప్రిల్ 8 నాడు స్పష్టమైన తీర్పుని వెల్లడించిన సుప్రీం కోర్టు ఇటీవల 'రాష్ట్రపతికి సైతం నిర్దిష్ట గడువును విధించడం సంచలనం సృష్టించింది' అని చెప్పవచ్చు. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్ రవిపై ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ జె.బి. పార్దివాలా మరియు జస్టిస్ ఆర్.మహాదేవన్ లతో కూడిన ధర్మాసనం ఈ చారిత్రాత్మక తీర్పుని వెలువరించడం విశిష్ట ప్రాధాన్యతను సంతరించుకుంది.

'రాష్ట్రపతి పరిశీలన నిమిత్తం గవర్నర్ బిల్లులను నివేదించిన రోజు నుండి మూడు నెలల్లోగా వాటిపై రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాలి అని, ఒకవేళ మూడు నెలలకు మించి ఆలస్యం అయితే ఆ జాప్యానికి గల సహేతుక కారణాలను రాష్ట్రపతి నమోదు చేసి సంబంధిత రాష్ట్రాలకు ఆ విషయాన్ని నివేదించాలి' అని సుప్రీం కోర్టు తీర్పుని వెలువరించడం శుభపరిణామం. రాష్ట్రపతికి ఇలా మూడు నెలల గడువు విధించడం న్యాయ చరిత్రలో ఇదే తొలిసారి కావడం గమనార్హం.

'ప్రభుత్వం ఆమోదించి పంపించిన బిల్లులపై గవర్నర్ ఆర్. ఎన్.రవి ఏ నిర్ణయం తీసుకోకుండా మూడేళ్లుగా తొక్కిపెట్టడం రాజ్యాంగ విరుద్ధం. శాసనసభ తీర్మానించి పంపించిన బిల్లులను గవర్నర్ గరిష్టంగా నెల రోజులకు మించి పెండింగ్‌లో ఉంచరాదు. మంత్రివర్గ సిఫారసు మేరకు రాష్ట్రపతి పరిశీలనకు పంపాలని భావిస్తే నెల రోజుల్లోనే పంపాలి. ఒకవేళ మంత్రివర్గ సలహాలు, సూచనలకు విరుద్ధంగా సమ్మతిని నిలుపుదల చేయాలి అని గవర్నర్ భావిస్తే ఆ విషయాన్ని తెలుపుతూ గరిష్టంగా మూడు నెలల లోపు బిల్లులను తిప్పి పంపాలి. గవర్నర్ మూడు నెలల కాలపరిమితిని మించిపోతే రాష్ట్ర ప్రభుత్వం మాండమస్ రిట్‌తో సమర్థ కోర్టును ఆశ్రయించవచ్చు. గవర్నర్ తన జాప్యానికి తగిన వివరణ ఇవ్వలేకపోతే రాష్ట్రం కోర్టుల ద్వారా బిల్లుపై త్వరిత నిర్ణయం కోరవచ్చు. పది బిల్లుల విషయంలో గవర్నర్ ఏ రకంగానూ సదుద్దేశ్యంతో వ్యవహరించలేదు. ఆ రకంగా ఆ పది బిల్లులను గవర్నర్ పెండింగ్‌లో పెట్టడం ఏకపక్షం. ఈ తరుణంలో 2023 నవంబర్ 18 నాటి నుండి ఆ పది బిల్లులను గవర్నర్ ఆమోదించినట్లుగా పరిగణించాలి' అని ధర్మాసనం స్పష్టమైన తీర్పుని వెలువరించడం మూలంగా న్యాయం గెలిచి నిలిచింది అని చెప్పవచ్చు.



తీర్పు కాపీని సుప్రీం కోర్టు వెబ్సైట్ లోను పొందుపరచగానే తమిళనాడు ప్రభుత్వం గవర్నర్, రాష్ట్రపతి ఆమోదం లేకుండానే పది చట్టాలను గెజిట్‌లో నోటిఫై చేయడం చకచకా జరిగిపోయాయి. ఇలా గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన చట్టాల్లో చాలా చట్టాలు ప్రభుత్వ ఆధ్వర్యంలోని విశ్వవిద్యాలయాలలో వైస్ ఛాన్సలర్ల నియామకాలకు సంబంధించినవి ఉన్నాయి. గతంలో గవర్నర్ – ఛాన్సలర్‌కు ఉన్న అధికారాలను రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేశాయి. ఈ గెజిట్ మూలంగా ఇకపై రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు ముఖ్యమంత్రి ఛాన్సలర్ గాను వ్యవహరించనున్నారు. ఇలా గవర్నర్, రాష్ట్రపతి సంతకం లేకుండా సుప్రీంకోర్టు తీర్పుతో అమలులోకి వచ్చిన మొదటి చట్టాలుగా ఈ చట్టాలు దేశంలో సరికొత్త చరిత్రని సృష్టించడం విశిష్ట ప్రాధాన్యతని సంతరించుకున్నాయి. 'డి.ఎం.కె అంటే చరిత్ర సృష్టించడం అని, ఇది దేశంలోని అన్ని రాష్ట్రాల విజయం' అని తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ వ్యాఖ్యానించడాన్ని 'డి.ఎం.కె ప్రభుత్వం సాధించిన అతి పెద్ద విజయం'గా అభివర్ణించవచ్చు.



'ఏ బిల్లు విషయంలోనూ గవర్నర్లకు వీటో అధికారాలు లేవు. అదే ప్రమాణాన్ని రాష్ట్రపతికి వర్తింపజేయడానికి మాకు ఏవిధమైన కారణాలు కనిపించడం లేవు. రాజ్యాంగం అంతటా కన్పించే ఈ ప్రామాణిక సూత్రానికి రాష్ట్రపతి ఏమాత్రం మినహాయింపు కానేకాదు. అటువంటి అదుపులేని అధికారాలు ఈ రెండు రాజ్యాంగ పదవుల్లో ఏ ఒక్క దానికి ఉండరాదు' అని ధర్మాసనం తన తీర్పులో స్పష్టంగా పేర్కొనడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. ఈ రకంగా 'ధర్మాసనం వ్యాఖ్యలు సమతా భావనకు ప్రతీకగా నిలిచాయి' అని నిస్సందేహంగా చెప్పవచ్చు.

'ఒకవేళ ఏదైనా ఒక బిల్లు రాజ్యాంగ విరుద్ధంగా ఉంది అని రాష్ట్రపతి భావిస్తే ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా సుప్రీం కోర్టు సలహా తీసుకోవచ్చు. అలాగే గవర్నర్లు పంపే బిల్లులపై నిర్దేశిత గడువులోగా రాష్ట్రపతి ఏవిధమైన చర్య తీసుకోకపోతే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కోర్టులను ఆశ్రయించి రాష్ట్రపతికి వ్యతిరేక రిట్ ఆఫ్ మాండమస్ జారీ చేయాల్సిందిగా కోరుతూ రిట్ పిటిషన్లు దాఖలు చేయవచ్చు. బిల్లులను ఎక్కువకాలం ఆమోదించకుండా పెండింగ్ లో పెడితే న్యాయ సమీక్షలో భాగంగా కోర్టులు ఆ బిల్లుల నిలుపుదలకు గల కారణాలను పరిశీలించవచ్చు' అని ధర్మాసనం చాలా స్పష్టంగా పేర్కొనడం గమనించవచ్చు. 'రాజ్యాంగపరమైన అంశాలు ఇమిడి ఉన్న బిల్లులు, రాష్ట్రపతి ఆమోదం అవసరం ఉన్న బిల్లుల విషయంలో వాటిని శాసనసభలో ప్రవేశపెట్టడానికి ముందే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు చేయాలి. తద్వారా కేంద్ర – రాష్ట్రాల మధ్య ఘర్షణ వాతావరణం తగ్గి రాబోవు అడ్డంకులను కూడా ముందుగానే నిరోధించవచ్చు' అని ధర్మాసనం దూరదృష్టితో వ్యవహరించడం నిజంగా ప్రశంసనీయం.

గవర్నర్లు బిల్లులను రాష్ట్రపతికి పంపించే విషయంలో రాష్ట్రాలకు ఉన్న శాసన అధికారాలకు ఏమాత్రం విఘాతం కలగకుండా జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం తప్పకుండా ఉంది. గవర్నర్లు రాజ్యాంగ పరిరక్షకులుగా వ్యవహరించాలే తప్ప అధికారంలో ఉన్న ఏ పార్టీకి ఏవిధంగాను విధేయులుగా వ్యవహరించకూడదు. రాష్ట్ర శాసనసభల ఆమోదం పొందిన బిల్లులను ఎటూ తేల్చకుండా వాటి విషయంలో గవర్నర్లు నాన్చివేత ధోరణిని అవలంభించడం ఏమాత్రం సహేతుకం కాదు. నిజానికి ఆయా గవర్నర్లు కావాలని సమస్యలు సృష్టించకుండా ప్రజాస్వామికంగా వ్యవహరిస్తే ఏవిధమైన సమస్యలు ఉత్పన్న కానేకావు. పైగా ప్రభుత్వాలు కోర్టులకు రావలసిన అవసరం ఎంతమాత్రం ఉండదు అని నిస్సందేహంగా చెప్పవచ్చు. అందువలన ఇకనైననూ ఆయా గవర్నర్లు తమ తమ రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామిక దృక్పథంతో రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాల్సిన తక్షణ కర్తవ్యం ఎంతైనా ఉంది. అంతిమంగా బిల్లుల ఆమోదానికి నిర్దిష్ట గడువుని విధించిన ఈ సుప్రీం కోర్టు తీర్పు 'అన్యాయ రాజకీయాలకు సమాధి కడుతూ న్యాయానికి సజీవ మలుపుగా నిలుస్తుంది'అని చెప్పవచ్చు.



జె.జె.సి.పి. బాబూరావు
రీసెర్చ్ స్కాలర్
సెల్: 94933 19690

# భూ భారతిపై 17 నుంచి విజ్ఞప్తుల స్వీకరణ



- కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 15 (జనం సాక్షి) :** భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పనకు, రెవిన్యూ గ్రామాల్లో 17వ తేదీ నుంచి రెవిన్యూ టీం లు సందర్శించి ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు.మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో తాసిల్దారులు ఆర్ ఐ లతో సమావేశం నిర్వహించి భూ భారతి చట్టాన్ని అమలు పైలెట్ ప్రాజెక్టుగా మొట్టమొదటిసారిగా జిల్లాలో ని మద్దూరు మండలాన్ని ఎంపిక చేసిందని అన్నారు. ఈ మండలంలోభూనిర్వాసితులు వారి సమస్యలను తీర్చుటకు రెవెన్యూ సిబ్బందికి ప్రతి ఒక్కరు భూములకు సంబంధించిన దస్తావేజులు అన్ని డాక్యుమెంట్లు తమ వెంట ఉంచుకోవాలని తెలిపారు.17వ తేదీ నుంచి రెవిన్యూ టీం లు ప్రజల నుండి స్వీకరించిన విజ్ఞప్తులపై గ్రామ సదస్సులను నిర్వహించి భూ భారతి చట్టం ప్రకారం అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈనెల 17న మద్దూరు మండలానికి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరై చట్టాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ బెన్ శాలం, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత గంగ్వార్, ఆర్.డి.ఓ. రాంచందర్, తాసిల్దార్, ఆర్ఐలు పాల్గొన్నారు.

# మౌలిక మార్పులు కోసమే ఓబీసీ మహిళా ఉద్యమాలు

- సామాజిక తత్వవేత్త బిఎస్ రాములు

**హైదరాబాద్, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** రాజ్యాంగంలో మహిళా రిజర్వేషన్లు చేర్చిన సందర్భంగా ఓబీసీ మహిళలకు అందులో ప్రాతినిధ్యం కల్పించాలని ఓబీసీ మహిళా సెంట్రల్ కమిటీ, అనుబంధ సంఘాలతో పెద్ద ఎత్తున మహా సభ నిర్వహించడం సంతతోష దాయకం అని, తన పూర్తి మద్దతు ఉంటుందని సామాజిక తత్వవేత్త తొలి బీసీ కమిషన్ చైర్మన్ బి ఎస్ రాములు అన్నారు. త్వరలో జరిపే ఓబీసీ మహిళా మహాసభకు ముఖ్య అతిథిగా ఆహ్వానించిన సందర్భంగా ఉద్యమం ఎలా శాంతి యుతంగా నిర్వహించాలని ఆయన వివరించారు. దేశవ్యాప్తంగా జనాభా గణన చేయాలని, పార్లమెంటు అసెంబ్లీ సీట్లను నాలుగు రెట్లు పెంచాలని, బీసీ మహిళలకు డబుల్ బెడ్రూం ఇల్లు, ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని బిఎస్ రాములు ఈ సందర్భంగా కోరారు. ఓబీసీ మహిళా సెంట్రల్ కమిటీ అధ్యక్షులు యం భాగ్య లక్ష్మితో మాట్లాడుతూ ఆయన ఇంకా ఇలా అన్నారు. "ఇటీవలి కాలంలో రాజకీయాలలో ఆర్థిక వాదం, లౌకిక వాదం, సామ్యవాదం, జీతం భత్యాలు కూలీలు, పెరుగుదల, దున్నే వారికి భూమి, నిరుద్యోగం. ఉద్యోగ భద్రత మొదలైన సిద్దాంతాల పునాది పై ఆధారపడిన పార్టీలు రాజకీయాల్లో పూర్తిగా వెనకబడిపోయాయి. వారి అనైక్యత , అల్ప సంతోషి త్వం. సెల్ఫ్ సెంటర్ వ్యవహారం దీర్ఘకాలిక సమాజ పరిణామాన్ని కుంటు పరిచాయి. ఈ కారణాల వల్ల మధ్యే వాదులు, సామ్యవాదులు, ఆర్థిక, కార్మిక, కర్షక, నిరుద్యోగ, విద్యార్థి వాదులు లౌకిక వాదులు మొదలైన వారి స్థానంలో సాంస్కృతిక వాదం, మత వాదం, కుహనా జాతీయ వాదం, కుహనా దేశభక్తి వాదం ముందుకు వచ్చాయి. ఆ ప్రచారం విరివిగా చేస్తూ ఈవియంల టాంపరింగ్‌తో నిజంగా ప్రజలు వోటు వేయడం వల్లనే గెలవడం జరుగుతున్నదని నమ్మే విధానం ఉన్నది. దేశాన్ని, బ్యాంకులను అరచేత చిక్కించుకున్న మార్వాడీలు, గపజరాతీలు, బ్రాహ్మణులు, స్వావలంబనకు ప్రాధాన్యత లేని రాజకీయ, సాంస్కృతిక, మత తత్వ భావజాల ఉద్యమాలను నడుపుతున్నారు. ఈ దశలో బహుజన ఐక్యత అనేది కేవలం సామాజిక నినాదం, రాజకీయ నినాదంగా, భౌతిక శక్తిగా మలుపు తిరగలేక పోతున్నాయి. భారతీయ సాంస్కృతిక వాదంలో ప్రాచీన, ఆర్వాచీన శూద్ర , అతి శూద్ర, ఆదివాసి మూలాలు సాంస్కృతిక వాదాలు సమైక్యంగా ముందుకు సాగడం అవసరం. అనగా మెజారిటీ హిందువులు, మైనారిటీ హిందువులు, వారి వారి సంస్కృతులు, ప్రయోజనాలు వేరు వేరు అని పోలరైజేషన్ ఉద్యమాలు సుదీర్ఘంగా ఆరెస్సెస్ వలెనే పలు సంస్థల నిర్మాణం, కేంద్రీకృత నాయకత్వం తో సాగాలి. జనతా పార్టీ, జనతా దళ్, ప్రయోగాలు, యుపియే ప్రయోగాలు విఫలమయ్యాయి. ఇండియా ప్రయోగం ప్రారంభం లోనే అడ్డంకులు . అందువల్ల భారత రాజకీయాలు మలుపు తిప్పడానికి, సంపద ఉత్పత్తి, పంపిణీ, సామాజిక సమానత్వం పెరగడానికి సాంస్కృతిక ఉద్యమం తోపాటు, బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు అనే ఏకైక నినాదంతో ముందుకు సాగడం అవసరం. ఎవరికీ నష్టం లేకుండా అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కోసం చైనాలో వలె, ఆస్ట్రేలియాలో వలె, రష్యా, అమెరికా, బ్రిటన్ లలో వలె పార్లమెంటు సీటు , శాసన సభ సీట్లు పెంచుకోవాలి. ఈ దేశాల దామాషా ప్రకారం ఐతే చైనాలో 2980 మంది పార్ల మెంటు సభ్యులున్నారు. మన పార్లమెంటు సభ్యులు రాజ్యం సభతో కలిపి 3200 వరకు ఉండడం అవసరం. అలాగే శాసన సభ సీట్లు నాలుగు రెట్లు పెంచుకోవడం అవసరం. సాంస్కృతిక ఉద్యమం ద్వారా ఈ ప్రచారం జరగాలి. రాజకీయ పార్టీలు ఏకగ్రీవ. ఆమోదానికి చేరుకోవాలి. సాంస్కృతిక ఉద్యమం మన బీసీ మహిళలే ముందుండి నడపాలి. అందువల్ల బీసీ మహిళలే సాధికారికత ఉద్యమాలు సాంస్కృతి కఉద్యమంగా సాగాలి. ఇదీ ప్రాసెస్ అని భవిష్యత్ ఉద్యమాలలో ఓబీసీ మహిళలదే ప్రధాన పాత్ర అని పేర్కొన్నారు.




# జర్నలిస్ట్ రాపోలు లింగస్వామికి ఉగాది పురస్కారం



**చంపాపేట్, ఏప్రిల్ 15 (జనం సాక్షి) :** తెలుగు జర్నలిస్ట్ ల సంక్షేమ సంఘం ప్రతి సంవత్సరం ఉగాది పురస్కారాలను పలు విభాగలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జర్నలిస్ట్ లకు అవార్డుల ప్రదానం చేస్తుంది. (2024-2025)సంవత్సరానికి గాను ఈ అవార్డుల జాభితాను టి జె ఎస్ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు తాజాగా ప్రకటించారు. ఈ సంవత్సరానికి గాను రెండు తెలుగు రాష్ట్రాల్లో అర్హులైన పలువురు జర్నలిస్టుల 100 మంది పేర్లను ప్రకటించగా తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కు చెందిన జర్నలిస్ట్, సామాజిక కార్యకర్త రాపోలు లింగస్వామిని మనవీయ కోణాన్ని ఆవిష్కరించిన జర్నలిస్ట్ గా ఎంపిక అవ్వడం జరిగింది. విజయవాడ లో తుమ్మలపల్లి కలక్షేత్రంలో తెలుగు జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉగాది పురస్కారం ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి నూతలపాటి వెంకటరమణ (మాజీ) హాజరై నిర్వాహకులతో కలిసి రాపోలు లింగస్వామికి ఉగాది పురస్కారం, ప్రశంశ పత్రం, 5000 రివార్డు, శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలువలరో కూడిన పాత్రికేయులకు సమాజంలో ఎల్లప్పుడూ గౌరవం ఉంటుందన్నారు.అప్పట్లో తాను కూడా పాత్రికేయు రంగంలో పనిచేసిన అనుభవాలతో కూడిన జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.పాత్రికేయ రంగంపై ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలల్లో విలువలతో కూడిన ఉత్తమ జర్నలిస్ట్ లకు ఉగాది పురస్కారంతో సత్కరించిన తెలుగు జర్నలిస్ట్ ల సంక్షేమ సంఘం భవిష్యత్లో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాక్షించారు. సామాన్య మధ్య తరగతి కుటుంబం లో పుట్టిన రాపోలు లింగస్వామి హైదరాబాద్‌లో జర్నలిస్ట్ గా పని చేస్తూనే ఆర్ టి ఐ, సామజిక కార్యకర్తగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడం సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు తన వంతు నిరంతరం కృషికి ఫలితంగా గతంలో పలు అవార్డులు, ప్రముఖుల నుండి ప్రశంసలు, సమాజంలో తన కంటూ ఒక ప్రత్యేకత ను చాటుకుంటున్న రాపోలు లింగస్వామి కి తాజగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉత్తమ జర్నలిస్ట్ ల జాభితాలో మానవీయ కొణాన్ని ఆవిష్కరించిన జర్నలిస్ట్ గా ఉగాది పురస్కారం ను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి నూతలపాటి వెంకటరమణ (మాజీ)చేతుల మీదుగా అందుకోవడం తో అతని సేవలను గుర్తు చేస్తూ పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు.

# దూకుడుగా "మోటార్ ఫ్రీ టాప్" డ్రైవ్

- మొదటి రోజే 64 ఇల్లీగల్ మోటార్లు స్వాధీనం..
- 84మందికి పెనాల్టీ విధింపు
- నీటి సరఫరా సమయంలో మాదాపూర్‌లో పర్యటించిన జలమండలి ఎండీ

**హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** నగరంలో అక్రమ మోటార్ వాడకాన్ని అరికట్టడానికి.. నీటి వృథాను నివారించడానికి జలమండలి మోటార్ ఫ్రీ టాప్ డ్రైవ్‌ను ప్రారంభం అయింది. ప్రధానంగాలో ప్రెజర్ ఉన్న ప్రాంతాలు మోటార్ల వాడకం ఎక్కువగా ఉన్న కాలనీలలో ఈ డ్రైవ్‌లో బాగంగా ఎండీ నుంచి క్షేత్రస్థాయిలో సిబ్బందితో కలిసి పాల్గొని కొన్ని ప్రాంతాల్లో మోటార్లు సీజ్ చేశారు. ఈ నేపథ్యంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి విజిలెన్స్, స్థానిక అధికారులతో కలిసి మాదాపూర్ లోని కాకతీయ హిల్స్ లో నీటి సరఫరా సమయంలో పర్యటించి తనిఖీలు నిర్వహించారు. కొంతమంది అపార్ట్మెంట్ వాసులతో ముచ్చటించిన ఎండీ దాదాపు 150 కిలో మీటర్ల నుంచి పెద్ద పంపులు, భారీ పైపుల ద్వారా నగర పౌరులకు జలమండలి నీటి సరఫరా చేస్తోందని.. వెయ్యి లీటర్లకు శుద్ధి చెయ్యడానికి రూ. 50 వరకు ఖర్చు చేసి తాగునీరు సరఫరా చేస్తున్నామని, అలాంటి నీటిని మొక్కలకు, ఫ్లోర్, వాహనాలను కడగడానికి వినియోగించకూడదని అన్నారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ... జలమండలి సుదూర ప్రాంతాల నుంచి నీటిని శుద్ధి చేసి సరఫరా చేస్తోందని, కాబట్టి.. నీటిని వృథా చేయకుండా వాటిని తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించాలని కోరారు. ఇప్పటికే నగరంలో భూగర్భ జలాలు అడుగంటిపోగా కొన్ని ప్రాంతాల్లో ట్యాంకర్లకు డిమాండ్ పెరిగిందని అన్నారు. రానున్నరోజులలో నీటికి ఇబ్బంది అయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు తాగునీటికై సరఫరా చేసే శుద్ధమైన నీటిని గార్డెనింగ్, నిర్మాణం తదితర అవసారకు వృధా చేయకూడని విజ్ఞప్తి చేసారు. నల్లలకు మోటార్లు బిగించి నీటిని తోడితే మిగితా వినియోగదారులకు లో ప్రెషర్ తో నీటి సరఫరా కావడంతో ఇబ్బంది పడుతున్నారని వివరించారు. అలాగే నీటి సరఫరా అవరాలకు సరిపోక ట్యాంకర్ బుక్ చేస్తున్నారని.. దీంతో ట్యాంకర్ డిమాండ్ పెరుగుతున్నట్లు చెప్పారు. అందుకే ఈ డ్రైవ్ చేపట్టినట్టు ఈ సందర్బంగా వెల్లడించారు. ఈ డ్రైవ్ జలమండలి పరిధిలోని అన్ని డివిజన్ ప్రాంతాల్లో నిర్వహిస్తామని.. ఈడీ డైరెక్టర్ నుంచి కిందిస్థాయి లైన్ మెన్ వరకు పాల్గొని అక్రమ మోటార్లు ను సీజ్ చేసి నీటి వృథా అరికట్టాలని సూచించారు. అంతకు ముందు ప్రాంతంలోని అపార్ట్మెంట్ వాసులు జలమండలి పైపులైనుకు నేరుగా విద్యుత్ మోటార్లు బిగించి నీటిని అక్రమంగా తోడుతున్న వినియోగదారులను గుర్తించి జలమండలి విజిలెన్స్ సిబ్బంది మోటార్లు సీజ్ చేసారు. మోటార్ ఫ్రీ టాప్ డ్రైవ్ లో మొదటి రోజు ఇప్పటివరకు అన్ని డివిజన్ లలో కలిపి మొత్తం 64 మోటార్లను సీజ్ చేయగా 84 మంది వినియోగదారులకు అక్రమంగా మోటార్లు ఉపయోగించినందుకు.. నీటి వృథా చేసినందుకు పెనాల్టీ విధించారు. అత్యధికంగా ఓ అండ్ ఎమ్ డివిజన్ లో 6 ఎస్ఆర్ నగర్ పరిధిలో 25 మోటార్లు సీజ్ చేసి పెనాల్టీ వేశారు.



## ఫ్లిప్‌కార్ట్ భాగస్వామ్యంతో ఏఐ-ఆధారిత ల్యాప్‌టాప్ విడుదల

**ఖైరతాబాద్, ఏప్రిల్ 15 (జనం సాక్షి) :** భారత్‌లో తన ఏఐ-ఆధారిత ఎక్స్‌పర్ట్‌బుక్ పి-సిరీస్ ల్యాప్ టాప్‌లను ఫ్లిప్ కార్ట్ భాగస్వామ్యంతో విడుదల చేస్తున్నట్లు అసూస్ ఏపీఏసీ కమర్షియల్ పీసీ బిజి నెస్ అధిపతి, వైస్ ప్రెసిడెంట్ మిస్టర్ రెక్స్ లీమా మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రక టనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ ల్యాప్‌టాప్ లు అధిక పనితీరు, అధిక మన్నిక, గొ ప్ప బ్యాటరీ బ్యాకప్, ఎంటర్‌ప్రైజ్-గ్రేడ్ భద్రత, స ర్వీస్ మద్దతుతో నడిచే వ్యాపార నిపుణుల కోసం రూపొందించ బడ్డాయన్నారు. ఫ్లిప్‌కార్ట్ సీనియర్ డైరెక్టర్ సుజిత్ అగాషే మాట్లాడుతూ ఈ ల్యాప్‌టా ప్ ఫ్లిప్‌కార్ట్, ఫ్లిప్‌కార్ట్ మినిట్స్‌లో అందుబాటులో ఉంటుందన్నారు. ఫ్లిప్‌కార్ట్ ప్రతినిధులు ఆదిత్య మన్నురియా, సుజిత్ అగాషే, ఆసుస్ ప్రతినిధులు దినేష్ శర్మ, రెక్స్ లీ, ఎరిక్ ఔ, ఇంటెల్ ప్రతినిధులు రాహుల్ మల్హోత్రా, కరణ్ బావా పాల్గొన్నారు.




## దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దు



**బెజ్జంకి, ఏప్రిల్ 15 (జనం సాక్షి) :** మండల కేంద్రంలో మంగళవారం వడ్లూర్,గూడెం గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు శరత్ రావు తో కలిసి ధాన్యం కొనుగోలు సెంటర్ లను బెజ్జంకి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ ప్రారంభించారు.అనంతరం పులి కృష్ణ మాట్లాడుతూ దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులు వరి ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధర క్వింటాలకు 2320 రూపాయలు పొందాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు సంతోష్, నరేష్, కుమార్, రాజు, మాజీ సర్పంచ్ ద్యావ శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్,రమేష్,షాదిక్, రైతులు పాల్గొన్నారు.

# సంపన్నులతో సమానంగా సన్న బియ్యం పంపిణీ

- జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 15 (జనం సాక్షి) :** పేదల ఆకలి తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు సంపన్నులతో సమానంగా సన్న బియ్యాన్ని అందజేస్తోందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు.మంగళవారం కేటిదొడ్డి మండలం మల్లాపురం గ్రామంలో లబ్దిదారుడు సురేష్ నాయక్ కుటుంబ సభ్యులతో గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ స్వయంగా సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లబ్ధిదారుడి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని పేర్కొన్నారు. పేద ప్రజలు ఆకలితో బాధపడకుండా పోషకాహారాన్ని పొందాలన్నదే ఈ పథక ప్రధాన ఉద్దేశమని అన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యాన్ని లబ్ధిదారులు వినియోగించుకోవాలన్నారు. సన్నబియ్యం లబ్ధిదారులు మాట్లాడుతూ తమ ఇంటికి కలెక్టర్, అధికారులు భోజనానికి రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.సన్న బియ్యం పథకం ద్వారా రుచికరమైన భోజనం చేస్తున్నామని అధిక డబ్బులు వెచ్చించి బియ్యాన్ని బయట కొనుగోలు చేయకుండా ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని లబ్ధిదారుడు తెలిపారు. అనంతరం కలెక్టర్,శాసన సభ్యులు గ్రామస్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,గద్వాల మార్కెట్ యార్డు చైర్మన్ నల్ల హనుమంతు తహసీల్దార్ హరికృష్ణ,అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## క్రీడాకారులకు పుల్లెల గోపీచంద్ అభినందనలు



**మల్కాజిగిరి, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** జాతీయ వెటరన్ బాడ్మింటన్ క్రీడా పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ కార్యదర్శి, భారత్ బ్యాట్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ మంగళవారం అభినందించారు. గచ్చిబౌలిలోని పుల్లెల గోపీచంద్ బ్యాట్మింటన్ అకాడమీలో మార్చి 16 నుండి 23 గోవాలో జరిగిన నేషనల్ మాస్టర్స్ బ్యాట్మింటన్ టోర్నమెంట్ లో మెడల్స్ సాధించిన క్రీడాకారులను బాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ జాయింట్ సెక్రెటరీ యువిఎన్ బాబు, కోశాధికారి కానూరు వంశీధర్ ఆధ్వర్యంలో క్రీడాకారులను ఘనంగా సత్కరించి అభినందించారు. ఏవీఎస్ మూర్తి 60 ప్లస్ డబుల్స్ క్యాటగిరిలో బంగారు పతకం మరియు 60 ప్లస్ సింగిల్స్‌లో రజితం, 60 ప్లస్ మిక్స్ డబుల్స్‌లో కాంశ్య పతకాలు సాధించాడు. ఎస్ అప్పారావు 35 మిక్సడ్ డబుల్స్ కేటగిరిలో కాంశ్య పతకం సాధించాడు.ప్రభినో 35 ప్లస్ ఉమెన్స్ డబుల్స్ క్యాటగిరి లో రజితం మరియు మిక్స్డ్ డబుల్స్‌లో కాంశ్య పతకాలు సాధించారు. కమలాకర్ రావు 55 ప్లస్ మిక్సడబుల్స్ క్యాటగిరి లో కాంశ్య పతకం సాధించాడు.రాజలింగం 75 ప్లస్ సింగిల్స్ క్యాటగిరిలో కాంశ్య పతకం సాధించారు. నర్సయ్య 75 ప్లస్ డబుల్స్ క్యాటగిరి లో కాంశ్య పతకం సాధించారు.ఈ సందర్భంగా పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ, క్రీడా పోటీలు క్రీడా స్పూర్తిని పెంపొందించడంతొ పాటు పేరు ప్రఖ్యాతలు అందుతాయని వీరందరూ అంతర్జాతీయ బాడ్మింటన్ పోటీలలో కూడా పాల్గొని మన దేశానికీ పతకాలు సాధించాలని దానికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

# సంఘటితం అవుదాం - రాజ్యాధికారాన్ని సాధిద్దాం

- బీసీల రాజకీయ చైతన్య మార్పు కోసమే మాస్
- మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావం
- కటకం నర్సింగరావు

**హయత్ నగర్, ఏప్రిల్ 15 (జనం సాక్షి) :** నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో బీసీల రాజకీయ చైతన్య మార్పు కోసమే "మన ఆలోచన సాధన సమితి" ఆవిర్భావ సభ ను గడ్డం నరసింహ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి మేధావులు, ఉద్యమ నేతలు, విద్యావంతులు, వివిధ కుల సంఘాలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరైనారు. ఈ సందర్భంగా కటకం నరసింహారావు మాట్లాడుతూ "ఆలోచనే చైతన్యం, చైతన్యమే ఆయుధం, రాజ్యాధికారమే లక్ష్యంగా" మన ఆలోచన సాధన సమితి ఆవిర్భవించిందని అన్నారు. గత 40 సంవత్సరాల నుండి సామాజిక, ఆర్థిక, సాంఘిక, ఉద్యమాల ద్వారా నా ఆలోచన అంకురార్పణ కు నాంది అని అన్నారు. గ్రామీణ స్థాయిలో బీసీలను చైతన్య పరచడమే లక్ష్యంగా మన ఆలోచన సాధన సమితి పనిచేస్తుందని అన్నారు. స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు అయినప్పటికీ ఉత్పత్తి సేవ కులాలు, కులవృత్తులుగానే మిగడంతో వారి జీవితాలు ప్రశ్నార్థకంగా మిగిలాయని వారు అన్నారు. రాజ్యాధికారం సిద్ధిస్తేనే సమాజంలో సగ భాగానికి పైగా ఉన్న బీసీ కులాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. భారతీయ సమాజంలో కులం ఒక సత్యం, కులాల సమూహమే భారతదేశము అని అన్నారు. ఆచారాలు సాంప్రదాయాలు ఉత్పత్తి, వృత్తి సేవలు మొదలైన వాటితో కులం గుర్తింపు పొందింది అని అన్నారు. వందల సంవత్సరాల సామాజిక చరిత్రలు అనేక మార్పుల తర్వాత కూడా కులం పునాదులు నేటికు చెక్కు చెదరలేదు సరి కదా మరింత బలపడుతున్నాయి. ఈ క్రమంలో ఆధిపత్య కులాలు ఉత్పత్తి సేవ కులాలను అణగదొక్కుతూ ముందుకు సాగుతున్నాయి. ఫలితంగా వృత్తి కులాలు అన్ని రంగాల్లో వెనకబడుతూ వస్తున్నాయని అన్నారు. మన మందరం పిడికిలి బిగిద్దాం. ఆ పిడికిలి పోరాటానికి, విప్లవానికి, రాజ్యాధికార సాధన కోసం ఒక చిహ్నం అని అన్నారు. భవిష్యత్తు సమ సమాజ నిర్మాణం కోసం, సమాజ హితం కోసం, రాజ్యాధికార సాధన కోసం మనమందరం చేయి చేయి కలిపి మన ఆలోచన సాధన సమితి ద్వారా రాజ్యాధికారాన్ని సాధిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గడ్డం నరసింహ గౌడ్ మాట్లాడుతూ "బీసీలం సంఘటితమవుదాం రాజ్యాధికారాన్ని సాధిద్దాం" అని అన్నారు. రాజ్యాంగం రచించినప్పుడు శాస్త్రవేత్తల ప్రకారం కులం పునాదుల మీద సంఘములో సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ వెనుకబడిన కులాల సమూహం అని చెప్పారు. ఈ తరుణంగా మన ఆలోచన సాధన సమితి ద్వారా బీసీల చైతన్య స్ఫూర్తి కి దిక్సూచిలా పనిచేస్తున్నాయని భావిస్తున్నానని అన్నారు. బీసీలం అందరం ఆత్మ న్యూన్యత భావం వదిలి అందరం ఏకమై రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ జర్నలిస్టు సిరిమల్ల వెంకటనారాయణ, ఆర్టీసీ జాక్ మాజీ చైర్మన్ దొంత ఆనందం, జేఎన్టీయూ మాజీ వైస్ ఛాన్స్ లర్ గడ్డం తులసి రాందాస్, ప్రముఖ రచయిత్రి దాసోజు లలిత, భూరం శంకర్, నాంపల్లి సుజాత కొప్పు పద్మ, మంగలపల్లి శంకర్, గుణగంటి చంద్రశేఖర్, ప్రముఖ రచయిత సంగిశెట్టి శ్రీనివాస్, మేధావులు, విద్యావంతులు, కవులు, కళాకారులు, ఉద్యమకారులు, వివిధ బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి సరఫరా ఇబ్బందులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 15 (జనం సాక్షి) :** తాగునీటి సరఫరా లో వచ్చే ఇబ్బందులను సత్వరమే పరిష్కరించాలని , ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని అధికారులను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. కలెక్టరేట్ ప్రజావాణి హాలులో మంగళవారం వేసవిలో త్రాగునీటి సరఫరా, ఇందిరమ్మ గృహ నిర్మాణాల పురోగతి విషయాలపై అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, డిఆర్ఓ భుజంగరావు, హౌసింగ్ పీడీ మాణిక్యం సంబంధిత ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులు, మున్సిపల్ కమిషనర్, స్పెషల్ ఆఫీసర్స్, ఎంపీడీవోలు, ఎం పి ఓ లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలం పూర్తి చేసుకోని వర్షాలు వచ్చేవరకు త్రాగు నీటి సరఫరా అంశం పై అప్రమత్తంగా ఉండాలని, క్షేత్ర స్థాయిలో త్రాగు నీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. ప్రత్యేక సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించి తద్వారా చర్యలు చేపట్టాలన్నారు. త్రాగునీటి సరఫరాకు సంబంధించి జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళిక , నీటి సరఫరా లో ఎదురవుతున్న సమస్యలు, వాటిని పరిష్కరించేందుకు తీసుకుంటున్న చర్యలు , నీటి పునరుద్ధరణ వివరాలు తెలియజేయాలని అన్నారు. వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధంగా ఉన్నామని అన్నారు. తాగునీటి సరఫరాకు సంబంధించి క్షేత్రస్థాయి నుంచి రెగ్యులర్ ఫీడ్ బ్యాక్ తీసుకోవాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి త్రాగునీరు ఇబ్బందులు తొలగించి ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా సప్లిమెంట్ చేయాలని పేర్కొన్నారు. రానున్న రెండు నెలల పాటు క్షేత్రస్థాయిలో త్రాగునీటి సరఫరా లో ఉత్పన్నమయ్యే సమస్యలను వెంటనే గుర్తించి వాటిని సత్వరం పరిష్కారం అయ్యే విధంగా చూడాలని, త్రాగునీటి సరఫరా ను ప్రతిరోజు పర్యవేక్షించాలని, ప్రత్యామ్నాయ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు త్రాగునీరు సరఫరా అవుతున్న హ్యాబిటేషన్స్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించి రిపోర్టు అందించాలన్నారు. అవసరమైన మేర సిబ్బందిని నియమించుకొని భూగర్భ జలాల నీటి స్థాయిని ఎప్పటికప్పుడు గమనిస్తూ జిల్లాలో అవసరమున్న వారికి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపికలో దారిద్య్రరేఖకు దిగువన ఉన్న కుటుంబాలను ఎంపిక చేయాలని తెలిపారు. ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండాలని సూచించారు. ప్రతి గ్రామం నుండి లబ్ధిదారుల జాభితా తయారు చేయాలని అట్టి జాబితా ప్రకారం విచారణకు గెజిటెడ్ అధికారులను విచారణ అధికారులుగా నియమించనున్నట్లు తెలిపారు. ప్రతి గెజిటెడ్ అధికారికి 200 మంది లబ్ధిదారుల జాభితా ఇవ్వడం జరుగుతుందని, ప్రతి రోజు కనీసం 25 మంది లబ్ధిదారుల విచారణ చేపట్టి ఇట్టి ప్రక్రియను 8 రోజుల్లో పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజురు చేయాలి



- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 15 (జనం సాక్షి) :** అర్హత కలిగిన వారికి ఖచ్చితంగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. నియోజక వర్గానికి ఓ ప్రత్యేక అధికారినీ నియమించడంజరుగుతుందని, ఆ ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో అర్హుల ఎంపిక పారదర్శకంగాచేయాలనీ, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చేటట్లు చూడాలన్నారు. నియోజకవర్గానికి కేటాయించిన 3500 ఇందిర మ్మ ఇండ్లను అర్హులందరికీ వచ్చేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు. అనంతరం భూ భారతిపై అధికారులతో కలెక్టర్ చర్చించారు. యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ బెంషాలం, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆర్. డి. ఓ. రాంచందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభకు విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావాలి

- బీఆర్ఎస్వి మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు రవి పిలుపు



**నంగునూరు, ఏప్రిల్ 15 (జనం సాక్షి) :** హనుమకొండలో ఈనెల 27వ తేదీన నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు విద్యార్థులు,యువకులు పెద్ద ఎత్తున తరలిరావాలని మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు గోవిందారం రవి పిలుపునిచ్చారు. మంగళవారం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు విద్యార్థి, యువజన విభాగం ఆధ్వర్యంలో రజతోత్సవ సభకు సిద్దిపేట నుండి పాదయాత్రగా వెళ్తున్నట్లు తెలిపారు. అన్ని గ్రామాల నుండి విద్యార్థులు, యువకులు పాదయాత్రకు భారీగా తరలిరావాలని కోరారు. పాదయాత్రకు వచ్చే విద్యార్థి యువ నాయకులు తమ పేరును, మొబైల్ నెంబర్, టీ షర్టు సైజును బుధవారం సాయంత్రం లోగా ఇవ్వాలని కోరారు. సిద్దిపేట నియోజకవర్గం నుండి విద్యార్థి, యువ నాయకులతో పాదయాత్రలో భాగంగా సిద్దిపేట నుండి వరంగల్ లో ఈనెల 27 వ తేదీన జరిగే రజతోత్సవ సభకు పాదయాత్రతో వెళ్లడం జరుగుతుందన్నారు. పాదయాత్రను ఈనెల 25 వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు రంగదాంపల్లి చౌరస్తాలో గల అమరవీరుల స్తూపం వద్ద జెండా ఊపి పాదయాత్రను ప్రారంభిస్తారని తెలిపారు. పాదయాత్రను ప్రారంభించిన అనంతరం హరీశ్ రావు పాదయాత్రలో పాల్గొంటారని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి విద్యార్థులు, యువకులు అధిక సంఖ్యలో పాదయాత్రలో పాల్గొనాలని కోరారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**వెల్దండ, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం నగారగడ్డ తండా బైరాపూర్ గ్రామాలలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు, బాపూజీ గురించి చేసిన సేవలు అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగ గురించి వివరణ జై సంవిధాన్ అందరికీ సమానత్వం హక్కులు కొరకు కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు కార్యక్రమం చేపట్టడం జరిగింది పేదలకు ఇందిరమ్మ ఇండ్లు పొలము లేని కూలీలకు ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డులు రుణమాఫీ రైతు భరోసా 12000 ఎకరాకు ఎస్సీ వర్గీకరణ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఉచిత కరెంటు 500 కె గ్యాస్ సిలిండర్ ప్రభుత్వం వచ్చినాక 55 వేల ఉద్యోగాలు గ్రామాలలో సిసి రోడ్లు కొత్తగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ సన్న బియ్యంతో పాటు పేదల ఆకలి తీరుస్తున్న ప్రభుత్వం ఇంకా ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టుతుంది ఈ కార్యక్రమంలో వెల్దండ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి,సంజీవ కుమార్ యాదవ్ సింగిల్ విండో




డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ పర్వత్ రెడ్డి కొయ్యల పుల్లయ్య అలీ భాయ్, కడారి శ్రీను, రాణి లాలూ నాయక్, తిరుగుడు రాజు, తలారి నరసింహ, తలారి జంగయ్య తో పాటు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష

**రేవల్లి, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** గోపాల్ పేట మండల పరిధిలో ఆదివారం పోలీసులు వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా, మండల పరిధిలోని ఇద్దరు వ్యక్తులపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి వారిని వనపర్తి 2వ ఆడిషనల్ న్యాయస్థానం ముందు హాజరు పరచగా, న్యాయమూర్తి వారికి ఆరు రోజుల జైలు శిక్ష విధించారని గోపాల్ పేట్ మండల ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

## బాల్య వివాహాల నివారణపై అవగాహన

- బాలల సంరక్షణ జిల్లా అధికారి లక్ష్మిదేవి



**రాజోలి, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపుల నిరోధక చట్టాలను ప్రతి యువత అవగాహన పరుచుకొని సమాజంలో బాల బాలికలు తలఎత్తుకొని తిరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారి లక్ష్మిదేవి కోరారు. మంగళవారం రాజోలి మండల కేంద్రంలోని 2వ అంగన్వాడీ కేంద్రంలో పొదుపు సంఘాల మహిళలు, బాలికల తల్లిదండ్రులతో చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఆడపిల్లలకి 18 సంవత్సరాల నిండే వరకు వివాహం చేయడం నేరమన్నారు. బాల్య వివాహాలు జరిగే సమయంలో తమకు సమాచారం ఇచ్చి బాల్యవివాహాలు అరికట్టేందుకు సహాయ పడాలన్నారు. చిన్న వయసులో పెళ్లి చేసుకోవడం వల్ల అమ్మాయిలకు కలిగే నష్టాలు గురించి ప్రసవ సమయంలో ఎదుర్కొనే సమస్యల గురించి కూలంకుషంగా వివరించారు. బడీడు పిల్లలు కార్మికులుగా ఎక్కడ పనిచేసినా, వారితో వెట్టి చాకిరీ చేయించినా, భిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించిన, బాల్య వివాహాలు జరిపిన వెంటనే 1098కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, పొదుపు సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పని చేసిన దినాలకు డబ్బులు చెల్లించాలంటూ నిరసన



**రేవల్లి, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** రేవల్లి మండలంలోని నాగపూర్ గ్రామంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు రెండు నెలల నుండి డబ్బులు రావడం లేదని ఉపాధి లబ్ధిదారులు నిరసనలు చేపట్టారు. వారం రోజులు పని చేస్తే రెండు రోజులు పని వేతనం కొట్టి వేస్తున్నారని, చేసిన పనికి కూడా డబ్బులు చెల్లించకపోవడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. గ్రామంలో పాంపండ్ పనులను 20/20 కొలతల ప్రకారం చేయిస్తున్నారని, ఆ ప్రదేశంలో నేల గట్టిగా ఉండటం వలన పనులు చేయలేకపోతున్నామని, మాకు తగిన వేతనం కూడా లభించడం లేదని, మరొక పని చెరువు కట్టలపై చెట్లు తొలగించడం కాలువలలో పూడికతీత పనులు కల్పించాలని ఉపాధి కూలీలు కోరుతున్నారు. ఇట్టి విషయంపై అధికారులను జనం సాక్షి విలేఖరి వివరణ కోరగా ప్రస్తుతం గ్రామంలో పనులు లేవని గతంలో లెవలింగ్ పనులు ఎస్సీ, ఎస్టీలకు మాత్రమే ఉన్నాయని, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు కూడా లెవలింగ్ చేసుకునే అవకాశం కల్పించిందని ఆ యొక్క పనులు మంజూరు కానందున ప్రస్తుతానికి కూలీలకు ఉపాధి కల్పించడం కొరకు పాంపండ్ గుంతలు చేయుటకు పని కల్పిస్తున్నామని అధికారులు చెబుతున్నారు.

# బాల విద్యతో భవిష్యత్‌కు బంగారు బాట

- సీడీపీవో జయరాం నాయక్




**జిన్నారం, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** గుమ్మడిదల మండలంలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీడీవో జయరాం నాయక్ పాల్గొని మాట్లాడారు. పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు తప్పకుండా పంపించాలని తల్లిదండ్రులను కోరారు. అదేవిధంగా 'మెనూ' ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందించాలని టీచర్లను ఆదేశించారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా చిన్నారులు ప్రత్యేక దుస్తులు ధరించారు. ప్రయివేటుకు దీటుగా అంగన్వాడీ కేంద్రాలు బాల విద్య ద్వార బాలల భవితకు బంగారు బాటలు వేసే విధంగా ముందుకు సాగుతున్నాయని అన్నారు. తల్లి దండ్రులు ఈ విషయాన్ని గ్రహించి తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైత్రీ ఫౌండేషన్ చైర్మన్ ఉదయ్ కుమార్ పాల్గొని మాజీ సర్పంచ్ తులసి దాస్‌తో కలిసి చిన్నారులకు మెమోంటోలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ కవిత, మాజీ వార్డు సభ్యురాలు లలిత, మంద భాస్కర్ రెడ్డి, ఎలుక కృష్ణ అంగన్వాడీ టీచర్లు పోచమ్మ, శైలజ, గిరిజ ,పుష్ప, మంగమ్మ లతో పాటు తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# నిధులు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**మక్తల్, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** మక్తల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఫర్నిచర్, ఇతర బేసిక్ అవసరాల కొరకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మూడు లక్షల రూపాయల మంజూరు చేసిందని ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మూడు లక్షల రూపాయల మంజూరు చేస్తూ ఉత్తరులను ఇచ్చినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ నిధులను విద్యార్థుల ఫర్నిచర్, ఆఫీస్ ఫర్నిచర్, కంప్యూటర్, ప్రింటర్ తదితర వాటిని కొనుగోలు చేయుటకు వినియోగించనునట్లు తెలిపారు. కళాశాల అవసరాల దృష్ట్యా అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్ కు ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఈనెల 18న ఆత్మ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

- హాజరుకానున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ
- ఏర్పాట్లను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



**రాయికోడు, ఏప్రిల్ 15 (జనం సాక్షి) :** రాయికోడ్ డివిజన్ పరిధిలోని మునిపల్లి, రాయికోడు, వట్టిపల్లి మండలాలకు సంబంధించిన ఆత్మ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఈనెల18న జెరుగనుంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లను మంగళవారం రాయికోడు వట్టిపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, రమేష్ జోషి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్, ప్రస్తుత వైస్ చైర్మన్ వినయ్ కుమార్, నూతన ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, పలువురు జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఆయా మండలాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నూతన డైరెక్టర్లు ఒగ్గు శ్రీనివాస్, ప్రకాష్, వట్టిపల్లి మండలం యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# భూ భారతి చట్టంపై క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి బ్యూరో, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి చట్టం పై క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టర్ తన ఛాంబర్ లో కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లతో భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించడం పై సమీక్ష నిర్వహించారు. భూ భారతి చట్టం – 2025పై రైతులకు అవగాహన కల్పించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. ఏప్రిల్, 17 నుండి మండలాల వారీగా రైతు వేదికల్లో రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి చట్టం పై అవగాహన, అనుమానాలను నివృత్తి చేయాలని సూచించారు. ధరణి స్థానంలో వచ్చిన భూ భారతి చట్టం– 2025 ప్రకారం ఒకేరోజు రిజిస్ట్రేషన్ తో పాటు మ్యుటేషన్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. అయితే రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసే ముందు సంబంధిత భూమి సర్వే చేసే మ్యాప్ తయారు చేయడం జరుగుతుంది. తహసిల్దార్ ద్వారా భూ రిజిస్ట్రేషన్ అయిన వెంటనే మ్యుటేషన్ చేస్తారని తద్వారా నెలల తరబడి మ్యుటేషన్ కొరకు తిరగటం ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవడం ఉండదన్నారు. అదేవిధంగా ప్రతి రిజిస్ట్రేషన్ భూమికి పట్టాదార్ పాస్ పుస్తకంలో హద్దులతో కూడిన చిత్రపటం ఉంటుందని, భూదాన్ యూనిక్ గుర్తింపు నెంబరు కేటాయించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ధరణిలో పెండింగ్ ఉన్న ఫిర్యాదులను నిర్ణీత గడువులోపు పరిష్కరించేందుకు చట్టంలో వెసులుబాటు కల్పించారని తెలియజేశారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం ఉంటుంది. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, భూ సమస్యల పరిష్కారానికి రెండెంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుంది. రైతులకు ఉచిత న్యాయ సహాయం, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారం భూ భారతి చట్టంలో కల్పించడం జరిగిందన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, సెక్షన్ సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో వార్షిక గ్రాడ్యుయేషన్ డే



**కొండాపూర్, ఏప్రిల్ 15 (జనం సాక్షి) :** కొండాపూర్ మండలలోని అనంసాగర్ అంగన్వాడి కేంద్రంలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన అనంతసాగర్ మాజీ ఉపసర్పంచ్ ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కొండాపూర్ మండల పరిధిలోని అనంత సాగర్ అంగన్ వాడి నాలుగు కేంద్రాలలో చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం ఇంద్రారెడ్డి చిన్నారులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందించారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లు సునంద, అరుణ, నాగ రేఖ, సరిత , మాజీ విద్యాకమిటీ చైర్మన్ రామకృష్ణ, అంగన్ వాడి ఆయాలు పాల్గొన్నారు.

# దుబాయిలో తెలంగాణవాసుల హత్యపై కేంద్ర మంత్రి ఆరా

**ప్రేమ్ సాగర్ కుటుంబ సభ్యులకు బండి సంజయ్ ఫోన్**

**స్వదేశానికి త్వరగా భౌతిక దేహాలను తీసుకొచ్చే ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడి**

**విదేశాంగ శాఖ కార్యాలయ అధికారులతో మాట్లాడిన కేంద్ర మంత్రి**



**హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 15 (జనంసాక్షి)**

పాకిస్తానీ చేతిలో దుబాయిలో దారుణంగా హత్యకు గురైన ప్రేమ్ సాగర్ కుటుంబ సభ్యులకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం ఫోన్ చేశారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. జరిగిన ఘటనపై ఆరా తీశారు. ప్రేమ్ సాగర్ తోపాటు హత్యకు గురైన నిజామాబాద్ కు చెందిన శ్రీనివాస్ మృత దేహాలను వీలైనంత తొందరగా స్వదేశానికి రప్పించే ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. దీంతోపాటు మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని, వారికి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. మరోవైపు కేంద్ర మంత్రి ఈ సమాచారం తెలుసుకున్న వెంటనే విదేశీ వ్యవహారాల మంత్రి కార్యాలయంతో మాట్లాడారు. వెంటనే దుబాయిలో హత్యకు గురైన ప్రేమ్ సాగర్, శ్రీనివాస్ మృత దేహాలను స్వదేశానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో విదేశాంగ శాఖ కార్యాలయ అధికారులు సైతం దుబాయి అధికారులతో మాట్లాడారు. వీలైనంత తొందరలో ఆయా మృత దేహాలను స్వదేశానికి రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని, ఈ మేరకు ఎప్పటికప్పుడు విదేశాంగ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని హెూంమంత్రిత్వ శాఖ అధికారులను ఆదేశించారు.

**దుబాయి పోలీసులను సంప్రదించిన విదేశాంగ శాఖ**

కేంద్ర మంత్రి బండి సంజయ్ జోక్యం చేసుకోవడంతో విదేశాంగ శాఖ అధికారులు దుబాయిలోని భారత ప్రతినిధులు దుబాయిలోని భారతీయ విదేశాంగ శాఖ ప్రతినిధులు బుర్ దుబాయ్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి వివరాలను సేకరించారు. అష్టపు శ్రీనివాస్, ప్రేమ్ సాగర్ ఇద్దరూ దుబాయిలోని అల్ కోజ్ ఇండస్ట్రీయల్ ఏరియాలోని మోడరన్ బేకరీలో పనిచేస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు. ఉద్దేశపూర్వక హత్యా అభియోగం కింద ఈ నెల 11నే కేసు నమోదు చేసినట్లు బుర్ దుబాయ్ పోలీస్ స్టేషన్ నేర పరిశోధన విభాగం అధిపతి పేర్కొన్నారు. కేసును అదే రోజున ప్రాసిక్యూషన్‌కు బదిలీ చేశామని చెప్పారు. ప్రస్తుతం ఈ కేసుకు సంబంధించి ఫోరెన్సిక్ నివేదిక కీలకమన్నారు. హత్య కేసు కావడంతో మృతదేహాలను భారత్ కు పంపే విషయంలో ప్రాసిక్యూషన్ ఆమోదం అవసరమని ఈ సందర్భంగా పోలీసు అధికారులు తెలిపారు. లాంఛనాలను వేగవంతం చేసి వీలైనంత త్వరగా మృతదేహాలను భారత్ కు పంపిస్తామని తెలిపారు.

# యథేచ్ఛగా గోదావరి నదిలో రోడ్ల నిర్మాణాలు

**ఏడి అనుమతులు ఉన్నాయంటూ టిప్పర్ల ద్వారా మట్టి తరలింపు**

**మంగపేట ఏప్రిల్ 15 (జనంసాక్షి)**



యథేచ్ఛగా గోదావరి నదిలోకి టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తూ రోడ్ల నిర్మాణాలను చేపడుతున్న తీరు మండలంలోని వాడగూడెం పట్టా ల్యాండ్ ఇసుక క్వారీ కాంట్రాక్టర్లది. మండలంలోని చుంచుపల్లి గ్రామానికి చెందిన ఓ పట్టా రైతు పేరుతో ఉన్న భూమి నుండి గత రెండు రోజులుగా ఏడి మైనింగ్ అనుమతులు ఉన్నాయంటూ యథేచ్ఛగా జెసిబి లను పెట్టి టిప్పర్ల ద్వారా రాత్రి పగలు అనే తేడా లేకుండా గోదావరి నదిలోకి మట్టిని తరలిస్తూ గోదావరి నదిలో సుమారు 2నుండి 3 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణాలను చేపడుతున్నతున్నారు. ఈ విషయంపై స్పందించాల్సిన టీజీ ఎండిసి అధికారులు స్పందించకపోవడంతో ఇసుక కాంట్రాక్టర్ల కు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు న్నారని విమర్శలున్నాయి. రాష్ట్రంలో నూతన ఇసుక పాలసీ వ్యవహారంలో ప్రభుత్వ ఉక్కుపాదం మోపడంతో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు లారీలలో అదనపు లోడింగ్, అక్రమ వే బిల్లుల వ్యవహారంలో ఇటీవల మండలంలో హడావిడి చేసిన జిల్లా రెవెన్యూ పోలీస్ అధికారులు ఈ విషయంలో స్పందించి ఎటువంటి అనుమతులు లేకుండా గోదావరి నదిలో రోడ్డు నిర్మాణ వ్యవహారంపై వెంటనే విచారణ జరిపి సదరు కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తిలు చేస్తున్నారు.

**రెవెన్యూ శాఖ నుండి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు : తహసిల్దార్ తోట రవీందర్**

ఈ విషయంపై స్థానిక తహసిల్దార్ తోట రవీందర్ ను వివరణ కోరగా మట్టి తోలకాలకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని మూడు రోజులు సెలవు దినాలకు ముందు ఇసుక కాంట్రాక్టర్లు ఏడి మైనింగ్ నుండి అనుమతి లెటర్ తెచ్చినట్లు కేవలం సమాచారం ఇచ్చారని కానీ రెవెన్యూ శాఖ నుండి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదన్నారు. చుంచుపల్లి గ్రామానికి చెందిన పట్టా రైతు భూమి నుండి మట్టిని తరలిస్తున్నట్లు సమాచారం ఉందని రెవెన్యూ అనుమతులు లేకుండా గోదావరి నదిలో రోడ్లు వేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ఈ విషయంపై వెంటనేచర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ అమలు చారిత్రాత్మక ఘట్టం

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :**



భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ జయంతి సాక్షిగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలుకు శ్రీకారం చుట్టడం చారిత్రాత్మక ఘట్టమనీ కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. మంగళవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ... ఎస్సీ ఉపకులాల 30 ఏళ్ల కల సాకారమైందని, ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న రాష్ట్రం గా దేశంలోనే తెలంగాణ రికార్డు సాధించిందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అమలుకు ప్రత్యేక కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎస్సీ వర్గీకరణ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, వైస్ చైర్మన్ దామోదర రాజనర్సింహ, మెంబర్ పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజన్ ను నిజం చేస్తూ.. ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం జరగాలని, ప్రజల మధ్య సామాజిక, ఆర్థిక వ్యత్యాసాలు తొలగిపోవాలనే ఉద్దేశంతో అంబేద్కర్ లక్ష్యాన్ని కనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణ ప్రక్రియను విజయవంతంగా చేపట్టిందని చెప్పారు. వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన 9 నెలల కాలంలోనే ఆ ప్రక్రియను చేపట్టి అసెంబ్లీలో తీర్మానం చేసి దానికి చట్టబద్ధత కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని పేర్కొన్నారు. అనంతరం వర్గీకరణ అమలుకు నాలుగు ఉత్తర్వులను సోమవారం విడుదల చేయడం చరిత్రలో నిలిచిపోయిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విజన్, కమిట్మెంట్ వల్లే వర్గీకరణ ఆకాంక్ష ఇంత త్వరగా సాకారం అయిందని రాజేందర్ రావు తెలిపారు. వర్గీకరణ అమలుపై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన కొద్ది గంటల్లోనే
అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేశారని, ఆ మేరకు ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం సాహసోపేత నిర్ణయం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత
రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో కుల గణన కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని, ఎస్సీ వర్గీకరణ అంశాన్ని పరిష్కరించిందని చెప్పారు. ఈ రెండు కీలక నిర్ణయాలు అమలు చేయడం కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందనడానికి నిదర్శనమని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.

# ప్రజలను జాగృతం చేయడానికే రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 15 (మనంసాక్షి) :**



రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న కొన్ని శక్తుల కుట్రలను, అదేవిధంగా రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ ను ఉద్దేశించి పార్లమెంట్ లో అమిత్ షా మాట్లాడిన మాటలను ఖండిస్తూ.. మహాత్మా గాంధీ గొప్పతనాన్ని ప్రజలకు వివరిస్తూ.. రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేస్తున్నామని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. వావిలాలపల్లి లోని గుండు హనుమాన్ దేవాలయం నుండి ప్రారంభమైన పాదయాత్ర డివిజన్ల మీదుగా రాజీవ్ చౌక్ వరకు కొనసాగింది. ఈ పాదయాత్ర లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మొదట పార్టీ పంపించిన ప్రతిజ్ఞ చేసి అనంతరం పాదయాత్ర ప్రారంభించారు. ఈ పాదయాత్రలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో పాటు కరీంనగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, నియోజక వర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్, తాజా మాజీ కార్పొరేటర్లు నడిపెల్లి అశోక్ రావు, భూమాగౌడ్, సరిలా ప్రసాద్, మెండి చంద్రశేఖర్, పిట్టల శ్రీనివాస్, ఆకుల నర్సయ్య, చంద్రిక మీరాజ్, గంట శ్రీనివాస్, యండి ఆశ్రఫ్, పటేల్ దేవేందర్, బకరాపు శ్రీను, కుమ్మరి ఆంజనేయులు, సాయిరాం, యండి అలీమ్, మసుమ్ ఖాన్, మాచర్ల ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బహుళ ప్రయోజనాల గల కోనోకార్పస్ మొక్కలను రక్షించుకుందాం

**పర్యావరణ శాస్త్రవేత్తలు**

**హైదరాబాద్, ఏప్రిల్ 15 (జనంసాక్షి)**




తెలుగు రాష్ట్రాలలో బహుళ ప్రయోజనాలను అందిస్తున్న కోనో కార్పస్ మొక్కలను రక్షించుకుందామని ప్రముఖ శాస్త్రవేత్తలు ప్రొఫెసర్ ఎ.ఆర్. రెడ్డి, సిసిఎంబి పూర్వ డైరెక్టర్ డాక్టర్ సి.హెచ్. మోహన్ రావు, జన విజ్ఞాన వేదిక పూర్వ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఉస్మానియా యూనివర్సిటీ వృక్ష శాస్త్ర ప్రొఫెసర్ బి.ఎన్.రెడ్డి, జన చైతన్య వేదిక అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, జీవ శాస్త్ర నిపుణులు గోపాలకృష్ణ పేర్కొన్నారు. జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీ మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో కోనోకార్పస్ మొక్కలను రక్షించుకుందాం అనే అంశంపై మీడియా సమావేశం వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ప్రముఖ వృక్ష శాస్త్రవేత్త, యోగివేమన విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ కోనోకార్పస్ మొక్కపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పరిశోధనలు జరిపిన ప్రొఫెసర్ ఎ.ఆర్ రెడ్డి ప్రసంగిస్తూ మొక్కలన్నిటిలో అత్యధిక కార్బన్ డై ఆక్సైడ్ ను తీసుకొని అత్యధిక ఆక్సిజన్ ను అందిస్తున్న మొక్క కోనోకార్పస్ అని తన పరిశోధనలో తేలిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా కోనోకార్పస్ పై జరిపిన పరిశోధనలన్నీ మంచి ప్రయోజనాలున్నాయని పేర్కొన్నాయన్నారు. తక్కువ నీరున్నా బ్రతుకుతుందని, ఎలాంటి నిర్వహణ వ్యయం ఉండదని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాలలో అపోహలను నమ్మి మంచి ప్రయోజనాలు గల కోనోకార్పస్ మొక్కలను నరక వద్దని విజ్ఞప్తి చేశారు. ప్రపంచంలో సగటున ఒక మనిషికి 421 మొక్కలు ఉండగా, బ్రెజిల్ లో 500, అమెరికాలో 470 ఉండగా భారతదేశంలో కేవలం 28 మొక్కలు మాత్రమే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భూగర్భ జలాలను ఎక్కువ తీసుకుంటుందనే ప్రచారం అవాస్తవమని, నీటి లభ్యత లేని దుబాయ్, సౌదీ అరేబియాలో కోనోకార్పస్ మొక్కలను విరివిగా పెంచుతున్నారని తెలిపారు. కోనోకార్పస్ గుబురుగా పెరగడం వల్ల పక్షులు గూళ్ళు పెట్టుకోలేవన్నారు. ప్రతి మొక్క నుండి అన్ని ప్రయోజనాలు పొందలేమని, కొన్ని పండ్లు ఇస్తాయని, కొన్ని పూలు ఇస్తాయని, మరికొన్ని నీడను, కలపను ఇస్తాయన్నారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ బాధ్యతాయుత స్థానంలో, గౌరవప్రదమైన పదవిలో ఉన్న శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కోనోకార్పస్ మొక్క ఆక్సిజన్ పీల్చుకొని కార్బన్ డై ఆక్సైడ్ ను విడుదల చేస్తుందని పేర్కొనడాన్ని తీవ్రంగా ఖండించారు. తెలుగు రాష్ట్రాలలో వాల్టా చట్టాన్ని అమలు చేయడం లేదని, చెట్లను నరికిన వాళ్లపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. సుప్రీంకోర్టు
ఇటీవల ఇచ్చిన తీర్పులో చెట్లను నరకడం మనుషులను నరికినట్టే భావించాలని తీర్పునిస్తూ ప్రతి నరికిన చెట్టుకి లక్ష రూపాయల పెనాల్టీ విధించిందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం కోనోకార్పస్ చెట్లను నరికే కార్యక్రమాన్ని కొనసాగిస్తే సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం వేస్తామన్నారు. మొక్కల మాఫియా అబద్దాలను ప్రచారం చేస్తుందన్నారు. కోనోకార్పస్ విదేశీ మొక్క అని ప్రచారం చేస్తున్నారని, మనదేశంలో ఉన్న సగం మొక్కలు విదేశాల నుండి వచ్చినవేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ వృక్ష శాస్త్ర ప్రొఫెసర్ బి.యన్. రెడ్డి, జీవశాస్త్ర నిపుణులు గోపాలకృష్ణ, వి.ఎన్. ప్రసాద్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# అభివృద్ధి పనులు పూర్తిచేయడంలో విఫలం



**16 నెలలుగా తెలంగాణ చౌక్ రోడ్డు పూర్తి చేయలే**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మంథని, (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల కాలంలో అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో మంత్రి పూర్తిగా విఫలం అయ్యారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటనరీకాలనీ తెలంగాణ చౌక్ లో అసంపూర్తిగా ఉన్న కల్వర్టు నిర్మాణ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పెద్దపల్లి కాటారం వరకు డీఎంఎఫ్టీ ద్వారా రూ. 300 కోట్ల నిధులు మంజూరీ చేయించి రోడ్డు పనులు ప్రారంభించామని తెలిపారు. 70 నుంచి 80 శాతం రోడ్లు పనులు పూర్తి కాగా టెన్‌మీటర్స్అని కొంత ఏరియా, గ్రామాల్లో సెంటర్ లైటింగ్, డివైడర్లు, డ్రైనేజీల పనులు తీసుకురావడంతో 20శాతం పనులు మిగిలిపోయాయని అన్నారు. అయితే తెలంగాణ చౌక్ వద్ద చేపట్టిన కల్వర్టు వద్ద రోడ్డు పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని, మంథని ఎమ్మెల్యే ఈ రహదారి గుండానే రాకపోకలు సాగిస్తున్నా పూర్తి చేయడం లేదన్నారు. కాంట్రాక్టర్, సంబంధిత శాఖ ఈఈలతో మాట్లాడితే బిల్లులు రాక పనులు చేయలేకపోతున్నామని చెబుతున్నారని, కనీసం బిల్లులు ఇప్పించి పనులు పూర్తి చేయించకపోవడం సిగ్గు చేటు అన్నారు. 16 మాసాల క్రితం శిలాఫలకం వేసిన పనులు పూర్తి చేయకుండా మళ్లీ మంత్రి శిలాఫలకాలు వేస్తున్నాడని, కమాన్‌పూర్ మండలంలో ఎమ్మార్వో ఆఫీస్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారని ఆయన విమర్శించారు. ప్రజలు ఓట్లు వేస్తనే మంత్రి పదవి వచ్చిందనే విషయాన్ని మంథని ఎమ్మెల్యే గుర్తించాలన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన నాయకుడికి పెద్ద పదవి వస్తే ఆ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు అక్కడి ప్రజలకు మేలు చేసే పనులు చేస్తారని, కానీ ఇక్కడ మాత్రం అందుకు బిన్నంగా జరుగుతోందన్నారు. చేయవద్దన్నారు. 16 నెలల కాలంలో ఈ రోడ్డు పనులను పూర్తి చేయలేదని, ఓడేడ్ బ్రిడ్జి గురించి పట్టించుకోవడం లేదని అన్నారు. వెంటనే మంథని నియోజకవర్గంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అన్నారు.



# అనిల్ నేత్రాలు సజీవం

**బెల్లంపల్లి, ఏప్రిల్ 15, (జనంసాక్షి)**

: బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం జెండా వెంకటాపూర్ కు చెందిన చెల్మటికారి అనిల్ కుమార్ మంగళవారం మరణించాడు. అనిల్ కుమార్ మరణించిన తర్వాత ఆయన నేత్రాలను దానం చేయాలని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. ఈ విషయం సోపతి వెల్ఫేర్ సొసైటి అధ్యక్షుడు భీమ్ పుత్ర శ్రీనివాస్, రహీం బ్లడ్ డోనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రహీంల నేతృత్వంలో ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి నేత్రాలను దానంచేసి, పుట్టెడు దుఃఖంలోను ఇద్దరికి కంటిచూపును కల్పించి కర్తవ్యాన్ని నెరవేర్చిన కుటుంబ సభ్యులను గ్రామస్తులు అభినందించారు. ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్ టెక్నీషియన్ ప్రదీప్ కుమార్ నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా సోపతి వెల్ఫేర్ సొసైటి అధ్యక్షుడు భీమ్ పుత్ర శ్రీనివాస్, రహీమ్ బ్లడ్ డోనర్స్ అధ్యక్షుడు రహీం, అవయవ దాతలు, కోవిడ్ వాలంటీర్స్ నెన్నెల బృంద సభ్యులు దాసరి వెంకటేష్, కున్సోత్ సురేష్, సత్యం, కుటుంబసభ్యులు పాల్గొన్నారు. మారణానంతరం మట్టిలో కలిసే అవయవాలు దానం చేయటం ద్వారా ఎందరికో ప్రాణభిక్ష పెట్టొచ్చుని వారు అన్నారు. ప్రతి ఒక్కరూ నేత్ర, అవయవ, శరీర దానానికి ముందుకు రావాలని కోరారు.

# 30 మంది విద్యార్థులకు అస్వస్థత

**కోరుట్ల గురుకుల పాఠశాలలో..**



**కథలాపూర్(కోరుట్ల), ఏప్రిల్ 15,(జనం సాక్షి) :**

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్డులో సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో 30 మంది విద్యార్థులు అస్వస్థత లోనయ్యారు, వాతావరణం లో వచ్చిన మార్పులతో పిల్లలు డిహైడ్రేట్ కావడం వల్ల జ్వరంతో బాధపడుతున్నట్లు జిల్లా వైద్యాధికారి తెలిపారు విద్యార్థులను కోరుట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు అంతేకాకుండా గురుకుల పాఠశాలలో క్యాంపు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు
పిల్లల ఆరోగ్య స్థితిగతుల గురించి తెలుసుకుంటున్న వారిని తెలిపారు, ప్రస్తుతానికి పిల్లల ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. వాతావరణం లో వచ్చిన మహాపుల వల్ల పిల్లలు టీహైడ్రేషన్ అవుతుందని దీంతో జ్వరం రావడం వల్ల పిల్లలు అస్వస్థత లోనయ్యారని వారికి సరైన సమయంలో చికిత్స అందించినట్లు తెలిపారు.

# విడిసిని నిషేధించాలంటూ సిపిఎం ధర్నా

**22న చలో ఆర్మూర్‌కు ప్రజా సంఘాల పిలుపు**

**ఆర్మూర్, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :**




ఏర్గట్ల మండలం తాళ్ళ రాంపూర్ గ్రామంలో గౌడ,గీత కార్మికుల కుటుంబాల పై విడీసీ దౌర్జన్యాలను అరికట్టి నిషేధించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు.తదనంతరం ఆర్డీవో కార్యాలయ అధికారి విక్రమ్ కి వినతి పత్రంతో తెలిపారు. సీపీఎం ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్,తాళ్ల రాంపూర్ మాజీ సర్పంచ్ కోటగిరి రామగౌడ్,కుతాడి ఎల్లయ్య లు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో చట్టబద్ధత లేని గ్రామాభివృద్ధి కమిటీల నిరంకుశ చర్యలకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు.ఎలాంటి చట్టబద్ధత లేని విడీసీలు వృత్తిదారులు,సామాన్య ప్రజల పైన సాంఘిక బహిష్కరణ ఇలాంటి నిరంకుశ చర్యలకు పాల్పడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.శ్రీ రామనవమికి గౌడ కుటుంబ మహిళలు ఆలయంలో ప్రవేశిస్తే విడిసి పెద్దలు బయటకు గెంటి వేసి అవమానించారని అన్నారు.22న చలో ఆర్మూర్ కు ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున తరలివచ్చి మద్దతు అందించాలని కోరారు.గ్రామ అభివృద్ధి కమిటీ ఆగడాలపై చర్యలు తీసుకోవాలని,భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా వీడీసీలను నిషేధించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది.ప్రభుత్వం గ్రామాభివృద్ధి కమిటీలపై చర్యలు తీసుకొని ఎడల ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కమిటి సభ్యులు టీ భూమన్న,కులదిప్ శర్మ,దండు గంగశంకరు,బొర్రా నాగరాజు ,సాయులు, ఒంకార్, నవీద్,వెంకటేష్,జయ,తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
16 ఏప్రిల్ 2025

# పుష్కర స్నానాలకు నీళ్లు ఏవీ..?



**కాళేశ్వరం, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** భూపాలపల్లి జిల్లా లోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో సరస్వతీ పుష్కరాలకు ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. అయితే గోదావరిలో నీటిమట్టం లేక బండలు తేలడంతో పుష్కర స్నానాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు ఎదురొన్నున్నారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరం లో గోదావరి, ప్రాణహిత ,సరస్వతి నదుల సంగమం ఉంది. దీనితో సరస్వతి నది పుష్కరాలు మే 15 నుంచి 26 వరకు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. పుష్కర ఘాటు వద్ద సరస్వతి మాత విగ్రహ ఏర్పాటు, రోడ్ల నిర్మాణము, ఆర్చ్ గేటు నిర్మాణము తదితర పనులు మే 4 లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఉచిత బస్సు పథకం అమల్లో ఉండడంతో పుష్కరాలకు మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో వస్తారని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి.అయితే గోదావరి లో నీళ్లు లేక ప్రాణహిత నుండి వచ్చే నీరే ఆధారంగా మారింది.గోదావరి, ప్రాణహిత నదులు కలిసే పవిత్రమైన కాళేశ్వర క్షేత్రంలో.. అంతర్వాహినిగా ప్రవహిస్తుందని నమ్మే సరస్వతీ నదికి రానున్న నెలలో పుష్కరాలు జరగనున్నాయి. అయితే.. మే నెలలో తీవ్రమైన వేడిగాలులు ఉండే అవకాశం ఉండటంతో పాటు.. పుష్కర స్నానాలకు అత్యంత ముఖ్యమైన గోదావరి నది వేగంగా ఎండిపోతుండటం ప్రభుత్వానికి ఒక పెద్ద సవాలుగా మారింది. పుష్కరాలు ప్రారంభం కావడానికి మరో నెల రోజులు మాత్రమే ఉండటంతో.. అప్పటికి నదిలో నీరు దాదాపుగా ఇంకిపోయే ప్రమాదం కనిపిస్తోంది. నదిలో నీరే లేకపోతే లక్షలాది మంది భక్తులు పుణ్యస్నానాలు ఎలా ఆచరిస్తారనే ప్రశ్న ఇప్పుడు అందరినీ వేధిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ఈ సరస్వతీ పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని ఇప్పటికే నిర్ణయించింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొట్టమొదటి సరస్వతీ పుష్కరాలు కావడంతో ప్రభుత్వం దీనిని ఒక ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమంగా భావిస్తోంది. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజారామయ్యర్ ఆధ్వర్యంలో అన్ని విభాగాల అధికారుల బృందం ఇటీవల ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లి అక్కడ నిర్వహించిన మహాకుంభమేళా నిర్వహణ తీరును క్షుణ్ణంగా అధ్యయనం చేసి వచ్చింది. కోట్లాది మంది భక్తులు హాజరైనప్పటికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అక్కడ చేసిన ఏర్పాట్లను పరిశీలించింది. ఈ సరస్వతీ పుష్కరాలను విజయవంతంగా నిర్వహించడం ద్వారా భవిష్యత్తులో జరగబోయే గోదావరి పుష్కరాలకు ఒక మంచి పునాది వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే.. పుష్కరాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని అధికారులు నిమగ్నమయ్యారు. అయితే.. పుష్కరాలకు అత్యంత కీలకమైన నదీ జలాలే అందుబాటులో లేకపోతే ఎలా అనే క్లిష్టమైన సమస్య ఇప్పుడు అధికారులను తీవ్రంగా కలవరపెడుతోంది. ఈ నేపథ్యంలో.. దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు నీటిపారుదల శాఖ అధికారులతో అత్యవసరంగా సమావేశమై ఈ విషయంపై చర్చలు జరిపారు. ప్రస్తుతం గోదావరి నది దాదాపుగా అడుగంటిపోయింది. ప్రాణహిత నదిలో మాత్రం కొంత నీటి ప్రవాహం కొనసాగుతోంది. కాళేశ్వరం దేవాలయం సమీపంలోని నదీ గర్భంలో తాత్కాలికంగా ఒక అడ్డుకట్టను నిర్మించి నీటిని నిల్వ చేసి పుష్కర స్నానాల కోసం ఉపయోగించాలనే ఒక ప్రతిపాదన తెరపైకి వచ్చింది. కానీ.. మే నెలలో ఉండే తీవ్రమైన ఎండల కారణంగా నిల్వ చేసిన నీటిలో బ్లూగ్రీన్ ఆల్గే అనే బ్యాక్టీరియా ఏర్పడే ప్రమాదం ఉంది. ఈ నీటిలో స్నానం చేస్తే భక్తులకు చర్మ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున ఈ ఆలోచన ఆచరణ సాధ్యం కాదని భావిస్తున్నారు.దీనికి ప్రత్యామ్నాయంగా.. కాళేశ్వరం దేవాలయానికి ఎగువన ఉన్న ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేసి నదిలో స్నానాలకు సరిపడా నీరు ఉండేలా చూడాలనేది మరొక ఆలోచన. అయితే.. ఎల్లంపల్లి ప్రాజెక్టు కాళేశ్వరం దేవాలయానికి దాదాపు 80 కిలోమీటర్ల దూరంలో ఉంది. ప్రస్తుతం గోదావరి నదిలో అనేక పెద్ద గుంతలు ఏర్పడి ఉన్నాయి. ఎల్లంపల్లి నుండి విడుదల చేసే నీరు ఈ గుంతలన్నింటినీ నింపితేనే ప్రవాహం ముందుకు సాగుతుంది. అంతేకాకుండా.. నదిలో ఇసుక మేటలు ఎక్కువగా ఉండటం వల్ల ప్రవాహంలో వచ్చే చాలా నీరు భూమిలోకి ఇంకిపోయే ప్రమాదం ఉంది. పుష్కరాల సమయంలో ఉండే ఎండల కారణంగా ప్రవాహంలో నీరు ఆవిరయ్యే అవకాశం కూడా ఉంది. ఈ పరిస్థితులను తట్టుకొని నీరు కాళేశ్వరం దేవాలయం వరకు చేరాలంటే నిత్యం కనీసం 5 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయాల్సి ఉంటుందని నీటిపారుదల శాఖ అధికారులు అంటున్నారు. అయితే.. అంత పెద్ద మొత్తంలో నీటిని విడుదల చేయడం అంత సులభం కాదనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితిని అధిగమించడానికి అధికారులు మరికొన్ని ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలిస్తున్నారు. నదిలో శక్తివంతమైన బోర్లు వేయించడం ద్వారా నీటిని పైకి లాగి తాత్కాలికంగా కొలనులు ఏర్పాటు చేసి వాటిని నీటితో నింపాలనేది ఒక ఆలోచన. మరొక ఆలోచన ఏమిటంటే.. ట్యాంకర్ల ద్వారా నీటిని తీసుకువచ్చి పుష్కర ఘాట్ల వద్ద షవర్లను ఏర్పాటు చేసి స్నానాలకు ఏర్పాట్లు చేయడం. ఈ ప్రతిపాదనలపై త్వరలో ఒక తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. భక్తుల ఆరోగ్యం, సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది.

## మోటర్ సైకిళ్ల చోరీకి పాల్పడిన నలుగురు దొంగల అరెస్ట్



**గుర్రంపోడు, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు వ్యక్తులను మంగళవారం గుర్రంపోడు పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక ఎస్సై పసుపులేటి మధు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని ఆరెగూడెం శివారులో గల శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయంలోని హుండీ చోరీకి గురైందని అదే గ్రామానికి చెందిన మారం రాంరెడ్డి ఈనెల 14న పోలీసులకు పిర్యాదు చేశారు.కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన ఎస్సై మధు తన సిబ్బందితో ఈనెల 15న మంగళవారం ఉదయం ఆమలూరు స్టేజి వద్ద వాహన తనిఖీలు చేపట్టగా నలుగురు వ్యక్తులు మూడు నెంబర్ ప్లేట్ లేని మోటర్ సైకిళ్ళతో (2 స్పెండర్ ప్లస్,1 స్పెండర్)అనుమానాస్పదంగా కనిపించగా పట్టుకొని వారిని విచారించారు.మూడు మోటర్ సైకిళ్లను చోరీ చేయడంతో పాటు,తిరుమలనాథ స్వామి ఆలయంలో పలుమార్లు హుండీ నుండి నగదును దోచుకెళ్ళినట్టు ఒప్పుకున్నారు. నేరాన్ని ఒప్పుకున్న వారిలో గుర్రంపోడు మండలం కొప్పోలు గ్రామానికి చెందిన మామిడి వెంకటేష్(21), కొత్త సాయి(20),వీరితో పాటు మరో ఇద్దరు మైనర్లు ఉన్నారు. నిందితుల నుండి 3 మోటర్ సైకిళ్లతో పాటు, రూ.3000నగదును రికవరీ చేశారు.రికవరీ చేసిన మొత్తం సొత్తు రూ.లక్షా యాభై మూడు వేల విలువ ఉంటుందని ఎస్సై మధు తెలిపారు.కేసును ఛేదించిన ఎస్సై మధు,కానిస్టేబుళ్లు కావలి నరసింహ, నాగరాజు,సత్యనారాయణ, సైదులుని దేవరకొండ అదనపు ఎస్పీ మౌనిక అభినందించారు.

## భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పనకు అన్ని మండలాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు షెడ్యూల్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మంగళవారం భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై అన్ని మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ప్రతి మండలంలో నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు షెడ్యూల్ రూపకల్పనతో పాటు అన్ని ఏర్పాట్లు చేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు వేణుమాధవరావు, సూర్యనారాయణ, శ్రీనివాసులు, కలెక్టరేట్ ఏఓ సుదర్శన్ రెడ్డి, సూపరింటెండెంట్లు సాయి గౌడ్, శ్రీనివాసరాజు, తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, జూనియర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 15 (జనం సాక్షి) :** అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయతీరాజ్ అధికారులు,గృహ నిర్మాణ శాఖ అధికారులు, మునిసిపల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని, జిల్లాలో వేసవిలో త్రాగునీటి ఇబ్బంది ఎత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నియోజవర్గానికి 3500 ఇండ్లు తోపాటు 20 శాతం అదనంగా జనాభా ప్రాతిపదికన ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా పరిషత్ సీఈవో జానకి రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా, పిడి హౌసింగ్ చలపతిరావు, అడిషనల్ డిఆర్డిఓ బాలరాజు, ఎంపీడీవోలు ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గులాబీ దండు కదం తొక్కాలి

- కాంగ్రెసోళ్ల గుండెల్లో రైళ్లు పరుగెత్తాలి
- ఎంపీ వద్దిరాజు



**కొత్తగూడెం/ఖమ్మం, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** వరంగల్‌లో జరిగే సభకు ఇల్లెందు నియోజకవర్గం నుంచి గులాబీ దండు వేలాదిగా కదం తొక్కాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. ఈ సభకు హాజరయ్యే పార్టీ శ్రేణులను చూసి కాంగ్రెసోళ్ల గుండెల్లో రైళ్లు పరుగెత్తాలని అన్నారు. మాజీ శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియా నాయక్ అధ్యక్షతన మంగళవారం ఇల్లెందు నియోజకవర్గ పార్టీ విస్తృత సమావేశం జరిగింది. ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వరంగల్ లో పది లక్షల మందితో జరిగే సభలో.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఏం మాట్లాడుతరోనని తెలంగాణ ప్రజలు ఎదురు చూస్తున్నారని చెప్పారు. సమావేశంలో గ్రంధాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు దిండిగాల రాజేందర్, మహబూబాబాద్ జెడ్పీ మాజీ చైర్మన్ ఆంగోత్ బిందు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ లక్కినేని సురేందర్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు సంజీవ్ నాయక్, వివిధ మండలాల పార్టీ బాధ్యులు శీలం రమేష్, బొమ్మెర ప్రసాద్, తాతా గణేష్, లక్ష్మణ్ నాయక్, పరుచూరి వెంకటేశ్వరరావు, టీబీజీకేఎస్ నాయకులు రంగనాథ్, జాఫర్ హుస్సేన్, జెకె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు సామాజిక సమానత్వం సాధించాలి

- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

**సూర్యాపేట ప్రతినిధి, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** స్త్రీలకు అన్ని రంగాలలో సామాజిక సమానత్వం సాధించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు.మంగళవారం ఐద్వా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఐద్వా ఆధ్వర్యంలో చేపట్టిన పూలే అంబేద్కర్ యాదిలో మహిళ హక్కుల పరిరక్షణ యాత్ర హైదరాబాదులో ప్రారంభమై సూర్యాపేటకు చేరుకుంది. ఈ యాత్రకు ఐద్వా సూర్యాపేట జిల్లా కమిటీ, ఎస్ఎఫ్ఐ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, కెవిపిఎస్ సంఘాల నాయకులు మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఘన స్వాగతం పలికారు. మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం నుండి రైతు బజారులోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగేళ్ల వెంకటచంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శిలు ఆశలత, భారతి, షబానా, స్వరూప, నర్మద, ఐద్వా జిల్లా కార్యదర్శి మద్దెన జ్యోతి, జిల్లా నాయకురాలు పిండిగ నాగమణి, షేక్ ఖాజాబీ, రమాదేవి, చెరుకు ఏకలక్ష్మి, కొప్పుల రజిత, సృజన, మంగమ్మ, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు మల్లు నాగార్జున రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ములకలపల్లి రాములు, సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి కోలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్, ప్రైవేటు ఉపాధ్యాయుల సంఘం జిల్లా కన్వీనర్ నరసింహారావు, ప్రజానాట్యమడలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## మున్నేరు, తీగల వంతెన భూ నిర్వాసితులతో జేసీ భేటీ



**ఖమ్మం, ఏప్రిల్ 15 (జనం సాక్షి) :** ప్రభుత్వం చేపట్టిన రిటైనింగ్ వాల్ నిర్వాసితులు, తీగల వంతెన బాధితులతో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తో చర్చలు జరిపి మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ మాట్లాడుతూ 2013 సంవత్సరం ప్రభుత్వం చేసిన చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.నిర్వాసితులకు న్యాయం తగిన న్యాయం చేయడంలో అధికారులు ఒక తీరుగా, మంత్రులు ఒక తీరుగా వ్యవహరిస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ త్రీ టౌన్ కార్యదర్శి భుక్యా శ్రీనువాసురావు, కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, ఖాసీం , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా సైనికులే కాంగ్రెస్ పార్టీకి బలం

- భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి



**భువనగిరి, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి రావడానికి ముఖ్య కారకులు సోషల్ మీడియా సైనికులే అని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు, మంగళవారం నాడు పెద్ద అంబర్ పేటలోని తన క్యాంప్ కార్యాలయంలో భువనగిరి పార్లమెంట్ సోషల్ మీడియా సైనికులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు, పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన చర్యలపై వారికి దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి చిత్తశుద్ధితో పనిచేస్తూ ప్రజాపాలన అందిస్తుందనీ సన్న బియ్యం, ఉచిత విద్యుత్తు, 500కు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, యువకులకు స్వయం ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం ఇలా పలు రకాల పథకాలను ప్రవేశపెట్టి ప్రజల కోసం పనిచేస్తుందనీ వీటన్నిటి గురించి ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చెయ్యాలని సూచించారు. ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా పార్టీ నాయకత్వాన్ని బలపరచాలని అన్నారు, కాంగ్రెస్ పార్టీ సముద్రం లాంటిదని, పనిచేసిన గారికి ఖచ్చితంగా సరైన సమయంలో సరైన పదవులు, సముచితమైన గౌరవం ఇస్తుందని తెలిపారు, రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా కంకణబబద్దులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలు నియోజకవర్గాల నుండి సోషల్ మీడియా కోఆర్డినేటర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ హత్య కేసులో 4గురు నిందితుల అరెస్ట్





**వేములవాడ, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** వేములవాడ పట్టణానికి చెందిన మృతుడు చెట్టిపెల్లి పరుశురాములును హత్య చేసిన స్నేహితులను పట్టుకొని డిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ శేషాద్రినీ రెడ్డి వివరాలు వెల్లడించారు. హత్య కేసులో నిందుతులైన బైరెడ్డి వినయ్, ఈర్ల సాయి, వస్తాద్ అఖిల్, నేదురి రాజేశ్ అడ్డగట్ల మనోజ్ కుమార్ అనువారు గతంలో కలిసి తిరిగేవారని వీరందరి పైన గంజాయి కేసులు, హత్య కేసులు, ఇతర కేసులు వివిధ పోలీస్ స్టేషన్ల లో నమోదు కాగా చాలాసార్లు జైలుకు కూడా వెళ్లి వచ్చినారు. గత కొంతకాలంగా మృతుడైన పరుశురాములు మిగతా ఐదుగురితో ఉండకుండా తన పని తాను చేసుకుంటూ ఇంటి వద్ద ఉంటూ ఉండగా, కొద్ది రోజుల క్రితం ఐదుగురు నిందితుల పైన వివిధ పోలీస్ స్టేషన్ల లో గంజాయి కేసులు నమోదు కాగా, అట్టి గంజాయి కేసులు కావడానికి మృతుడైన పరుశురాములే కారణమని పోలీసులకు సమాచారం ఇస్తున్నాడు అన్న అనుమానంతో ఎలాగైనా పరశు రాములను చంపితేనే మాపై గంజాయి కేసులు కావని, సులువుగా గంజాయి వ్యాపారం చేయవచ్చునని, పోలీసులకు దొరకమని, తద్వారా వచ్చిన డబ్బులతో జల్సాలు చేయవచ్చునని అయిదుగురు నిందితులు భావించి ఈ నెల 13 న ఆదివారం రోజున ముందుగా వేసుకున్న పథకం ప్రకారం మృతుడు పరుశరాములు వేములవాడ రెండో బైపాస్ రోడ్డున గల మహా లింగేశ్వర ఫంక్షన్ హాల్ పక్కనగల స్టోర్ రూమ్ బిల్డింగ్ పైన ఒంటరిగా ఉండడం చూసి ఎలాగైనా చంపాలనే ఉద్దేశంతో తమ వెంట తెచ్చుకున్న గొడ్డల్లు, కత్తితో ముగ్గురు నిందితులు అయిన బైరెడ్డి వినయ్, ఈర్ల సాయి, వస్తాద్ అఖిల్ లు మృతున్ని విచక్షణారహితంగా దాడి చేసి చంపినారని మరో నిందితుడు రాజేష్ బయట ఎవరు రాకుండా గేటు వేసినాడని మరో నిందితుడు అయిన అడ్డగట్ల మనోజ్ కుమార్ వీరందరూ జైలుకు వెళ్తే బెయిల్ తీసుకురావడానికి తాను బయట ఉంటానని చెప్పి వీరందరినీ హత్య చేయడానికి పంపించినాడని మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేసి మంగళవారం రోజు ఉదయం 10.00 గంటలకు అయ్యోరు పల్లి గ్రామ శివారులో పట్టుకొని పంచనామా నిర్వహించి నిందుతుల నుండి పర్శరాములును చంపడానికి వాడిన రెండు గొడ్డళ్లను, ఒక కత్తిని, 2 బైక్ లను , 2 సెల్ ఫోన్ లను స్వాదినపర్చుకున్నామ అని పరారీలో ఉన్న మిగతా నిందితుడు మనోజ్ కుమార్ కోసం గాలిస్తున్నామని వేములవాడ ఏ ఎస్ పి శేషాద్రి నీ రెడ్డి తెలిపారు.

## ఇది వసతి గృహమా.. లేక పశువుల కొట్టమా..?

- హాస్టల్ వార్డెన్‌పై మండిపడ్డ మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్



**కౌడిపల్లి, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** మెదక్ జిల్లా కౌడిపల్లి ఇంటిగ్రేటెడ్ బాలికల వసతి గృహంలో ఆదివారం ఫుడ్ పాయిజన్ జరిగి 30 మంది విద్యార్థులు హాస్పిటల్ పాలైన సంఘటన తెలుసుకొని బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ మంగళవారం హాస్టల్ ని సందర్శించారు. మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ... హాస్టల్లో విద్యార్థులకు ఏ ఒక్క వసతి సరిగా లేకపోవడం ఏమిటని హాస్టల్ వార్డెన్ పై మండిపడ్డారు. హాస్టల్ మొత్తం చెత్తాచెదారంతో నిండుకు పోయింది ఇన్ని రోజులు విద్యార్థులు హాస్టల్లో ఎలా ఉన్నారో ఎంత నరకం అనుభవించారో చూస్తుంటేనే అర్థమవుతుంది. విద్యార్థులకు ప్రభుత్వం తరఫున వచ్చే ఆహారాన్ని కూడా సరిగ్గా మెనూ ప్రకారం అందించకుండా హాస్టల్ వార్డెన్ మింగడం ఏమిటని మీడియా ద్వారా ప్రశ్నించారు. స్టోర్ రూమ్‌కి వెళ్లి తనిఖీ చేయక 200 మంది విద్యార్థులకు పైగా ఉన్న హాస్టల్లో కనీసం కిలో పప్పు, పది కిలోల కూరగాయలు కూడా సరిగా లేకపోవడం ఏమిటని మండిపడ్డారు. మీడియా ముఖంగా వార్డెన్ ని నిలదీశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి విద్యార్థులకు ఇలా అరకొర వసతులు కాకుండా సంపూర్ణ వసతులతో కూడిన మెనూ ప్రకారం మంచి పౌష్టికాహారం అందించి హాస్టల్ పరిసర ప్రాంతాలు కూడా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండే విధంగా చూడాలని అన్నారు.

## పేదవారికి అన్నం పెట్టడం ఎంతో తృప్తి



**చౌటుప్పల్, ఏప్రిల్ 15 (జనం సాక్షి) :** పేదవాడికి పట్టెడన్నం పెట్టడంలో ఎంతో తృప్తి ఉందని ప్రముఖ సినీ హాస్యనటుడు, మాజీ మంత్రి బాబు మోహన్ అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని అమ్మనాన్న ఆశ్రమాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. అనాథశ్రమంలో నిర్మించిన శివాలయం వద్ద పూజలు నిర్వహించారు. అనాధ్రమంలో సేవలు పొందుతున్న అనాధలతో కొద్దిసేపు మాట్లాడారు. అనాథశ్రయం మొత్తం కలియతిరిగి పరిశీలించారు. అనాధలకు అన్నదానం చేశారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా శంకర్ చేస్తున్న సేవలు తెలుసుకున్నానని, ఈరోజు ఇక్కడ రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. అనాధశ్రమంలో నిర్మిస్తున్న శివాలయంకు తన వంతు సహకారం అందిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అనాధ్రశమం నిర్వహకులు గట్టు శంకర్, గట్టు శ్రావణి, శ్యామ్, విర్వాత్‌అలీ, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల విగ్రహాల ఏర్పాటు అభినందనీయం



**రామన్నపేట, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** మహనీయుల ఆశయాలను సాధించి, వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. మండలంలోని మునిపంపుల గ్రామంలో మహనీయులు అయినటువంటి ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, స్త్రీ జనోద్ధారకుడు సంఘసంస్కర్త శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాలను ఎమ్మెల్యేలు ఆవిష్కరించారు. మునిపంపుల ఎంప్లాయిస్ అండ్ రిటైరీస్ అసోసియేషన్ అధ్యక్షులు గంటెపాక నరసింహ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వేముల వీరేశం మాట్లాడుతూ.. సమాజంలో సమానత్వం, విద్య, హక్కుల సాధన కోసం ఈ మహనీయుల జీవితాలు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. యువత చెడు దారులు డ్రగ్స్ జోలికి, బెట్టింగ్ యాప్ జోలికి వెళ్ళి యువత తన ప్రాణాలను పోగొట్టుకోవద్దని అన్నారు. గ్రామాల్లో దానిని అరికట్టడానికి నా శాయశక్తుల ప్రయత్నం చేస్తానని తెలిపారు. మునిపంపుల నుండి ఒక గొప్ప వ్యక్తి ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచి తన సొంత గ్రామానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మన నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేశం చేతుల మీదుగా మన గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేయించుకుందామని వాటికి నేను నా వంతు తోడ్పడును మరియు చేయూత అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిపంపుల ఎంప్లాయిస్ అండ్ రిటైరీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఉయ్యాల బిక్షమయ్య, మునిపంపుల గ్రామ ఉద్యోగులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.




## చేతికే ఎయిర్‌టెల్ సిమ్ కార్డ్...

- స్టోర్ కెళ్లకుండానే 10 నిమిషాల్లోనే డెలివరీ
- ఎయిర్‌టెల్‌తో 'బ్లింకిట్' జట్టు

**జనంసాక్షి:**ప్రముఖ టెలికాం కంపెనీ ఎయిర్‌టెల్ క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్ బ్లింకిట్‌తో జట్టుకట్టింది. కేవలం 10 నిమిషాల్లోనే సిమ్ కార్డును యూజర్లకు అందించేందుకు భాగస్వామ్యం కుదుర్చుకుంది. తొలి దశలో హైదరాబాద్, దిల్లీ, గురుగ్రామ్, ముంబయి, లఖ్‌నవూ, కోల్‌కతా వంటి 16 ప్రధాన నగరాల్లో ఈ సేవలను ప్రారంభిస్తున్నట్లు ఎయిర్‌టెల్ ఓ ప్రకటనలో పేర్కొంది. దశలవారీగా మిగిలిన నగరాలు, పట్టణాలకు ఈ సేవలను విస్తరించనున్నామని తెలిపింది.కేవలం రూ.49 నామమాత్రపు రుసుము చెల్లించి సిమ్ కార్డు పొందొచ్చని ఎయిర్‌టెల్ తెలిపింది. సిమ్‌కార్డు డెలివరీ అయిన తర్వాత ఆధార్ కేవైసీ సాయంతో సిమ్‌కార్డును యాక్టివేట్ చేసుకోవచ్చు. ప్రీపెయిడ్, పోస్ట్ పెయిడ్‌లో దేన్నయినా యూజర్లు ఎంచుకోవచ్చు. మొబైల్ నంబర్ పోర్టబిలిటీ ద్వారా ఎయిర్‌టెల్ నెట్‌వర్క్‌లోకి రావాలనుకునే వారు సైతం ఈ సేవలను వినియోగించుకోవచ్చు. ఏదైనా సహకారం కావాల్సి వస్తే ఎయిర్‌టెల్ థ్యాంక్స్ ద్వారా పొందొచ్చు. సిమ్ కార్డు డెలివరీ అయిన 15 రోజుల్లో యాక్టివేషన్ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుందని ఎయిర్‌టెల్ తెలిపింది. ఎయిర్‌టెల్ కస్టమర్లకు సులువైన మార్గంలో సేవలందించడంలో భాగంగా బ్లింకిట్‌తో జట్టుకట్టినట్లు ఎయిర్‌టెల్ మార్కెటింగ్ డైరెక్టర్ సిద్ధార్థ్ శర్మ పేర్కొన్నారు. ప్రస్తుతానికి 16 నగరాల్లో ఈ సేవలు ప్రారంభించామని, త్వరలో మరిన్ని నగరాలకు విస్తరించనున్నామని తెలిపారు. ఈ భాగస్వామ్యం ద్వారా కస్టమర్ల సమయం చాలా వరకు ఆదా అవుతుందని బ్లింకిట్ సీఈఓ అల్బిందర్ దిండ్సా పేర్కొన్నారు.

## రూ.6,499కే రెడ్‌మీ ఎంట్రీ లెవల్ ఫోన్

### - 32 ఎంపీ కెమెరా

**జనంసాక్షి:**షావోమికి చెందిన సబ్‌బ్రాండ్ రెడ్‌మీ ఎంట్రీ లెవల్‌లో కొత్త స్మార్ట్‌ఫోన్‌ను లాంచ్ చేసింది. కొన్నిరోజుల క్రితం గ్లోబల్‌గా ఎంపిక చేసిన మార్కెట్లలో ఇప్పటికే లాంచ్ రెడ్‌మీ ఏ5ను తాజాగా భారత్‌కు తీసుకొచ్చింది. గో ఎడిషన్‌తో ఈ ఫోన్ పని చేస్తుంది. 4జీకి మాత్రమే సపోర్ట్ చేస్తుంది. ఎవరైతే ఫీచర్ ఫోన్ నుంచి స్మార్ట్‌ఫోన్‌కు మారాలనుకుంటారో వారికి ఉపయుక్తంగా ఉంటుంది. సెకండరీ ఫోన్‌గానూ వాడుకోవచ్చు.ఇక ఫీచర్ల విషయానికొస్తే.. రెడ్‌మీ ఏ5 ఆండ్రాయిడ్ గో ఎడిషన్‌తో పనిచేస్తుంది. 6.88 అంగుళాల హెచ్‌డీం డిస్‌ప్లే, 120%ఎఓ% రిఫ్రెష్ రేటుతో వస్తోంది. ఆక్టాకోర్ టీ7250 ప్రాసెసర్‌తో పనిచేస్తుంది. వెనకవైపు 32 ఎంపీ కెమెరా ఉంది. ముందువైపు 8ఎంపీ కెమెరా ఇచ్చారు. వైఫై, బ్లూటూత్, యూఎస్‌బీ టైప్-సి పోర్ట్, 3.5 ఎంఎం హెడ్‌ఫోన్ జాక్ ఉన్నాయి. సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉంది. 5,200 ఎంఏహెచ్ బ్యాటరీ ఇచ్చారు. 15%ఔ% ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. ఈ ఫోన్ రెండు వేరియంట్లలో లభిస్తుంది. 3జీబీం 64జీబీ వేరియంట్ ధర రూ.6,499గా కంపెనీ నిర్ణయించింది. 4జీబీం128జీబీ వేరియంట్ రూ.7,499కు లభిస్తుంది. మైక్రోఎస్‌డీ కార్డ్ సాయంతో 1టీబీ వరకు మెమొరీని పెంచుకోవచ్చు.

# పుంజుకున్న సెన్సెక్స్

- భారీ లాభాల్లో సూచీలు..
- సెన్సెక్స్ 1600 పాయింట్లు జంప్
- బ్యాంకింగ్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు..




**జనంసాక్షి:** వివిధ దేశాలపై విధించిన ప్రతీకార సుంకాలను తాత్కాలికంగా వాయిదా వేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను ఆ సుంకాల జాబితా నుంచి తొలగిస్తూ చేసిన ప్రకటన మార్కెట్లలో కొత్త ఉత్సాహం నింపింది. అంతర్జాతీయ మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ లాభపడ్డాయి. సెన్సెక్స్ 1500 పాయింట్లకు పైగా లాభపడగా.. నిఫ్టీ 500 పాయింట్లు పైకెగసింది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ ఒక్క రోజులో రూ.8.7 లక్షల కోట్లు పెరిగి రూ.410.24 లక్షల కోట్లకు చేరింది.అంతర్జాతీయ మార్కెట్ల సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 76,852.06 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 75,157.26) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 76,907.63 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1577.63 పాయింట్ల లాభంతో 76,734.89 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 500 పాయింట్లు లాభపడి 23,328.55 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.77గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో హిందుస్థాన్ యూనిలీవర్, ఐటీసీ మినహా మిగిలిన అన్ని స్టాక్స్ లాభపడ్డాయి. ఇండస్ ఇండ్ బ్యాంక్, టాటా మోటార్స్, ఎల్‌అండ్‌టీ, యాక్సిస్ బ్యాంక్, అదానీ పోర్ట్స్ షేర్లు ప్రధానంగా లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,242 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

**కారణాలు ఇవీ..**

స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను ప్రతీకార సుంకాల నుంచి మినహాయిస్తూ అమెరికా తీసుకున్న నిర్ణయం మార్కెట్లో కొనుగోళ్ల మద్దతుకు కారణమైంది. హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నేడు 3 శాతం మేర రాణించాయి. సెన్సెక్స్ 1577 పాయింట్లు రాణించడంలో ఈ రెండు బ్యాంకులే దాదాపు 638 పాయింట్ల మేర దోహదపడ్డాయి.ఆటో సెక్టార్‌కు కూడా టారిఫ్‌ల నుంచి మినహాయింపు లభిస్తుందన్న అంచనాలతో నిఫ్టీ ఆటో ఇండెక్స్ నేడు 3 శాతం మేర లాభపడింది. సంవర్ధనా మదర్‌సన్స్, భారత్ ఫోర్జ్, టాటా మోటార్స్ షేర్లు రాణించాయి.నిన్నటి అమెరికా మార్కెట్లతోపాటు నేడు ఆసియా మార్కెట్లు రాణించడమూ మన మార్కెట్లపై సానుకూల ప్రభావం చూపింది. జపాన్, హాంకాంగ్, షాంఘై మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. అమెరికా డాలర్ ఇండెక్స్ బలహీనపడడం మన లాంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లకు కలిసొస్తోందని నిపుణులు చెబుతున్నారు. విదేశీ పెట్టుబడులు తరలిరావడం వల్ల రూపాయి మీద కూడా ఒత్తిడి తగ్గుతుంది.దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో కొనసాగుతున్నాయి. ట్రంప్ టారిఫ్‌లకు విరామం ప్రకటించడం, అమెరికా మార్కెట్లు లాభాల్లో ముగియడం, ఇటీవల ఆర్‌బీఐ రెపో రేటును తగ్గించడం వంటి సానుకూలతల నేపథ్యంలో మంగళవారం దేశీయ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ట్రేడవుతున్నాయి.సెన్సెక్స్ 1600 పాయింట్ల లాభంతో కొనసాగుతుండగా.. నిఫ్టీ 23 వేల ఎగువన ట్రేడ్ అవుతోంది. మధ్యాహ్నం 1.40 గంటలకు సెన్సెక్స్ 1,631.72 పాయింట్లు పుంజుకొని 76,788.98 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 501 పాయింట్లు ఎగబాకి 23,330.50 దగ్గర కొనసాగుతోంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 85.84గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఐటీసీ, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభాల్లో కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ఇండస్ ఇండ్ బ్యాంక్, ఎల్‌అండ్‌టీ, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్, అదానీ పోర్ట్స్ షేర్లు భారీ లాభాల్లో కొనసాగుతున్నాయి.ఇటీవల టారిఫ్‌లకు తాత్కాలిక విరామం ప్రకటించిన ట్రంప్.. ప్రతీకార సుంకాల జాబితా నుంచి స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లు, కొన్ని ఇతర ఎలక్ట్రానిక్స్ వస్తువులను మినహాయిస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో సోమవారం అమెరికా మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. నేడు ఆసియా మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ లాభాల్లో కదలాడుతున్నాయి.

## ఊహించని ధరలో మోటో నుంచి ఎడ్జ్ 60 స్టైలస్..



**జనంసాక్షి:**ప్రముఖ మొబైల్ తయారీ సంస్థ మోటోరొలా దూకుడు పెంచింది. ఎడ్జ్ ఫోన్స్‌తో తనకంటూ ప్రత్యేక మార్కెట్‌ను క్రియేట్ చేసుకున్న ఈ కంపెనీ.. ఎడ్జ్ 60 సిరీస్‌లో ఫోన్లను ఒక్కొక్కటిగా విడుదల చేస్తోంది. తాజాగా అందుబాటు ధరలో ఎడ్జ్ 60 స్టైలస్‌ను విడుదల చేసింది. సాధారణంగా శాంసంగ్ వంటి కంపెనీలు ప్రీమియం ఫోన్లలో స్టైలస్ సదుపాయాన్ని ఇస్తుంటాయి. మరి మోటో తీసుకొచ్చిన ఈ కొత్త ఫోన్ ధర, ఇతర వివరాలు చూద్దాం. మోటో ఎడ్జ్ 60 స్టైలస్ 6.7 అంగుళాల 1.5%ఎ% పీఓఎల్ఈడీ, 120%ఎఓ% రిఫ్రెష్ రేటు కలిగిన డిస్‌ప్లేతో వస్తోంది. హెచ్‌డీఆర్ 10ం సపోర్ట్ చేస్తుంది. క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ 7ఎస్ జన్2 ప్రాసెసర్‌తో వస్తోంది. ఔటాఫ్ ది బాక్స్ ఆండ్రాయిడ్ 15తో ఈ ఫోన్ పనిచేస్తుంది. రెండేళ్ల పాటు సాఫ్ట్‌వేర్, మూడేళ్ల సెక్యూరిటీ అప్‌డేట్స్ ఇవ్వనున్నట్లు కంపెనీ తెలిపింది. ఇక వెనుక వైపు 50 ఎంపీ ప్రధాన కెమెరా ఇచ్చారు. 13 ఎంపీ అల్ట్రా వైడ్ యాంగిల్ కెమెరా ఉంది. 32 ఎంపీ ఫ్రంట్ కెమెరా ఇచ్చారు. 5000 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది. 68%ఔ% ఫాస్ట్ ఛార్జర్‌కు సపోర్ట్ చేస్తుంది. బాక్సులోనే ఛార్జర్‌ను ఇస్తున్నారు. 15%ఔ% రివర్స్ ఛార్జింగ్‌కు కూడా సపోర్ట్ చేస్తుంది. ఐపీ68 రేటింగ్, వైఫై6, డ్యూయల్ స్టీరియో స్పీకర్స్‌తో పాటు 3.5 ఎంఎం జాక్ వంటి సదుపాయాలు ఉన్నాయి. ఇక స్టైలస్ విషయానికొస్తే ఫోన్‌లోనే ఇన్‌బిల్ట్‌గా ఉంటుంది. దీన్ని బయటకు తీయగానే నోట్స్ ఓపెన్ అవుతుంది. దీంట్లో మీకు కావాల్సిన విషయాలు రాసుకుని నోట్స్‌లో సేవ్ చేసుకోవచ్చు. స్కెచ్ టు ఇమేజ్ ఆప్షన్ ద్వారా మీరు డ్రాయింగ్ వేసి దానికి ఇమేజ్ రూపం ఇవ్వొచ్చు. చిన్న చిన్న మ్యాథ్‌మెటిక్ ప్రాబ్లమ్స్‌ను కూడా ఇది పరిష్కరిస్తుంది. సింగిల్ వేరియంట్‌లో ఈ ఫోన్‌ను తీసుకొచ్చారు. 8జీబీం256 జీబీ వేరియంట్ ధరను రూ.22,999గా కంపెనీ నిర్ణయించిది. యాక్సిస్ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ బ్యాంక్ లేదా ఎక్స్ఛేంజీ బోనస్ ద్వారా రూ.1000 తగ్గింపు పొందొచ్చు. ఏప్రిల్ 23 నుంచి ఫ్లిప్‌కార్ట్, మోటో వెబ్‌సైట్, రిటైల్ స్టోర్లలో కొనుగోలు చేయొచ్చు.

## గుడ్ల ధరలు

హైదరాబాద్ ₹ 4.00 | వరంగల్ ₹ 4.02

**బంగారం ధరలు (10 గ్రాములు)**
హైదరాబాద్
₹ 87,200 (22 క్యారెట్లు) | ₹ 95,180 (24 క్యారెట్లు)

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹ 1,09,800

## స్విగ్గీ నుంచి మరో కొత్త యాప్..

### ప్రొఫెషనల్స్‌తో 'పింగ్' అవ్వొచ్చు!



**జనంసాక్షి:**ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ మరో కొత్త రంగంలోకి ఎంట్రీ ఇచ్చింది. ఫుడ్ డెలివరీ, క్విక్ కామర్స్ విభాగాల్లో సేవలందిస్తున్న ఈ సంస్థ తాజాగా హెల్త్, వెల్‌నెస్, ఆస్ట్రాలజర్, ఈవెంట్ ప్లానర్ వంటి ప్రొఫెషనల్స్‌తో కనెక్ట్ అయ్యేందుకు పింగ్ పేరిట ఏఐ ఆధారిత ప్లాట్‌ఫామ్‌ను లాంచ్ చేసింది.ప్రొఫెషనల్ సర్వీస్ మార్కెట్‌కు పెరుగుతున్న ఆదరణ దృష్ట్యా దీన్ని తీసుకొచ్చింది. ఆండ్రాయిడ్, ఐఓఎస్ యూజర్లకు ఈ యాప్ అందుబాటులో ఉంటుంది.ఆధునిక యుగంలో మన జీవితాలు పరుగులు పెడుతున్నాయని, ఈ క్రమంలో ట్యాక్స్ ప్లానర్లు, యోగా ట్రైనర్లు వంటి వారు మనకు అవసరం అవుతున్నారని స్విగ్గీ ఇన్నోవేషన్ హెడ్, సంస్థ సహ వ్యవస్థాపకుడు నందన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా ప్రొఫెషనల్స్‌తో కనెక్ట్ కావొచ్చన్నారు. ప్రస్తుతానికి బెంగళూరు యూజర్లకు అందుబాటులో ఉంది. దేశవ్యాప్తంగా 10 వేల మందికి పైగా నిపుణులను చేర్చుకోవడమే లక్ష్యమని కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. ఫైనాన్షియల్ ట్రైనర్, యోగా ఇన్‌స్ట్రక్టర్, న్యూట్రిషనలిస్టు, థెరపిస్టు, ఇన్వెస్ట్‌మెంట్ కన్సల్టెంట్, ఆస్ట్రాలజర్, న్యూమరాలజిస్ట్, ట్రిప్ ప్లానర్, ట్రావెల్ అడ్వైజర్, మ్యూజిక్, డ్యాన్స్, కెరీర్ అడ్వైజర్ వంటి వృత్తి నిపుణులు ఈ ప్లాట్‌ఫామ్‌లో అందుబాటులో ఉంటారు.

## చైనా ఎగుమతులు పైపైకి..

- మార్చిలో 12.4% పెరిగాయ్
- దిగుమతులు 4.3% తగ్గాయ్

బ్యాంకాక్: ఏడాది క్రితంతో పోలిస్తే, గత నెలలో తమ ఎగుమతులు 12.4% పెరిగాయని చైనా ప్రభుత్వం సోమవారం వెల్లడించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధిక టారిఫ్‌లు విధిస్తామని హెచ్చరిస్తున్న నేపథ్యంలో.. చైనా కంపెనీలు ముందుగానే అధికంగా ఉత్పత్తి చేసి, ఎగుమతులు చేయడమే ఇందుకు కారణమని పేర్కొంది. ఇదే సమయంలో దిగుమతులు 4.3% తగ్గాయి. ఈ ఏడాది తొలి 3 నెలల్లో కలిపి ఎగుమతులు 5.8% పెరిగాయని, దిగుమతులు 7% తగ్గాయని కస్టమ్స్ అడ్మినిస్ట్రేషన్ తెలిపింది. నీ అమెరికాకు ఎగుమతులు 4.5% పెరగడంతో, ఆ దేశంతో చైనా వాణిజ్య మిగులు గత నెలలో 27.6 బిలియన్ డాలర్లుగా నమోదైంది. తొలి త్రైమాసికానికి వాణిజ్య మిగులు 76.6 బి.డాలర్లుగా ఉంది.ట్రంప్ ఇటీవల చేసిన వాణిజ్య విధానాల సవరణల్లో భాగంగా, అమెరికాకు చైనా ఎగుమతి చేస్తున్న అధిక భాగం ఉత్పత్తులపై 145% సుంకం పడుతుంది. నీ చైనా నుంచి పొరుగున ఉన్న ఆగ్నేయాసియా దేశాలకు ఎగుమతులు 17%, ఆఫ్రికాకు 11% పెరిగాయి.వాణిజ్య బంధాల బలోపేతానికి అధ్యక్షుడి యత్నాలు: చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ వియత్నాంలో పర్యటించడంతో పాటు మలేషియా, కంబోడియాలకు వెళ్లనున్నారు. వివిధ దేశాలపై అధిక టారిఫ్‌లు అమలు చేయడాన్ని 90 రోజుల పాటు ట్రంప్ వాయిదా వేసినా, ఈ సమస్యను ఎదుర్కొంటున్న ఇతర ఆసియా దేశాలతో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారు.



## జాతీయం అంతర్జాతీయం

## ఆ మెయిల్స్‌లో పూర్తి సమాచారం లేదు

### అతిపెద్ద యాంటీ ట్రస్ట్ ట్రయల్‌లో జుకర్‌బర్గ్



**జనంసాక్షి:**టెక్ దిగ్గజం, ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ అతిపెద్ద యాంటీ ట్రస్ట్ ట్రయల్‌ను ఎదుర్కొంటున్నారు. యూఎస్ ఫెడరల్ ట్రేడ్ కమిషన్ సోమవారం నుంచి ఆయన్ను విచారిస్తోంది. మార్కెట్లో గుత్తాధిపత్యం ఆరోపణలపై ప్రశ్నల వర్షం కురిపిస్తోంది. పోటీని తొలగించడానికి దీర్ఘకాలిక వ్యూహంలో భాగంగానే ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్‌ను మెటా కొనుగోలు చేసిందని ఎఫ్‌టీసీ ఆరోపించింది. సామాజిక మాధ్యమ రంగంలో ఏకఛత్రాధిపత్యం కోసం ఆ కంపెనీ ప్రయత్నించిందని దుయ్యబట్టింది. ఈసందర్భంగా కొన్ని అంతర్గత మెయిల్స్‌ను కమిషన్ ప్రస్తావించింది. అందులో మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ చేసిన ఈ-మెయిల్ కూడా ఉంది. 'పోటీ పడడం కంటే వాటిని కొనుగోలు చేయడమే ఉత్తమం' అని జుకర్‌బర్గ్ ఆ సందేశంలో పేర్కొన్నారని, దాన్ని బట్టి వారి వ్యూహం ఏంటో అర్థమవుతుందని కమిషన్ వ్యాఖ్యానించింది. అయితే వాట్సప్, ఇన్‌స్టా కొనుగోలు విషయంలో మెటా తీసుకున్న నిర్ణయాలను జుకర్‌బర్గ్ సమర్థించుకున్నారు. ఆ మెయిల్స్ చర్చల ప్రారంభ దశలోనివని, అవి పూర్తి చర్చలను ప్రతిబింబించడం లేదని అని ఆయన తెలిపారు. ఇన్‌స్టా, వాట్సాప్ రెండూ మెటా యాజమాన్యంలో గణనీయంగా అభివృద్ధి చెందాయని వివరించారు. ఆ సంస్థ న్యాయవాద బృందం కూడా ఈ గుత్తాధిపత్య వాదనలను తోసిపుచ్చింది. దశాబ్దం కిత్రం చేసుకున్న ఒప్పందాల గురించి ఇప్పుడు ఎందుకు విచారిస్తున్నారని ప్రశ్నించింది.విచారణపై మెటా న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. తమ కంపెనీ పెట్టుబడులు పెట్టకపోయి ఉంటే.. ఆ యాప్స్‌నకు ఇంత ఆదరణ వచ్చేది కాదని మెటా న్యాయవాది తమ ఫైలింగ్‌లో పేర్కొన్నారు. ఒకవేళ, కోర్టు ఉత్తర్వులు మెటాకు వ్యతిరేకంగా వస్తే.. కమిషన్ తీసుకునే నిర్ణయాలు కీలకం కానుంది. ఫలితంగా ఈ టెక్ కంపెనీ ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్‌ను విక్రయించాల్సి రావొచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ కంపెనీ ఆదాయంలో 50శాతం ఇన్‌స్టా నుంచి ఆర్జిస్తున్నదేనని తెలుస్తోంది. అయితే మెటా నుంచి వాటిని విడదీయడం అంత సులభమైన ప్రక్రియ ఏమీ కాదని తెలుస్తోంది.గతంలో డొనాల్డ్ ట్రంప్, జుకర్ బర్గ్ మధ్య సరైన సంబంధాలు ఉండేవి కాదు. అయితే ట్రంప్ మరోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ విభేదాలు కాస్త సమసిపోయాయి. కొన్ని నెలల క్రితం జుకర్‌బర్గ్.. అధ్యక్షుడికి సంబంధించిన నిధికి 10 లక్షల డాలర్లు విరాళం కూడా ఇచ్చారు. ఈనేపథ్యంలో ట్రంప్ అధికారంలోకి రావడంతో విచారణ నిలిచిపోతుందని ఆయన ఆశలు పెట్టుకున్నప్పటికీ.. ఫలితం లేనట్టు కనిపిస్తోంది.

## తొలివిడత చర్చలు సానుకూలంగానే..

### తొలిసారి స్పందించిన ఇరాన్ సుప్రీం లీడర్

టెహ్రాన్(జనంసాక్షి):అమెరికాతో జరుగుతోన్న అణు చర్చలపై ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ తొలిసారి స్పందించారు. తొలివిడత చర్చలు సానుకూలంగానే సాగినట్లు వెల్లడించారు. "మరీ అంత ఆశావాదంగానూ మరీ అంత నిరాశావాదంగానూ లేము" అని ఖమేనీ పేర్కొన్నారు. సానుకూలం అనే పదం వాడుతూనే.. అమెరికాపై ఆయన అనుమానాలు వ్యక్తంచేశారు. దేశవ్యవహారాలను చర్చలతో ముడిపెట్టవద్దని అధికారులకు సూచించారు ఇరాన్ అణు కార్యక్రమంపై అమెరికాతో చర్చల్లో తొలి అడుగు పడిన సంగతి తెలిసిందే. గత శనివారం ఒమన్ రాజధాని మస్కట్‌లో జరిగిన పరోక్ష సమావేశంలో చర్చలను కొనసాగించాలని రెండు దేశాలు నిర్ణయించాయి. ఈ వారం వారు మళ్లీ సమావేశం కానున్నారు. దీంతో దశాబ్దాలుగా రెండు దేశాల మధ్య కొనసాగుతున్న వివాదానికి పరిష్కార దిశగా తొలి అడుగు పడినట్లయింది. పశ్చిమాసియాలో అమెరికా రాయబారి విట్‌కాఫ్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీలు మస్కట్ శివారల్లో ఒమన్ ఏర్పాటు చేసిన వేదికలో కూర్చున్నారు. ఇద్దరి అభిప్రాయాలను, ప్రతిపాదనలను.. మధ్యవర్తిగా ఉన్న ఒమన్ ప్రతినిధి ఒకరి నుంచి మరొకరికి వివరించారు. సమావేశం చివర్లో ఒమన్ విదేశాంగ మంత్రి సమక్షంలో విట్‌కాఫ్, అబ్బాస్‌లు కొద్దిసేపు నేరుగా మాట్లాడుకున్నారు. సమావేశానంతరం అరాగ్చీ ఇరాన్ ప్రభుత్వ టీవీతో మాట్లాడారు. ఈ నెల 19వ తేదీన మళ్లీ సమావేశమవుతామని తెలిపారు. అణు కార్యక్రమాన్ని విరమించుకుంటున్నామన్న ఇరాన్‌తో దౌత్య పరిష్కారానికి సిద్ధమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అయితే చర్చలు విఫలమైతే ఇరాన్‌కు భారీ ముప్పు తప్పదని హెచ్చరించారు.



అత్యాచార కేసులో అభ్యంతరకర వ్యాఖ్యలు..

## అలహాబాద్ హైకోర్టుపై 'సుప్రీం'ఆగ్రహం

ఢిల్లీ: పలు సంచలన తీర్పులకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోన్న అలహాబాద్ (ఉత్తర ప్రదేశ్)హైకోర్టుపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ తరహా తీర్పులతో సభ్య సమాజానికి ఎలాంటి మెసేజ్ ఇవ్వాలని అనుకుంటున్నారని ప్రశ్నించింది. ఈ మేరకు పలు కీలక వ్యాఖ్యలు చేసింది. మార్చి 17వ తేదీన ఓ మైనర్ బాలికపై జరిగిన అత్యాచార యత్నం కేసు విచారణలో జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ్ మిశ్రా సంచలన తీర్పు వెల్లడించారు. వక్షోజాలను తాకడం.. యువతి పైజామాను లాగడం లాంటి చేష్టలు అత్యాచార యత్నం కిందకు రాదని పేర్కొంటూనే.. నిందితులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి విచారణ చేపట్టాలని ఆదేశించారు. అయితే ఈ తీర్పును సుమోటోగా స్వీకరించిన దేశ సర్వోన్నత న్యాయస్థానం.. తీర్పును, న్యాయమూర్తి తీర్పు సందర్భంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ స్టే విధించింది.మైనర్ బాలిక కేసు విచారణపై తీర్పు ఇచ్చిన తర్వాత.. ఇదే తరహా మరో కేసులో.. మరో కీలక తీర్పును వెలువరించింది. అత్యాచార ఘటనలో యువతిది స్వయంకృతాపరాధమేనని వ్యాఖ్యానించింది. ఆ వ్యాఖ్యలపై మంగళవారం సుప్రీం కోర్టు స్పందించింది. అలహాబాద్ హైకోర్టు తీర్పుపై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టీన్ జార్జి మసీహ్‌తో కూడిన ధర్మాసనం విచారించింది. తీర్పులో భాగంగా బెయిల్ ఇవ్వొచ్చు. కానీ కోర్టు ఇలా వ్యాఖ్యానించవచ్చా?.అని ప్రశ్నించింది. తీర్పులు ఇచ్చే సమయంలో జడ్జీలు చేసే వ్యాఖ్యల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఈ కేసును పరిష్కరించేటప్పుడు మేము మరిన్ని కేసులను కూడా పరిశీలిస్తాం' అని జస్టిస్ గవాయి అన్నారు.ఈ సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ..'న్యాయం చేయడమే కాదు, దాని గురించి అందరూ మాట్లాడకునేలా ఉండాలి' అని అన్నారు. అలహాబాద్ కోర్టు చేసిన ఇలాంటి వ్యాఖ్యలు సామాన్యుడి దృష్టిలో ఎలా అనిపించవచ్చు అన్న విషయాన్ని జడ్జీలకు గుర్తు చేయాలని ఆయన సూచించారు. తీర్పును నాలుగు వారాల పాటు వాయిదా వేసింది. అసలేం జరిగిందంటే? గతేడాది ఢిల్లీలో పీజీ విద్యార్థినిపై ఆమె క్లాస్‌మేట్ అత్యాచారం చేసినట్లు ఓ యువతి కేసు పెట్టింది. మద్యం మత్తులో ఉన్న తనని నిందితుడు రెండు సార్లు అత్యాచారం చేశాడని ఆరోపించింది. అయితే, బాధితురాలిపై జరిగింది అత్యాచారం కాదని, పరస్పర అంగీకారంతో ఇద్దరు కలిసినట్లు నిందితుడి తరుపు న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు నిందితుడికి జైలు శిక్షను విధించింది. నిందితుడు నాటి నుంచి జైల్లో జీవితం అనుభవిస్తున్నారు.తాజాగా, ఈ కేసు నిందితుడు అలహాబాద్‌లో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌పై అలహాబాద్ హైకోర్టు జస్టిస్ సంజయ్ కుమార్ సింగ్ విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా అలహాబాద్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో బాధితురాలుగా ఉన్న యువతి ఎంఏ చదువుతోంది. ఏది తప్పో..ఏది ఒప్పో.. నైతికత గురించి ఆమెకు తెలియంది కాదు. ఒకవేళ బాధితురాలి ఆరోపణే నిజం అనుకున్నా.. ఇక్కడ సమస్యను స్వయంగా ఆమెనే ఆహ్వానించినట్లు స్పష్టంగా తెలుస్తోంది. కాబట్టి, జరిగిన దానికి ఆమె కూడా ఓ బాధ్యురాలే. ఇది ముమ్మాటికీ బాధితురాలి స్వయంకృతాపరాధమే!.
పైగా వైద్య పరీక్షల్లో కన్నెపొర చిరిగిపోయినట్లు తేలింది. కానీ లైంగిక వేధింపులు జరిగినట్లుగా వైద్యులు ఎలాంటి అభిప్రాయం వ్యక్తం చేయలేదు. ఇక ఈ కేసులో నిందితుడికి ఎలాంటి నేర చరిత్ర లేదు. బెయిల్ షరతులను ఉల్లంఘించడని హామీతో పాటు, సాక్ష్యాలను ప్రభావితం చేయలేడన్న నమ్మకం కుదిరిన తర్వాతే నిందితుడికి బెయిల్ మంజూరు చేస్తున్నాం అని జస్టిస్ సంజయ్ కుమార్ సింగ్ ఆదేశాలు జారీ చేశారు. జస్టిస్ సంజయ్ కుమార్ సింగ్ ఆదేశాలపై సుప్రీం కోర్టు స్పందిస్తూ పై విధంగా వ్యాఖ్యానించింది.

## నేటి నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె సైరన్

విశాఖ : రేపటి నుంచి స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికుల నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చారు. తొలగించిన కాంట్రాక్ట్ ఉద్యోగులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ 14వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు సమ్మెకు దిగనున్నారు. కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకు ఉక్కు పోరాట కమిటీ మద్దతు పలికింది. 'కుట్ర పూరితంగా కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపు జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలి. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని కేంద్రంపై ఒత్తిడి తేవాలి. లేని పక్షంలో పోరాటం ఉధృతం అవుతుంది' అని ఉక్కు పోరాట కమిటీ ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

# తుంగతుర్తి ఎస్సీ బాలికల హాస్టల్ పై ఏసీబీ తనిఖీలు

**తనిఖీల్లో. విస్తుబోయిన అధికారులు**

**51 మంది విద్యార్థులకు.. 25 మంది హాజరు**

**రాత్రి వేళలో విద్యార్థులు లేక హాస్టల్ కు తాళం**

**హాస్టల్ నిర్వహణ అంత అస్తవ్యస్తం**

**ఏసీబీ డిఎస్పి ఎం జగదీష్ చందన్ వెల్లడి**








**తుంగతుర్తి ఏప్రిల్ 15 (జనం సాక్షి) :**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎస్సి బాలికల హాస్టల్లో మంగళవారం ఏసీబీ అధికారుల దాడులు కలకలం రేపాయి. ఈ మేరకు ఉదయం 6 గంటలకు ఏసీబీ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులు హాస్టల్ కు వెళ్లగా తాళం వేసి ఉంది. తాళం తీసి తనిఖీలు నిర్వహించారు. తనిఖీలు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగాయి. అధికారులు మీడియాను సైతం లోపలికి అనుమతించలేదు. లోపట ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. చివరికి నాలుగు గంటలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా ఏసీబీ డి.ఎస్.పి జగదీష్ చందర్ విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో అనేక అవకతవకలు జరుగుతున్నాయని తమకు సమాచారం అందిందని అన్నారు. ఈ మేరకు బుధవారం 6 గంటలకు తుంగతుర్తి లోని ఎస్సీ బాలికల హాస్టల్ తనిఖీల్లో భాగంగా వెళ్లగా తాళం వేసి ఉందని తెలిపారు. తనిఖీల్లో తనతో పాటు ఫుడ్ ఇన్స్పెక్టర్. సానిటరీ ఇన్స్పెక్టర్. ఆడిటర్. లీగల్ మెట్రాలజీ తదితర అధికారులతో హాస్టల్లో తనిఖీలు చేశామన్నారు. హాస్టల్ కు బడ్జెట్ ఎంత మంజూర అయింది ఎంత ఖర్చు చేశారు. రికార్డ్స్

తదితర వివరాలు ఆడిటర్ చేయగా. ఫుడ్ ఇన్స్పెక్టర్ వంటగది. వంటలు ఇతర సరుకులను తనిఖీ చేశారని సానిటరీ ఇన్స్పెక్టర్. బాత్రూములు. పరిసరాలు తనిఖీ చేశారని తెలిపారు వారు ఇచ్చిన నివేదికలు సైతం విస్తుబోయే విధంగా ఉన్నాయన్నారు. పరిసరాల నిర్వహణ వంటగది వంట సరుకులు నిల్వ ఉండే గదిలో పురుగులు ఉన్నాయని దీనివల్ల ఫుడ్ పాయిజన్ జరిగే అవకాశాలు ఉన్నాయని. పరిసరాలు సైతం అధ్వానంగా ఉన్నాయన్నారు.. 51 మంది విద్యార్థులు అడ్మిషన్ ఉంటే అందులో 25 మంది ఉన్నారని వారు సైతం రాత్రి వేళలో హాస్టల్లో ఉండరని వారితో పాటు సిబ్బంది వార్డెన్ కూడా ఉండకుండా హాస్టల్కు తాళం వేస్తారని తెలిపారు. హాస్టల్లో రికార్డుల గురించి వార్డెన్ అడగగా రికార్డులు లేవని తాను మెయింటెన్ చేయడం లేదని తెలిపారని తెలిపారు. ముఖ్యంగా అడ్మిషన్ రిజిస్టర్ కూడా మెయిన్టైన్ చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఆడిటర్ హాస్టల్ కు సాంక్షన్ అయిన నిధులు ఖర్చు ఎంత వరకు చేశారని నివేదిక ఇచ్చారని వీరి నివేదికలన్నీ తెలంగాణ ఏసీబీ డీజీపీ ద్వారా తెలంగాణ ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తెలిపారు ఆ నివేదిక ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. పిల్లలు రాత్రి వేళలో ఎందుకు ఉండటం లేదని ప్రశ్నించగా తమకు బెడ్లు లేవని పక్కనే స్మశానం ఉందని తెలిపారు. దీంతో హాస్టల్ లో ఉన్న మౌలిక సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులకు పలు సూచనలు చేసినట్లు తెలిపారు. ఎవరైనా పనుల కోసం ప్రభుత్వ కార్యాలయానికి వెళితే అధికారులు లంచం అడిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1064 తో పాటు ట్విట్టర్x ఏసీబీ. ఫేస్బుక్ ఏసీబీ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. తనిఖీల్లో ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి. ఆడిటర్ ప్రణయ్. లీగల్ మెట్రాలజీ అధికారి చిట్టిబాబు సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు. మ్యాట్రిన్ మారుతమ్మ తదితరులు పాల్గొన్నారు

# మే 14న మిస్ వరల్డ్ టీం రాక

**రామప్పలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.**

**ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 15(జనంసాక్షి)**



: ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్పను విజిట్ చేయడానికి మిస్ వరల్డ్ టీం మే 14న రాబోతున్నదని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ శబరిష్, అదనపు కలెక్టర్లు మహేందర్ జి.సంపత్ రావులతో కలిసి రామప్పలో ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మే 14వ తేదీన ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొననున్న పలు దేశాలకు చెందిన పోటీ మహిళలు జిల్లాలోని పర్యాటక ప్రాంతమైన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్పను సందర్శించనున్న నేపథ్యంలో నేషనల్ హైవే లోని రోడ్డు పనులు మహమ్మద్ గౌస్ పల్లి నుండి జంగాలపల్లి వరకు, జంగాలపల్లి నుండి రామప్ప టెంపుల్ వరకు ఆర్ అండ్ బి రోడ్డు, రామప్ప దేవాలయం నుండి హరిత హోటల్ వరకు పంచాయతీ రాజ్ రోడ్డు, ఇంజనీరింగ్ అధికారులు ఫీల్డ్ విజిట్ చేసి రోడ్డు మరమ్మత్తు పనులను ఈనెల 30వ తారీకు వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. పాలంపేట లోని రామప్ప దేవాలయం స్వాగత ఆర్చ్ పెయింటింగ్ చేసి సుందరికరించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. హరిత కాటేజ్ లను పెయింటింగ్ తో సుందరికరించాలని, ఈ పర్యటనకు సంబంధించి అధికారులతో వాట్సాప్ గ్రూప్ తయారుచేయాలని టూరిజం అధికారులకు సూచించారు. సంబంధిత శాఖల అధికారులు ఈ పర్యటనకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు ఫోటోలు వాట్స్ అప్ గ్రూప్లో పోస్ట్ చేయాలని త్వరలో ఫీల్డ్ విజిట్ చేస్తానని, ప్రపంచ దేశాల పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేయాలని, సమన్వయంతో అధికారులు పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు, డీఎస్పీ రవీందర్, పురావస్తు శాఖ అధికారులు, జిల్లా అధికారులు, వెంకటాపూర్ మండలాధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**వరంగల్, ప్రతినిధి, ఏప్రిల్15 (జనంసాక్షి) :**



వరంగల్ జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం పై తహసీల్దార్ల తో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి సంధ్యా రాణిలు పాల్గొని భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత తాసిల్దార్లను ఆదేశించారు. ఏప్రిల్ 14 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా హైదరాబాద్ శిల్పకళా వేదిక నందు భూభారతి పోర్టల్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ల తో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో భూభారతి చట్టం అమలు తీరు పై దిశ నిర్దేశాలని అమలుచేసే తీరును జిల్లా కలెక్టర్ ఆర్డీవోలు వివిధ మండలాల తాసిల్దార్లతో సమీక్ష నిర్వహించి ఏప్రిల్ 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ప్రతి మండలంలో భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాల నిర్వహణకు షెడ్యూల్ రూపకల్పనతో పాటు అన్ని ఏర్పాట్లు చేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టం హెల్ప్ లైన్ నంబర్ 04029313999 ఏర్పాటు చేసి చట్టంపై ప్రజలకు సలహాలు, సూచనలు అందచేయాలని సూచించారు.మండల స్థాయిలో రెవెన్యూ సమస్యలపై సమగ్రమైన నోట్స్ తయారు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.భూ భారతి నూతన చట్టం ప్రకారం మాత్రమే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు, సక్సేషన్లు, సాదా బైనామ చేయాలని తెలిపారు. భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై రెవెన్యూ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలన్నారు.భూ భారతి చట్టాన్ని జిల్లాలోని మండలాన్ని ఒక పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ప్రణాళిక సిద్ధం

చేయాలని సంబందిత తహసీల్దార్లను ఆదేశించారు.భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పనకు జిల్లాలోని తెలంగాణ సంస్కృతిక సారధి కళాకారులచే విస్తృతంగా ప్రచారం చేయించాలని జిల్లా పౌర సంబంధాల అధికారిని ఆదేశించడమైనది. క్షేత్ర స్థాయిలో ప్రజల నుండి వచ్చే సమస్యలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వానికి నివేదికలు పంపాల్సి ఉంటుందని తెలిపారు. వేసవి దృష్ట్యా అవగాహన సదస్సులు నిర్వహణ లో అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి ఆర్డీవోలు వరంగల్ సత్యపాల్ రెడ్డి నర్సంపేట ఉమారాణి మరియు సంబంధిత మండలాల తాసిల్దారులు కలెక్టరేట్ సూపర్డెంట్లు పాల్గొన్నారు.

# ప్రజల ఇబ్బందులు తొలగించేందుకు డ్రైనేజీ పనులు

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :**



కరీంనగర్ లో ఇరవై రెండవ డివిజన్ సుభాష్ నగర్ లో సుడా నిధులు 20 లక్షలతో నిర్మించే డ్రైనేజీ పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... సుభాష్ చంద్రబోస్ విగ్రహం నుండి ఆరేపల్లి వెళ్లే ప్రధాన రహదారి పక్కన ముప్పై సంవత్సరాల క్రితం నిర్మించిన డ్రైనేజీ ధ్వంసమైపోవడం వల్ల మురికి నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి దుర్వాసన వస్తుందని, వర్షాలు పడ్డప్పుడు పైనుండి వచ్చే వరద నీరు ఇండ్లల్లోకి వస్తున్నాయని స్థానిక తాజా మాజీ కార్పోరేటర్ గంట కళ్యాణి శ్రీనివాస్, స్థానిక నాయకులు దండి రవీందర్, ముల్కల కవిత తదితరులు మాదృష్టికి తీసుకొచ్చి ప్రజల ఇబ్బందుల దృష్ట్యా తప్పకుండా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కోరగా సుడా నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రవణ్ నాయక్, ఈఈ రొడ్డ యాదగిరి, ఎసిపి వేణు గోపాల్, టిపిఎస్ సంధ్య, కాంట్రాక్టర్ పంజాల వెంకన్న, పులి సుమన్, గౌస్ ఖాన్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతిపై పకడ్బందీగా అవగాహన

**జగిత్యాల బ్యూరో, ఏప్రిల్ 15,(జనం సాక్షి)**



తెలంగాణ ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రభుత్వం నూతనంగా తీసుకుని వచ్చిన భూ భారతి ఆర్వోఆర్ చట్టం పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ శ్రీ బి. సత్య ప్రసాద్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ భూ భారతి చట్టం అమలు పై అదనపు కలెక్టర్ బి. ఎస్ లత తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిఎం ప్రజావాణి దరఖాస్తులను ఇంకా నుంచి ప్రతి వారం స్క్రూటినీ చేయడం జరుగుతుందని, వాటి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ భారతి చట్టం పై తహసిల్దారులు రెవెన్యూ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. భూ భారతి చట్టం యొక్క గెజిట్, రూల్స్ ను రెవెన్యూ శాఖ లో ప్రతి అధికారి తెలుసుకోవాలని అన్నారు. భూ భారతి చట్టంలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు.భూ పరిధి చట్టం ప్రకారం ఇకపై రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ చేసే సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి అవుతుందని అన్నారు. వాటికీ సంబంధించిన షెడ్యూలు, వెన్యూ లను తయారు చేసుకోవాలని అన్నారు .ప్రతి రోజు కనీసం 2 అవగాహన కార్యక్రమాలు జరగాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు , ఇతర ప్రజలు ఈ సమావేశాలకు హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. భూ భారతి చట్టం ముందస్తుగా రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ప్రారంభించి, అక్కడ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి వాటిని

పరిష్కరించి జూన్ నెలలో పట్టాలు పంపిణీ చేసి రాష్ట్రవ్యాప్తంగా అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. జగిత్యాల జిల్లాలో భూ భారతి చట్టం అమలుకు అధికారులు సన్నద్ధం కావాలని, ప్రజల భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ప్రస్తుతం మన వద్ద పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు.ప్రభుత్వ భూముల ఫెన్సింగ్, మార్కింగ్ ప్రక్రియను తహసిల్దార్ లు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు మధు సుధన్, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓ లు,తహసిల్దార్ లు, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందించాలి

**ముస్తాబాద్ ఏప్రిల్ 15 (జనం సాక్షి)**



ముస్తాబాద్ స్థానిక పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఎస్పీ పోలీస్ స్టేషన్ల ఆవరణలో 5ఎస్ అమలు తీరు,విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకుని, రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాలు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో పెండింగ్లో ఉన్న కేసులు,నమోదు అవుతున్న కేసుల వివరాలు,శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకొని,పెండింగ్లో ఉన్న కేసులపై రివ్యూ చేసిన జిల్లా ఎస్పీ. ఎస్పి మాట్లాడుతూ.ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీస్ విధులు ఉండాలని,పోలీస్ అధికారులు, సిబ్బంది స్టేషన్ పరిధిలోని గ్రామాలు,వార్డులు పర్యటిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలని అధికారులకు సూచించారు.డయల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది, అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలని,పెట్రోలింగ్ సమయంలో స్టేషన్ పరిధిలోని చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని,రౌడి షీటర్స్,హిస్టరీ షీటర్స్,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా కఠినతరం చేయాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి,అక్రమ ఇసుక రవాణా, పిడియాస్ రైస్ అక్రమ రవాణా పై

ఉక్కుపాదం మోపాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిఘా పటిష్టం చేస్తూ గంజాయి నివారణకు పకడ్బందీగా చర్యలు చెపడుతు,గంజాయి వలన కలుగు అనర్ధాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు,డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు శ్రీనివాస్,మొగిలి, గంభరావుపేట ఎస్.ఐ ప్రేమనందం, ముస్తాబాద్ ఎస్ఐ రమణయ్య, హెడ్ కానిస్టేబుల్ భూమయ్య, చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో మంచి లాభాలు పొందవచ్చు



**జిల్లా ఉద్యానవనశాఖ అధికారి అనసూయ**

**త్వరలోనే ఆయిల్ ఫామ్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తాం : కేఎన్ బయో సైన్స్ ఎండి సుధారెడ్డి**

**మంగపేట ఏప్రిల్ 15(జనంసాక్షి)**

: ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు మంచి లాభాలు పొందవచ్చు అని జిల్లా ఉద్యానవనశాఖ అధికారి అనసూయ అన్నారు. మంగళవారం మంగపేట మండలంలోని నరసింహసాగర్ పామాయిల్ సాగు క్షేత్రంలో కేఎన్ బయోసైన్స్ కంపెనీ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ (పామాయిల్) రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉద్యానవనశాఖ అధికారులు అనసూయ, కేఎన్ బయోసెన్స్ ఎండి సుధారెడ్డి హాజరై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా ఆయిల్ ఫామ్ (పామాయిల్) క్షేత్రంలో రైతులతో కలిసి పర్యటన చేసి శాస్త్రవేత్త రాజశేఖర్ రెడ్డి రైతులకు పలు సూచనలు చేశారు. ఆయిల్ ఫామ్ మొక్క ఎంత వయసులో గెలలు వస్తాయి ఎలా కత్తిరించాలి అని ఒక్కొక్క మొక్కకు ఎంత సరిపడినంత నీరు అందించాలి అలాగే మొక్కకు సరిపడ నీరు అందకపోతే వాటిల్లే దుష్ప్రభావాలను తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ రైతులకు పెద్ద ఎత్తున ప్రోత్సహకం అందిస్తుందని ఇతరత్ర పంటలతో పోలిస్తే ఆయిల్ ఫామ్ సాగు ఎంతో లాభదాయకమని అన్నారు. ప్రస్తుతం హార్వెస్టింగ్ కి వచ్చిన గెలలను తామే కొంటామని అందుకు తగిన ఏర్పాట్లు త్వరితగతన చేయనున్నట్లు వివరించారు. అనేక రకాల వ్యవసాయ పనిముట్లను సైతం తాము రైతులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉద్యానవనశాఖ అధికారిని కోపిరి లావణ్య, కంపెనీ డైరెక్టర్ కుషల్ రెడ్డి

మేనేజర్ హేమంత్ రెడ్డి, కంపెనీ ప్రతినిధులు కటుకూరి సాంబశివరావు, అఖిల్, అనీరుద్, రైతులు ఆచంట శ్రీనివాస్, ఎట్టి పాపారావు, గంట సుబ్బారావు, ఆచంట రమేష్, ఈదుపుగంటి దేవేందర్, కడారి శ్రీను, దాట్ల శివాజీ రాజు, శ్రీరామ్ రామ్మోహన్, బాదావత్ నర్సయ్య, ఆచంట ప్రణయ్, మల్లేశం, సరెడ్డి వేణుగోపాల్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ కన్జర్వేషన్ చట్టం ప్రకారమే భూబదలాయింపులు చేపట్టాలి

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ రూరల్, ఏప్రిల్15(జనంసాక్షి)**



: జిల్లాలోఅభివృద్ధి పనుల నిర్వహణలో అటవీ భూముల వినియోగానికి సంబంధించి ఫారెస్ట్ కన్జర్వేషన్ చట్టం మేరకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు .మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫారెస్ట్ కన్జర్వేషన్ చట్టంపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె వర్క్ షాప్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,అటవీ భూములపై చేపట్టే అభివృద్ధి పనులకు పరివేశ్ పోర్టల్ ద్వారా అనుమతులు పొందాల్సిన అవసరం ఉందన్నారు.జిల్లా స్థాయిలోనే మంజూరు చేసి,అభివృద్ధి కార్యక్రమాలు ఆపకుండా కొనసాగేలా చూడాలని అటవీ అధికారులకు సూచించారు.అటవీ భూముల్లో రోడ్లు,విద్యుత్ స్తంభాలు, ప్రాజెక్టులు,పంచాయతీ భవనాలు తదితర నిర్మాణాల కోసం తప్పనిసరిగా పరివేశ్ పోర్టల్లో దరఖాస్తు చేయాలని తెలిపారు. ఒకవేళ ప్రతిపాదిత ప్రాజెక్టు టైగర్ రిజర్వ్ జోన్లో ఉంటే కేంద్ర,రాష్ట్ర వైల్డ్ లైఫ్ అధికారుల అనుమతి కూడా తీసుకోవాల్సి ఉంటుందని వివరించారు.జిల్లాలో అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయడానికి అటవీ శాఖ రెవెన్యూ, విద్యుత్, ఇంజనీరింగ్ శాఖలతో సమన్వయంగా పని చేయాలన్నారు. అనంతరం పరివేశ్ పోర్టల్ గురించి అధికారులకు అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఎఫ్ఓ నాగినిబాను, ఆర్డీఓలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖల అధికారులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**



**నిర్మల్ బ్యూరో, ఏప్రిల్15,(జనంసాక్షి) :**

ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ ప్రక్రియను త్వరిత గతిన పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ ప్రక్రియపై సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇప్పటి వరకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పూర్తి చేసిన మార్కింగ్ కు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ ప్రక్రియను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. హౌసింగ్ శాఖ ఏఈ మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు మార్కింగ్ ప్రక్రియను దగ్గరుండి చేయించాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో గోవింద్, పిడి హౌసింగ్ రాజేశ్వర్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపిడివోలు, తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు

- ముగ్గురుని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**అమరావతి, ఏప్రిల్15 (జనంసాక్షి) :** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పాటు–.. ఆయన భార్య అన్నా లెజినోవా.. కుమారుడు మార్క్ శంకర్‌పై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేయడంతో.. ముగ్గురు యువకులపై పోలీసులు కేసు నమోదు చేశారు..సోషల్ మీడియాలో కొందరు ఏదిపడితే అది పోస్ట్ చేసి కేసుల్లో చిక్కుకుంటున్నారు.. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్.. చిన్న కుమారుడు అగ్నిప్రమాదంలో గాయపడిన విషయం విదితమే.. స్వల్పగాయాలతో బయటపడిన మార్క్ శంకర్ ప్రస్తుతం రెస్ట్ తీసుకుంటున్నాడు. అయితే వీరిపై అనుచిత పోస్టులు పెట్టిన వారిని అదుపులోకి తీసుకుని గోప్యంగా విచారిస్తున్నట్టుగా తెలుస్తోంది.. కర్నూలు జిల్లా గూడూరులో ముగ్గురు యువకులను కర్నూలు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.. డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్, భార్య అన్నా లెజినోవా, వాళ్ల కుమారుడు మార్క్ శంకర్ పై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీనిపై గుంటూరులో సైబర్ క్రైమ్ క్రింద కేసు నమోదు చేశారు పోలీసులు.. ముగ్గురు యువకులు పుష్పరాజ్, ఉదయ్ కిరణ్, ఫయాజ్‌గా గుర్తించారు.. ఇక, పుష్పరాజ్ అల్లు అర్జున్ అభిమానిగా తెలుస్తోంది.. ఉదయ్ కిరణ్.. ఫయాజ్ సెల్ షాపు నిర్వాహకులు కాగా.. గతంలో వీరి సెల్ షాపులో పుష్పరాజ్ పనిచేశాడు.. పుష్పరాజ్ సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తూ పోస్టులు పెట్టగా.. వాటికి మిగతా ఇద్దరూ లైక్ కొట్టినట్లు– సమాచారం.. ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. సమాచారాన్ని గోప్యంగా నుంచి ప్రశ్నిస్తున్నట్టుగా సమాచారం.

## తిరుమలలో డ్రోన్ కెమెరాతో చిత్రీకరణ

- వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు

**తిరుమల, ఏప్రిల్15 (జనంసాక్షి) :** తిరుమలలో మరో అపచారం జరిగింది. ఓ వ్యక్తి డ్రోన్ కెమెరాతో శ్రీవారి ఆలయంపై షూటింగ్ చేశాడు. ఇది గమనించిన భక్తుల టిటిడి విజిలెన్స్ అధికారులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే అధికారులు మహారాష్ట్రకు చెందిన ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అ తర్వాత అతన్ని పోలీసులకు అప్పగించారు. శ్రీవారి ఆలయంపై డ్రోన్ ఎగరవేసి సదరు వ్యక్తి 15 నిమిషాల పాటు చిత్రీకరించినట్లు గుర్తించారు. కాగా, కొద్ది రోజుల క్రితమే తిరుమలలో ఘోర అపచారం జరిగిన విషయం తెలిసిందే.

## ఎన్ని ఇబ్బందులున్నా ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం

- అనేక కార్యక్రమాలు అమలుచేసి చూపాం
- సిఎల్‌పి సమావేశంలో మల్లు భట్టి విక్రమార్క



**హైదరాబాద్, ఏప్రిల్15 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఎంతో నిబద్ధతతో పనిచేస్తోందని, లబ్ధిదారులు ఈ పథకాలను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. తెలంగాణ కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ (సీఎల్పీ) సమావేశంలో మల్లు భట్టి విక్రమార్క మాట్లాడారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, సామాజిక న్యాయం కోసం చేపట్టిన చరిత్రాత్మక నిర్ణయాల గురించి వివరించారు. 21 వేల కోట్లతో రైతు రుణమాఫీ, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్, 56 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాల నియామకం, 8 వేల కోట్లతో యువతకు అవకాశాలు, సన్న ధాన్యంపై రూ.500 బోనస్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. ఇవి కేవలం సంఖ్యలు మాత్రమే కాదు, ప్రజల జీవితాల్లో నిజమైన మార్పును తీసుకొస్తున్నాయని అన్నారు. సంక్షేమం ఒక ఎత్తైతే, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చరిత్రాత్మక నిర్ణయాలు మరో ఎత్తని ఆయన పేర్కొన్నారు. 'ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణన వంటి అంశాలను మేము పకడ్బందీగా పూర్తి చేశాం. ఈ రెండు అంశాలు గత దశాబ్దాలుగా ఎందరో గొప్ప నాయకులు సాధించలేనివి. మన ప్రభుత్వం ధైర్యంగా, అందరితో చర్చించి, పారదర్శకంగా ఈ లక్ష్యాలను నెరవేర్చిందని విక్రమార్క గర్వంగా చెప్పారు. ఈ నిర్ణయాలు దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తాయని, ఇప్పటికే బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ కోసం డిమాండ్ మొదలైందని ఆయన అభిప్రాయపడ్డారు. 'ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును ఆమోదించాం. ఇది సామాజిక న్యాయం దిశగా కాంగ్రెస్ చేసిన గొప్ప అడుగని ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ గతంలో భూసంస్కరణల వంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకుందని, అందుకే దేశంలో సుదీర్ఘ కాలం అధికారంలో కొనసాగిందని విక్రమార్క గుర్తు చేశారు. అయితే, బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ వంటి నిర్ణయాలు గతంలో పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్‌ఎస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీలకు రుచించడం లేదని ఆయన విమర్శించారు. ఈ నిర్ణయాలు వారి అస్తిత్వానికే సవాల్ విసురుతాయి. అందుకే బీఆర్‌ఎస్, బీజేపీ కలిసి కుట్రలు చేస్తూ, ఉన్నది లేనట్టు–, లేనిది ఉన్నట్టు– చిత్రీకరిస్తున్నాయని ఆయన ఆరోపించారు. కంచ గచ్చిబౌలి వివాదంపై కూడా ఆయన స్పందిస్తూ, కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనే భయంతో బీజేపీ, బీఆర్‌ఎస్ కలిసి ఆర్టిఫిషియల్ ఇం–టె–లిజెన్స్‌ను ఉపయోగించి అసత్య ప్రచారం చేస్తున్నాయి. వారు ఏనుగులు, పులులు తిరుగుతున్నాయని చెప్పినా, ప్రజలు సత్యాన్ని గుర్తిస్తారని వ్యాఖ్యానించారు. చివరగా, బహుజన వర్గాలను చైతన్యం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ కుల సర్వే మీ కోసం, మీ హక్కుల కోసం కాంగ్రెస్ చేసింది. మాతో కలిసి నడవండి, బహుజన శక్తిని చాటి చెప్పండని ఆయన కోరారు.

## మాజీ ఎంపీ విజయసాయికి సిట్ నోటీసులు

- లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం



**అమరావతి, ఏప్రిల్15 (జనంసాక్షి) :** వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటు– చేసుకుంది. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈనెల 18వ తేదీన విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. విజయవాడ సీపీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. గతంలో లిక్కర్ స్కామ్ కేసుపై సాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సాక్షిగా వాంగ్మూలం ఇచ్చేందుకు రావాలంటూ సిట్ అధికారులు నోటీసుల్లో పేర్కొన్నారు.ఇదిలా ఉండగా.. మద్యం కుంభకోణంలో కీలక పాత్ర పోషించిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బంధువు, వైసీపీ ప్రభుత్వ ఐటీ– సలహాదారు రాజ్ కసిరెడ్డి కోసం పోలీసులు, సిట్ అధికారులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. విచారణకు హాజకావాలని హైకోర్టు చెప్పినా.. ఆదేశాలను లెక్కచేయకుండా కసిరెడ్డి తప్పించుకుని తిరుగుతున్నాడు. ఈ మేరకు హైదరాబాద్‌లో సోమవారం నాడు ఏకకాలంలో 15 చోట్ల సిట్ అధికారులు సోదాలు నిర్వహించారు. రాయదుర్గం, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఉన్న కసిరెడ్డి ఇళ్లు, కార్యాలయాల్లో తనిఖీలు చేశారు. అలాగే అతని బంధువులు, స్నేహితులు, ఆత్మీయుల ఇళ్లలోనూ సోదాలు చేశారు. ఏక్తా హైట్స్, కసిరెడ్డి భార్య డైరెక్టర్‌గా ఉన్న అరేటి ఆస్పత్రి, అలాగే అతని అత్త ఇంట్లోనూ దాడులు నిర్వహించారు. మద్యం కుంభకోణంలో ప్రతి నెలా రూ.60 కోట్ల చొప్పున ఐదేళ్లపాటు– దాదాపు రూ.3 వేల కోట్లు– వసూలు చేయడంలో కసిరెడ్డి ప్రధాన ప్రాతధారిగా ఉన్నట్లు– అధికారులు గుర్తించారు. ఈ మేరకు విచారణ హాజరుకావాలని కోరగా.. ఇటీ–వల హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ చుక్కెదురు కావడంతో తప్పించుకుని తిరుగుతున్నాడు. మరోవైపు అతను దేశం విడిచి పారిపోకుండా అధికారులు లుక్ అవుట్ నోటీ–సులు సైతం జారీ చేశారు.

## అధికారం లేకపోవడంతో బీఆర్‌ఎస్ కుయుక్తులు

- ప్రభుత్వాన్ని కూల్చే దమ్ముందా చూపండి
- మాజీమంత్రి, సలహాదారు షబ్బీర్ వ్యాఖ్యలు

**కామారెడ్డి, ఏప్రిల్15 (జనంసాక్షి) :** రేవంత్ రెడ్డి సర్కార్‌ను కూల్చి వేస్తామంటూ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీమంత్రి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మండిపడ్డారు. అధికారం లేకపోయే సరికి బిఆర్‌ఎస్ నేతలు తట్టుకోలేక పోతున్నారని అన్నారు. కొత్త వ్ఆయఖ్యలపై మంగళవారం ఉదయం స్పందిస్తూ.. అధికార దాహంతో బీఆర్‌ఎస్ రాజకీయం చేస్తోందని విమర్శించారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి అంటే కేసీఆర్ బినామీ అని ఆరోపించారు. కేసీఆర్ మాటలనే కొత్త ప్రభాకర్‌రెడ్డి చెప్పారని పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌తో భూములను అక్రమంగా దోచుకుని.. వారి అనుయాయులకు కట్టబెట్టారంటూ బీఆర్ ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. అక్రమంగా దోచుకున్న భూములను తమ ప్రభుత్వం.. వెనక్కి తీసుకుంటుందని బీఆర్‌ఎస్ నేతలు భయపడు తున్నారని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో అక్రమ సంపాదనతో లాభపడ్డ నేతలే తమ ప్రభుత్వాన్ని కూల్చాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లా కొనాలని వారు చూస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ నేతల తాటాకు చప్పుళ్లకు తాము భయపడమని వారికి వార్నింగ్ ఇచ్చారు. తప్పు చేసిన వారికి సంకెళ్లు వేసి తీరుతామని స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పినా వారి తీరు మారలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను ఎంతమందిని కొంటారో కొనాలంటూ వారికి సవాల్ విసిరారు. ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూల్చి ఆ కుర్చీలో కూర్చోవాలని.. తండ్రీ, కొడుకులు పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ ప్రభుత్వాన్ని ఎవరూ కూల్చలేరంటూ షబ్బీర్ స్పష్టం చేశారు. దుబ్బాక బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పాలనతో విసుగు చెందిన బిల్డర్లు, పారిశ్రామికవేత్తలు ప్రభుత్వాన్ని పడగొట్టాలం టున్నారని చెప్పుకొచ్చారు. అవసరమైతే ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని, ఆ ఖర్చును తాము భరిస్తామంటున్నారని హాట్ కామెంట్స్ చేశారు.పిల్లల నుంచి పెద్దల దాకా అందరూ కాంగ్రెస్ పాలనతో విసిగిపోయారని, కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయిందని కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని జోస్యం చెప్పిన ఆయన.. రాజకీయాల్లోకి వచ్చాక సిన్సియర్‌గా ఉంటే కుదరడం లేదని.. దురుసుగా ఉంటే ఎలా ఉంటుందో చూపిస్తానని చెప్పారు.

## వివేకా హత్యకేసులో కీలకపరిణామం

- నిందితుల్లో ఉదయ్ కుమార్ రెడ్డికి సుప్రీం నోటీసులు
- హైకోర్టులో విచారణనేటికి వాయిదా





**న్యూఢిల్లీ, ఏప్రిల్15 (జనంసాక్షి) :** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు పై మంగళవారం సుప్రీంకోర్టు కీలక విచారణ జరిపింది. వివేకా హత్య కేసులో నిందితుడు గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలని సునీతా రెడ్డి సుప్రీంలో పిటీషన్ దాఖలు చేశారు. దీనిపై సీజేఐ సంజీవ్ ఖన్నా ధర్మాసనం ముందు విచారణ జరిగింది. వివేకా హత్య కేసులో గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి పాత్ర ఏమిటని సంజీవ్ ఖన్నా ప్రశ్నించారు. వివేకా హత్య జరిగిన తరువాత గాయాలు కనపడకుండా కట్లు కట్టి, గుండెపోటుగా చిత్రీకరించిన వారిలో ఉదయ్ కుమార్ రెడ్డి ఒకరని సునీతా తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. దీంతో సుప్రీం కోర్టు ఉదయ్ కుమార్ రెడ్డికి నోటీసులు జారీ చేసింది. అవినాశ్ రెడ్డితో పాటు మిగతా వారి బెయిల్ రద్దుకు సంబంధించిన పిటీషన్లతో ఈ పిటీషన్‌ను జతచేయాలని సూచిస్తూ.. తదుపరి విచారణను ధర్మాసనం వాయిదా వేసింది. కాగా వైఎస్ వివేకా హత్య కేసు విచారణలో ఏం జరుగుతోందని తెలంగాణ హైకోర్టు సీబీఐని ప్రశ్నించింది. గత 19 నెలలుగా సీబీఐ కోర్టులో విచారణ ఒకే దశలో ఉందని.. ముందుకు కదలడం లేదని వ్యాఖ్యానించింది. 'సీఆర్పీసీ 207 (ప్రాసిక్యూషన్ పత్రాల కాపీలను నిందితులకు అందజేయడం) దశ దాటడానికి ఇంకా ఎన్నేళ్లు పడుతుంది.. సీబీఐ సమర్పించిన హార్డ్‌డిస్కులలోని మొత్తం 13 లక్షల పత్రాలలో దాదాపు 11 లక్షలు తెరవడానికి ఇంకా ఎంత సమయం పడుతుంది' అని అడిగింది. వివేకా హత్య కేసులో నిందితుడైన దస్తగిరికి కడప కోర్టు క్షమాభిక్ష పెడుతూ అప్రూవర్‌గా గుర్తించడాన్ని సవాల్ చేస్తూ.. ఇదే కేసులో నిందితుడిగా ఉన్న వైఎస్ భాస్కర్‌రెడ్డి, వివేకా పీఏ ఎంవీ కృష్ణారెడ్డి వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. దస్తగిరిని సాక్షిగా గుర్తిస్తూ నాంపల్లి సీబీఐ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ నిందితులు దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి, వైఎస్ భాస్కర్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు. మొత్తం మూడు వ్యాజ్యాలపై న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. వివేకా హత్య కేసు విచారణ సీబీఐ కోర్టులో ఏ దశలో ఉందని ప్రశ్నించారు. సీబీఐ సమర్పించిన 13 లక్షల పత్రాలలో ఇప్పటివరకు దాదాపు 2.30 లక్షలు తెరిచినట్లు– న్యాయవాదులు పేర్కొన్నారు. అంటే మిగతా 11 లక్షలు తెరవడానికి ఇంకా ఎన్నేళ్లు పడుతుందని న్యాయమూర్తి ప్రశ్నించారు. ఈ సమస్యను పరిష్కరించడానికి నిందితులకు కొత్త హార్డ్‌డిస్కులు ఇచ్చినట్లు– సీబీఐ తరపు న్యాయవాది కాపాటి శ్రీనివాస్ తెలిపారు. దస్తగిరికి క్షమాభిక్ష పెట్టడం సరికాదని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు తెలిపారు. తమ పిటిషన్లపై సీబీఐ కౌంటర్ దాఖలు చేసిందని.. పూర్తి స్థాయి వాదనలకు సమయం కేటాయించాలని కోరారు. వివేకా కుమార్తె సునీతారెడ్డి తరఫు న్యాయవాది ఎస్.గౌతమ్ వాదనలు వినిపిస్తూ.. దస్తగిరికి కడప కోర్టు ఇచ్చిన క్షమాభిక్ష కేసులో తాము ఇప్పటికే ఇంప్లీడ్ అయ్యామని తెలిపారు. అలాగే సీబీఐ కోర్టు సాక్షిగా గుర్తించిన కేసులోనూ ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేస్తామని పేర్కొన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. ఈ నెల 16న పూర్తి స్థాయి వాదనలు వింటామన్నారు. అలాగే హత్య కేసు విచారణను వేగవంతం చేయాలంటూ సునీతారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సీజే ధర్మాసనానికి బదిలీ చేసినట్లు– తెలిపారు. తదుపరి విచారణను 16వ తేదీకి వాయిదా వేశారు.

## హాతవిధీ.. ఏమిటీ దుస్థితి?



- ఉత్సవ విగ్రహంలా ఖమ్మం మేయర్
- ఇటు కాంగ్రెస్, అటు బిఆర్‌ఎస్ ఎవరూ నమ్మని పరిస్థితి
- కార్పొరేషన్‌పై కానరాని నీరజ మార్క్

**ఖమ్మం మున్సిపల్ మేయర్.. ఈ పదవికి ఉండే క్రేజే వేరు.. ఖమ్మం నగర ప్రథమ పౌరురాలు.. అయితే ప్రస్తుతం ఆ పదవి ఉత్సవ విగ్రహంలా మారింది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అటు కాంగ్రెస్ పార్టీలో కార్పొరేటర్లతో సఖ్యత కొరవడం.. ఇటు మున్సిపల్ కార్పొరేషన్ లో ఉద్యోగులు ఎవరూ ఆమె హెూల్డ్ లో లేకపోవడం వెరసి ఆమె పదవి ఉత్సవ విగ్రహం ల మారింది. పేరుకే మేయర్.. ఎక్కడ ఆమె మాట చెల్లుబాటు కావడం లేదు. కార్పొరేషన్ లో తన మార్క్ పాలన లేదు.. పార్టీలో పరపతి లేదు..**

**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి, (జనం సాక్షి):**

మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మం నగర మేయర్ గా కొత్తపల్లి నీరజను ఎంపిక చేశారు. ఖమ్మం నగర మేయర్ అంటే ఖమ్మం ఎమ్మెల్యే తో సమానం. ఆ పోస్టుకు ఉండే ప్రాధాన్యత అలాంటిది. తనకు సమానమైన వ్యక్తిని మేయర్ సీట్లో కూర్చోబెడితే అధికార కేంద్రం మరొకటి పుట్టుకొస్తుందని భయంతో తన మాట విని, అనుకువగా ఉండే నీరజను ఎంపిక చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఆమె స్వతంత్రంగా తీసుకున్న నిర్ణయాలు వేళ్ళమీద లెక్కపెట్టవచ్చు. ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్న నాటి మంత్రి అజయ్ ను సంప్రదించి ఆయన నుండి సానుకూలత వస్తేనే ఈమె ప్రకటించేవారు. గత సార్వత్రిక ఎన్నికల్లో అజయ్ కుమార్ ఘోర వైఫల్యం చెందడం, ఖమ్మం ఎమ్మెల్యేగా తుమ్మల నాగేశ్వరరావు అత్యధిక మెజారిటీతో గెలుపొందడం, వెంటనే మంత్రిగా బాధ్యతలు చేపట్టడం వెనువెంటనే జరిగిపోయాయి. దీంతో అధికార దాహంతో ఆమె కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. పార్టీ మారిన ఆమె పరిస్థితి ఎంత మాత్రం మారలేదు. ఇప్పటికీ స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే సాహసం చేయలేకపోతున్నారు. మరో సంవత్సర కాలంలో పదవీకాలం ముగుస్తున్నప్పటికీ నేటికీ తన మార్క్ పాలన కార్పొరేషన్ లో కనిపించడం లేదంటే ఆమె పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అందుకు ఉదాహరణ మేయర్ కు, డిప్యూటీ కమిషనర్ కు మధ్య కొరవడిన సఖ్యత, పెరిగిన దూరం.

### వ్రతం చెడినా దక్కని ఫలితం..

గత ఎన్నికల్లో కార్పొరేటర్ గా గెలుపొందిన కొత్తపల్లి నీరజను మేయర్ పీఠంపై కూర్చోబెట్టిన అజయ్ ను మోసం చేసి, సార్వత్రిక ఎన్నికల్లో ఓటమిపాలైన పువ్వాడ అజయ్ కుమార్ ను ఒంటరిని చేసి కాంగ్రెస్ పార్టీలోకి జంప్ అయ్యారు. వ్రతం చెడినా ఫలితం దక్కని చందంగా కాంగ్రెస్ కార్యకర్తలు, కార్పొరేటర్లు ఆమెను తమ పార్టీ నాయకురాలిగా ఎంత మాత్రం గుర్తించడం లేదు. అందుకు కారణం లేకపోలేదు. ఎన్నికల సమయంలో ప్రస్తుత మంత్రి తుమ్మలను తులనాడిన ఉదంతాన్ని కార్యకర్తలు మర్చిపోలేకపోతున్నారు. ఇప్పటికీ కాంగ్రెస్ సోషల్ మీడియా గ్రూపులలో ఆమె మాట్లాడిన వీడియోలు వైరల్ అవుతూనే ఉన్నాయి. నాడు అజయ్ ని మోసం చేసి, కాంగ్రెస్లో చేరిన మేయర్, రేపు కాంగ్రెస్ ను వీడి బీఆర్ఎస్ లోకి వెళ్లదా అనే ప్రశ్నలు కాంగ్రెస్ కార్యకర్తలు నుండి వినిపిస్తున్నాయి. ఇటీవల పూణే పర్యటనకు ఆమె నేతృత్వంలో కార్పొరేటర్లు వెళ్లిన విషయం అందరికీ తెలిసిందే. అక్కడ కూడా బీఆర్ఎస్ కార్పొరేటర్లతో ఆమె సఖ్యతగా ఉండటం కాంగ్రెస్ కార్పొరేటర్లు, కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు. కాంగ్రెస్ పార్టీలోకి వచ్చినప్పటికీ ఆమెకు ఇంకా బీఆర్ఎస్ పై ప్రేమ తగ్గలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో కార్యకర్తల్లో ఆమె పట్ల చులకన భావం ఏర్పడింది.

### తుమ్మల శిబిరంలోనూ అంతంత మాత్రంగానే..

మేయర్ నీరజ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చినప్పటికీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శిబిరంలో ఆమె పట్ల సానుకూల వాతావరణం కనిపించడం లేదు. ఆమె ఇప్పటికీ కొంతమంది బీఆర్ఎస్ కార్పొరేటర్లతో సఖ్యతగా ఉంటూ, పాత వాసన పోగొట్టుకోలేదని అంత నమ్మదగిన వ్యక్తి కాదనేది ఈ శిబిరంలోని ఓ నాయకుడు అన్నమాట. అనివార్య పరిస్థితులలో కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకున్నాం తప్ప, ఆమె చేరికతో పార్టీకి ఎలాంటి బలం రాలేదు అనేది మరి కొంత మంది నాయకుల అభిప్రాయంగా ఉంది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సైతం మేయర్ కు అంతగా ప్రాధాన్యత ఇవ్వడం లేదని గుసగుసలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జిగా మీనాక్షి నటరాజన్ బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ లోకి వచ్చిన మేయర్ లాంటి వారికి ప్రాధాన్యత తగ్గించారు. ఏది ఏమైనప్పటికీ మేయర్ నీరజ వ్యవహార శైలితో రెంటికి చెడ్డ రేవడిలా ఆమె రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది.

## యూట్యూబ్ మహిళా జర్నలిస్టుపై ఇసుక మాఫియా దాడి



**ముంబై, ఏప్రిల్15 (జనంసాక్షి) :** యూట్యూబ్ చానెల్ కోసం పని చేస్తున్న ఒక మహిళా జర్నలిస్ట్‌పై మహారాష్ట్ర సముద్ర తీర రత్నగిరి జిల్లాలో ఇసుక మాఫియా దాడి చేసినట్లు పోలీసులు మంగళవారం వెల్లడించారు. ఈ సంఘటన ఆదివారం జరిగిందని అధికారి ఒకరు తెలిపారు. స్వాతిహద్కర్‌గా గుర్తించిన బాధితురాలు చిప్లున్‌లో ఒక నదిలో అక్రమంగా ఇసుక తవ్వకం పని వీడియోల చిత్రీకరణకు వెళ్లినట్లు– ఆయన తెలియజేశారు. 'ఆ ప్రదేశంలో ఇసుక మాఫియాసభ్యులు కొందరు ఆమెపై దాడి చేశారు. దానితో ఆమెను హుటాహుటిని ఒక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు' అని ఆయన చెప్పారు. స్వాతి హద్కర్ అంతకుముందు చిప్లున్ ప్రాంతంలో అక్రమ ఇసుక తవ్వకం వ్యవహారాల గురించి పలు వార్తా కథనాలు రాశారని ఆయన తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులపై పోలీసులు చిప్లున్ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు నమోదు చేశారు. దర్యాప్తు సాగుతోంది. 2023 ఫిబ్రవరిలో 'మహానగరి –టైమ్స్' జర్నలిస్ట్ శశికాంత్ వారిషె (48) రత్నగిరి జిల్లా రాజాపూర్‌లో ఒక భూమి డీలర్ నడిపిన ఒక ఎస్‌యువి కిందపడి మరణించారు. ఆయన నిందితునిపై వ్యాసం రాశారని, దానితో నిందితుడు ఆగ్రహించాడని పోలీసులు తెలిపారు.

## పురుగుల మందు తాగి అక్కాచెల్లెళ్ల ఆత్మహత్య

**హైదరాబాద్, ఏప్రిల్15 (జనంసాక్షి) :** సికింద్రాబాద్ పరిధిలోని కార్ఖానాలో విషాద సంఘటన చోటు–చేసుకుంది. వీణ(60), మీనా(59) అనే ఇద్దరు అక్కాచెల్లెళ్లు.. ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో ఇంట్లో నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే సంఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు.. ఇంట్లోకి వెళ్లి మృతదేహాలను పోస్ట్ మార్టం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఐదు రోజుల క్రితమే వారిద్దరు ఆత్మహత్య చేసుకున్నట్లు– పోలీసులు గుర్తించారు. అయితే, వారి చావుకు కారణం తెలియరాలేదు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

**సిద్దిపేట, ఏప్రిల్15 (జనంసాక్షి) :** రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పెద్ద సంఖ్యలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. ప్రతి గింజనూ సర్కారే కొంటుందని స్పష్టం చేశారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం తీసుకురావాలని రైతులకు సూచించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
16 ఏప్రిల్ 2025

# కాళేశ్వరం సరస్వతి పుష్కరాల యాప్, వెబ్ పోర్టల్ లాంచ్

- ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ, మంత్రి శ్రీధర్ బాబు
- పాల్గొన్న ఉన్నతాధికారులు శైలజా రామయ్యర్, శ్రీధర్





**హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** 2025 మే 15 నుండి 26 వరకు తెలంగాణలోని భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో జరగనున్న 'సరస్వతీ పుష్కరాలు' కోసం, అందుకు సంబంధించిన ఏర్పాట్ల వివరాలు భక్తులకి సమగ్రంగా తెలిపేందుకు వెబ్ పోర్టల్, మొబైల్ యాప్‌ను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మంగళవారం హైదరాబాదులోని తెలంగాణ సెక్రటేరియట్ లో ప్రారంభించారు. పుష్కరాలకి వచ్చే భక్తులు, యాత్రికులకు సంబంధించిన వివరాలు తెలిపేందుకు వీటిని ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ (ఎండోమెంట్స్) శైలజా రామయ్యర్(ఐఏఎస్), కమిషనర్ శ్రీధర్(ఐఏఎస్), ధార్మిక పరిషత్ అడ్వైజర్ గోవింద హరి, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఆలయ ఈవో మహేష్ తదితర అధికారులు పాల్గొన్నారు. 'సరస్వతీ పుష్కరాలు' పండుగకు స్నాన ఘాట్ల విస్తరణతో సహా వివిధ అభివృద్ధి పనులను విస్తృతంగా చేపట్టినట్టు మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వంలో గతంలో సరస్వతి పుష్కరాలు నిర్వహించామని, ఇప్పుడు కూడా అవకాశం మాకు రావడం ఆ భగవంతుడి ఆశీస్సులున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ...తమ ప్రభుత్వం దేవాలయాల విషయంలో చాలా క్రియాశీలకంగా పని చేస్తుందన్నారు. గత ప్రభుత్వం దేవాదాయ శాఖ సంబంధిత వ్యవహారాలను పూర్తిగా నిర్లక్ష్యం వహించిందన్నారు. తాను దేవాదాయ శాఖ మంత్రి అయ్యాక పలు అంశాన్ని, ప్రతి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్టు చెప్పారు. సమ్మక్క సారక్క జాతర, కొమురవెల్లి కళ్యాణం, భద్రాచలం కళ్యాణం తదితర అన్నీ ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్టు వివరించారు. భక్తులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చేసినట్టు వివరించారు. యాదగిరి టెంపుల్ కు పాలక మండలి చట్ట సవరణ చేపట్టినట్టు చెప్పారు. అయితే, ఈ సరస్వతీ పుష్కరాలకు రోజుకు 50 వేల నుంచి లక్ష దాకా వస్తారని అంచనా వేస్తున్నట్టు వివరించారు. అక్కడ 17 అడుగుల రాతి సరస్వతి విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. చలువ పందిళ్ళ, శాశ్వత మరుగుదొడ్లు ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. వెబ్ సైట్, యాప్ ద్వారా అన్ని వివరాలు తెలుపుతామని చెప్పారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాక అమలు పరిచిన ఫ్రీం బస్ పథకం ద్వారా దేవాదాయ శాఖకు లాభం సమకూరినట్టు తెలిపారు. మహిళలు పెద్ద ఎత్తు సంఖ్య టెంపుల్ లకు వస్తున్నట్టు కొండా సురేఖ చెప్పారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులకు ఆదేశించారు.

# హైకోర్టు కాపీయిస్ట్ పరీక్ష ఆలస్యం





- నిర్వహణపై అభ్యర్థుల ఆవేదన

**అల్వాల్, ఏప్రిల్ 15 (జనంసాక్షి):** అల్వాల్‌లోని ఐ ఓన్ డిజిటల్ ఎగ్జామ్ సెంటర్ వద్ద హైకోర్టు కాపీయిస్ట్ పరీక్ష నిర్వహణపై అభ్యర్థులు అసంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్ష నిర్వహణలో సమయ పాలన తగిన స్థాయిలో లేదని అభిప్రాయపడ్డారు. పరీక్ష పదినిమిషాల పాటు ఉండాల్సినప్పటికీ, రెండు నిమిషాల ఆలస్యంగా ప్రారంభమై, ఎనిమిదినిమిషాలకే ముగిసినట్టు అభ్యర్థులు తెలిపారు. ఈ నేపథ్యంలో సుమారు 300 మంది అభ్యర్థులు పరీక్షా కేంద్రం వద్ద తమ ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షను తిరిగి నిర్వహించాలని వారు అధికారులను అభ్యర్థించారు అధికారులు తగిన స్పందన ఇవ్వలేదని వారు అభిప్రాయపడ్డారు. అభ్యర్థుల ఆందోళన నేపథ్యంలో పోలీసులు పరీక్షా కేంద్రం వద్ద శాంతి పరిరక్షణకు చర్యలు తీసుకున్నారు

## దశాబ్దాల చరిత్రలో తొలిసారిగా

# ఇతర రాష్ట్రంలోకి సింగరేణి!

- నేడే ఒడిశాలో నైనీ బొగ్గు బ్లాక్ ప్రారంభం
- గనిని లాంఛనంగా ప్రారంభించనున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి
- ఏడాదికి కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి సామర్థ్యం గల అతి పెద్ద గని
- గని జీవితకాలం 38 ఏళ్లు
- సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి

(ఎండి మునీర్, ప్రత్యేక ప్రతినిధి/ జనం సాక్షి)

సింగరేణి సంస్థ తన 13 దశాబ్దాల చరిత్ర లో తొలిసారిగా ఇతర రాష్ట్రంలో బొగ్గు తవ్వకాన్ని ప్రారంభించనుంది. ఒడిశా రాష్ట్రంలోని అంగూల్ జిల్లాలో సింగరేణి సంస్థకు కేటాయించిన నైనీ బొగ్గు బ్లాక్ ను నేడు (ఏప్రిల్ 16వ తేదీ) రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు వర్చువల్ గా ప్రారంభించనున్నట్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రం వరకే పరిమితమై బొగ్గు గనులు నిర్వహిస్తున్న సింగరేణి ఇప్పుడు నైనీ బొగ్గు బ్లాక్ ద్వారా ఇతర రాష్ట్రాల్లోకి అడుగు పెట్టడాన్ని ఒక చరిత్రాత్మక ఘట్టంగా పేర్కొన్నారు.

### తొమ్మిదేళ్ల సుదీర్ఘ నిరీక్షణ

2016 మే నెలలో ఈ గనిని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారు సింగరేణికి కేటాయించినప్పటికీ, అన్ని రకాల అనుమతులు సాధించి, గనిలో తవ్వకం ప్రారంభించడానికి తొమ్మిదేళ్ళ సుదీర్ఘ కాలం నిరీక్షించాల్సి వచ్చింది. చివరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ,ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక చొరవ చూపుతూ అప్పటి కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని, ప్రస్తుత బొగ్గు శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డిని క లిసి విజ్ఞప్తులు చేశారు. అలాగే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఒడిశా రాష్ట్రంలో ప్రత్యేకంగా పర్యటించి ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రితోనూ, సంబంధిత అధికారులతోనూ సంప్రదింపులు జరిపి గని ప్రారంభానికి మార్గం సుగమం చేశారు. దీంతో చివరికి సింగరేణీయుల చిరకాల స్వప్నం సాకారమైంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ వల్ల సింగరేణికి అతిపెద్ద బొగ్గు బ్లాక్ లభించింది. తద్వారా వార్షిక అధికోత్పత్తి సాధనకు మార్గం సుగమమై సంస్థ ఆర్థిక పటిష్టతకు దోహదపడనుంది. బిబిబి




### నైనీ బొగ్గు బ్లాక్ విశేషాలు

ఈ గనిలో 340.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు తవ్వితీయటానికి అవకాశం ఉంది. ఈ గని లో ఉత్పత్తి పూర్తిస్థాయికి చేరుకుంటే ఏడాదికి 10 మిలియన్ టన్నులు అనగా కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుంది. సింగరేణిలో ప్రస్తుతం ఉన్న 17 ఓపెన్ కాస్ట్ గనుల కన్నా ఇదే అతి పెద్ద గని కానున్నది. ఏడాదికి కోటి టన్నుల చొప్పున 38 సంవత్సరాల పాటు ఈ గని నుండి బొగ్గు తవ్వి తీయనున్నారు. తెలంగాణలో ప్రస్తుతం గల సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో ఒక టన్ను బొగ్గు తవ్వి తీయడానికి సగటున 12 టన్నుల ఓవర్ బర్డెన్ (పై మన్ను) తొలగిస్తుండగా ఈ గనిలో మాత్రం ఒక టన్ను బొగ్గుకు కేవలం రెండున్నర క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తీస్తే సరిపోతుంది. కనుక ఈ గని సింగరేణికి లాభదాయకమైనదే అని భావిస్తున్నారు. ఈ గనిలో మేలైన జీ - 10 రకం నాణ్యమైన బొగ్గు లభిస్తోంది. ఈ గనిలో, ఓవర్ బర్డెన్ తొలగించడానికి, బొగ్గు తవ్వకానికి , బొగ్గు రవాణాకు సంబంధించి ఇప్పటికే కాంట్రాక్ట్ లను అప్పగించారు. ఇక్కడ ఉత్పత్తి చేసే బొగ్గును ప్రస్తుతం రోడ్డు మార్గం ద్వారా సమీపంలోని జరపడ రైల్వేసైడింగ్ కు రవాణా చేసి ,అక్కడి నుండి వినియోగదారులకు సరఫరా చేయనున్నారు. అయితే ఈ ప్రాంతంలోగల ఇతర బొగ్గు కంపెనీలతో కలిసి ఒక ప్రత్యేక 60 కిలోమీటర్ల రైలు మార్గాన్ని నిర్మించడం కోసం కూడా ప్రయత్నాలు ప్రారంభించారు. మరో మూడేళ్లలో ఇది కార్యరూపం దాల్చే అవకాశం ఉంది. నైనీ బొగ్గు బ్లాకు కోసం మొత్తం 2255 ఎకరాల భూమి సేకరించారు. దీనిలో 1935 ఎకరాల అటవీ భూమి, 320 ఎకరాల ప్రభుత్వ, ప్రైవేట్ భూమి ఉంది.

## సంక్షేమంలో మనమే నంబర్‌వన్

- దేశానికి ఆదర్శంగా పథకాలు
- ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**యాదాద్రి, ఏప్రిల్15 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని ఆలేరు శాసన సభ్యుడు బీర్ల ఐలయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవన్నారు. దరణి స్థానంలో భూభారతి తీసుకుని రావడం విప్లవాత్మకమని అన్నారు. సన్నబియ్యం పంపిణీ తదితర కార్యక్రమాలు పేదలకు వరం లాంటివని అన్నారు. బిఆర్ఎస్, బీజేపీ నాయకులు విమర్శించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ రెండు పార్టీల దుష్ప్రచారాలను ప్రజలు తిరస్కరించబోతున్నారని అన్నారు. ఆయా రాష్ట్రాల్లో ఇలాంటి సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకోవాలని నాయకులకు సవాల్ విసిరారు. ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది అన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందజేసేందుకు గురుకులాలను ఏర్పాటు చేసిందన్నారు. గిరిజన గ్రామాలకు, తండాలకు సైతం బీటీ రోడ్లు నిర్మించామన్నారు.

## పెరుగుతున్న ఎండలతో అప్రమత్తం

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**కొత్తగూడెం, ఏప్రిల్15 (జనంసాక్షి) :** జిల్లా అధికారులంతా వేసవిలో వడదెబ్బ తగలకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ చెప్పారు. జిల్లాలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలపై దృష్టి పెట్టాలని, ఇప్పటికే 40 డిగ్రీల ఉష్ణోగ్రతలకు చేరువయ్యిందని తెలిపారు. ప్రధానంగా కొత్తగూడెంలో ఎండలు ఎక్కువ కాబట్టి వడదెబ్బ మృతులను నివారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశుసంవర్థక, వైద్య శాఖ అధికారులు ప్రజలకు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రతి ఒక్కరికీ వివరించాలన్నారు. వేసవిలో అధిక ఉష్ణోగ్రతలను తట్టుకునేందుకు ప్రజలు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలనికోరారు. వేసవి ఉష్ణోగ్రతలపై అధికారులకు సూచనలను చేశారు. ప్రయాణం చేసేటప్పుడు గొడుగులు లేదా, తలకు వస్త్రాన్ని చుట్టుకొని వెళ్లాలని, ధరించే దుస్తులలో తెలుపురంగు దుస్తులను వాడాలన్నారు. వీలైనంత వరకు అందుబాటులో ఉన్న నిమ్మరసం, లేదా మజ్జిగను తీసుకోవాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లను ప్రాథమిక అరోగ్య కేంద్రాలలో, వైద్య శిబిరాలలో తప్పక ఉంచాలని స్పష్టం చేశారు. పిల్లలు గర్భిణులు, వృద్ధులు వేసవిలో ఎక్కువగా తిరగకుండా చూడాలన్నారు. కార్‌పార్కింగ్‌లు చేసేటప్పుడు కారులో ఎవ్వరినీ ఉంచరాదని, చెట్ల నీడలోనే పార్కింగ్ చేసుకోవాలని సూచించారు.

## ఇసుక అక్రమ రవాణాకు చెక్

**కరీంనగర్, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై దొంగతనం కేసులు నమోదు చేస్తామని మైనింగ్ అధికారులు స్పష్టం చేశారు. పట్టుబడిన వాహనాల డ్రైవర్లు, యజమానులపై కూడా కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఇసుకను అక్రమంగా నిల్వ చేయొద్దనీ, అలా చేస్తే సంబంధిత భూ యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ఇసుక రవాణా జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఎప్పటికప్పుడు దాడులు నిర్వహించి, ఇసుక నిల్వలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గతంలో ఇసుక నిల్వలపై గడ్డి కప్పి ఉంచేవారని, ప్రస్తుతం ఎవరికీ అనుమానం రాకుండా ఇసుకపై ఎర్రమట్టి నింపుతున్నారని చెప్పారు. స్పెషల్ బ్రాంచ్, టాస్క్‌ఫోర్స్, క్యూఆర్‌టీ విభాగాలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఇసుక అక్రమ రవాణాపై పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## హార్వర్డ్ వర్సిటీకి ట్రంప్ షాక్

- 200 కోట్ల డాలర్ల నిధులు నిలిపివేత



**న్యూయార్క్, ఏప్రిల్15 (జనంసాక్షి) :** అమెరికాలోని ట్రంప్ సర్కారు.. కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. హార్వర్డ్ యూనివర్సిటీకి సుమారు రెండు వందల కోట్ల డాలర్ల నిధుల్ని ఆపేసింది. ఆ మొత్తం నిధుల్ని సీజ్ చేసినట్లు ట్రంప్ ప్రభుత్వం ప్రకటించింది. శ్వేతసౌధం విధించిన డిమాండ్లను యూనివర్సిటీ అంగీకరించలేదన్న కారణంతో ఆ వర్సిటీకి అందాల్సిన నిధుల్ని నిలిపివేశారు. వారం క్రితం హార్వర్డ్ వర్సిటీకి కొన్ని డిమాండ్ల జాబితాను వైట్‌హౌజ్ పంపింది. క్యాంపస్‌లలో యూద వ్యతిరేక విధానాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని శ్వేత సౌధం కోరింది. దీనిలో భాగంగా వర్సిటీ– పరిపాలనా మార్పులు చేయాలని సూచించింది. సిబ్బందిని అద్దె తీసుకునే విధానం, అడ్మిషన్ల ప్రక్రియలో మార్పులు చేయాలని వైట్‌హౌజ్ కోరింది. కానీ ట్రంప్ సర్కారు చేసిన అభ్యర్థనను హార్వర్డ్ యూనివర్సిటీ–తిరస్కరించింది. తమపై ఆధిపత్యాన్ని ప్రదర్శించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని హార్వర్డ్ వర్సిటీ ఓ ప్రకటనలో తెలిపింది. విధానాలను మార్చుకోవాలని ట్రంప్ సర్కారు చేసిన సూచనను వ్యతిరేకించిన తొలి వర్సిటీగా హార్వర్డ్ నిలిచింది. యూద విద్యార్థులకు రక్షణ కల్పించడంలో ప్రఖ్యాత యూనివర్సిటీలన్నీ విఫలం అవుతున్నాయని అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇటీవల పేర్కొన్నారు. గాజా యుద్ధం , ఇజ్రాయిల్‌కు మద్దతు ఇవ్వడం వంటి అంశాల నేపథ్యంలో అమెరికాలోని వర్సిటీల్లో ఆందోళనలు జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వం చేసిన డిమాండ్లకు తలొగ్గడం లేదని హార్వర్డ్ వర్సిటీ ప్రెసిడెంట్ అలన్ గార్బర్ ఓ లేఖలో తెలిపారు. డిమాండ్ల అంగీకరించకుంటే ఆర్థిక సాయం అందదని ప్రభుత్వం హెచ్చరించిందని ఆయన చెప్పారు.

## వేసవి దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు

- మంత్రి సీతక్క ఆదేశాలతో పలు చోట్ల ఏర్పాటు



**హైదరాబాద్, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** వేసవి దాహాన్ని తీర్చేందుకు పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రామాలు, మండల కేంద్రాల్లో భారీ సంఖ్యలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 8,090 చలివేంద్రాలు ప్రజలకు సేవలు అందిస్తున్నాయి. వేసవి కాలంలో పనుల నిమిత్తం బయటకు వచ్చే ప్రజలకు తాగునీటి అవసరాలను తీర్చేందుకు ఈ చర్యలు చేపట్టబడ్డాయి. మంత్రి సీతక్క స్పష్టమైన ఆదేశాలతో పీఆర్ఆర్‌డీ అధికారులు గ్రామాల నుంచీ రద్దీ ప్రాంతాల వరకు ప్రతి చోట చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రజలు విరివిగా ఈ సేవలను వినియోగించుకుంటుండగా, మంత్రి సీతక్క విస్తృతంగా చలివేంద్రాల ఏర్పాటు–పై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే, కృషి చేస్తున్న అధికారులు, సిబ్బందిని అభినందించారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా పీఆర్ఆర్‌డీ శాఖ ముందస్తుగా చర్యలు తీసుకుంటోంది. రాష్ట్రంలోని 31 జిల్లాల కలెక్టర్లకు ఒక్కో జిల్లాకు రూ. కోటి చొప్పున పీఆర్ఆర్‌డీ సొంత నిధుల నుండి ప్రత్యేక నిధులు కేటాయించబడ్డాయి. ఈ నిధులను అత్యవసర తాగునీటి అవసరాల కోసం ఖర్చు చేయాలని, మిషన్ భగీరథ నుండి నీరు అందని సందర్భాల్లో ప్రజలకు సమస్యలు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గతంలో ఫైనాన్స్ శాఖ నుండి ప్రత్యేక నిధుల మంజూరుపై అనుమతులు ఇచ్చినప్పటికీ, వాస్తవంగా నిధుల విడుదల జరగలేదని అధికారులు గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో, ప్రస్తుతం పీఆర్ఆర్‌డీ సొంత నిధుల ఆధారంగా తక్షణ అవసరాలను తీర్చేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఈ వేసవిలో గ్రామీణ ప్రజలకు తాగునీటిలో ఇబ్బందులు లేకుండా చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పీఆర్ఆర్‌డీ స్పష్టం చేసింది.

## అటకెక్కిన మొక్కల పెంపకం

- ఎక్కడా కానరాని నర్సరీల హడావిడి

**నిజామాబాద్, ఏప్రిల్15 (జనంసాక్షి) :** తెలంగాణలో చేపట్టిన హరితహారం మంచి ఫలితాలు ఇచ్చింది. అయితే అందులో మంచిచెడులను విశ్లేషించి ముందుకు సాగాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దగా ఎక్కడా ఆ కార్యక్రమానికి ప్రాధాన్యం ఇవ్వడం లేదు. మొక్కలను నాటాలని సోషల్ ఫారెస్ట్, ఈజీఎస్ శాఖల అధికారులు దృఢనిశ్చయంతో గతంలో పనిచేశారు. కోతులు వాపస్ పోవాలన్న కెసిఆర్ నినాదాం కూడా బాఆనే పనిచేసింది. కానీ ఇప్పుడు అలా జరగడం లేదు. మానవజాతి మనుడగకు చెట్లు సజీవసాక్ష్యం. వృక్షాలు అంతరించడం వల్లనే సరైన వర్షాలు కురువడం లేదని గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారం కార్యక్రమానికి అంకురార్పణ చేశారు. వరుణ దేవుడు కరుణించడంతో చాలాచోట్ల నాటిన మొక్కలు జీవం పోసుకున్నాయి. హరితహారాన్ని ఒక మహోత్తర ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని కెసిఆర్ సన్నాహాలు చేసారు. మొక్కలు నాటించి ఈజీఎస్ కూలీల ద్వారా నాటిన మొక్కల చుట్టూ రక్షణ కంచెలు సైతం ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేసారు. వన విభాగం కింద ఒకటి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో నర్సరీలను నెలకొల్పి మొక్కల పెంపకం చేపట్టారు. ఈ నర్సరీల్లో పండ్ల విభాగంలో జామ, ఉసిరి, నిమ్మ, బొప్పాయి, కర్జూరా, ఫ్లవరింగ్, సాధారణ మొక్కలు కానుగ, చింత, నీలగిరి, కుంకుడు, వెదురు, వంటి మొక్కలు పెంచారు.




Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370